

## గ్రంథ పరిచయం

డాక్టర్ **బి.వి. రామన్** జ్యోతిష గ్రంథావళి

# ప్రశ్న తంత్ర

## PRASNA TANTRA


ఆంగ్ల మూలము

డాక్టర్ బెంగుళూరు వెంకట రామన్

తెలుగు సేత

**కే.వి. మల్లికార్జునరావు**

బి.ఇ., ఎం.ఐ.ఇ., ఎమ్.ఎ., బి.ఇడి.,



ఈ గ్రంథం కావలసిన యెడల :

**మోహన్ పబ్లికేషన్స్**

కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా

రాజమండ్రి. 1. ఫోన్ : 2462565

వెల రు. 75-00

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




**ప్రశ్నతంత్ర**

ఆంగ్ల మూలం : **PRASNA TANTRA**

డాక్టర్ బి.వి. రామన్

తెలుగు సేత : కే.వి. మల్లికార్జునరావు

ముద్రణ :

స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్

విజయవాడ - 3

ప్రథమ ముద్రణ

1998

ప్రచురణ కర్తలు

ఆకుల పవన్‌కుమార్

ఋషి ప్రచురణలు



**బి.వి.రామన్ గారి గ్రంథములు**

| | |
|---|---|
| జ్యోతిష విద్యారంభం | రూ. 50/- |
| గ్రహభావ బలములు | రూ. 50/- |
| కాలచక్రదశ | రూ. 50/- |
| అనుభవ ప్రశ్నాజ్యోతిషం | రూ. 50/- |
| జ్యోతిషశాస్త్రంలో -వాతావరణ భూకంపాలు | రూ. 50/- |
| భావార్థరత్నాకరం | రూ. 75/- |
| భారతీయజ్యోతిష సర్వస్వం | రూ. 75/- |
| అష్టకవర్గ పద్ధతిః | రూ. 75/- |
| పురోగామి జాతకం | రూ. 75/- |
| జ్యోతిష శాస్త్రంలో -సందేహాలు, సమాధానాలు | రూ. 75/- |
| ప్రశ్నతంత్ర | రూ. 75/- |
| ముహూర్తం | రూ. 75/- |
| విశిష్ట జాతకములు | రూ. 125/- |
| భారతీయఫలితజ్యోతిషం | రూ. 125/- |
| 300 ముఖ్యమైన యోగములు | రూ. 125/- |
| జాతకంపరిశీలించడంఎలా ? | రూ. 250/- |



సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

**మోహన్ పబ్లికేషన్స్**

కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా

రాజమండ్రి. 1. ఫోన్ : 2462565


All rights reserved. No part of this Publication may be reproduced or transmitted in anyfrom or by any means, electronic or mechanical including photocopying, recording, or any induration storage and setrieval system, with permission in writing from the publisher.



## విషయసూచిక


| | |
|---|---|
| మొదటి ముద్రణకు తొలిపలుకు | 05 |
| నామాట | 06 |
| ఆరవ ముద్రణకు ముందుమాట | 06 |
| సాధారణ ఉపోద్ఘాతం | 07 |
| **అధ్యాయం - 1** | |
| ప్రశ్నశాస్త్ర ఉపయోగములు | 13 |
| ప్రశ్నవేసే విధానం ఏమిటి ? | 13 |
| నిజమైన జ్యోతిష్కుడు | 13 |
| పృచ్ఛకుని (లక్షణాల) గురించి | 14 |
| ఒకటికంటే హెచ్చు ప్రశ్నలకు జవాబు చెప్పుట | 15 |
| గ్రహ అవస్థలు | 15 |
| అవస్థల ఫలితములు | 16 |
| గ్రహ సంజ్ఞలు | 16 |
| వివిధ ఇండ్లచే (భావములచే) కల్గు సంఘటనలు | 19 |
| **అధ్యాయము - 2 భావప్రశ్న** | |
| సాధారణమైన అంచనా | 20 |
| ఆశించిన ఉద్దేశ్యము నెరవేరుట | 21 |
| పాప సంబంధ సమ్మేళనములు | 22 |
| ఒకటవ ఇల్లు (భావం) | 23 |
| రెండవ ఇల్లు (భావం) | 26 |
| మూడవ ఇల్లు (భావం) | 28 |
| నాల్గవ ఇల్లు (భావం) | 29 |
| అయిదవ ఇంటి ప్రశ్నలు | 31 |
| ఆరవ ఇంటి ప్రశ్నలు | 36 |
| యజమాని - ఉద్యోగుల సంబంధములు | 40 |
| ఏడవ ఇంటి ప్రశ్నలు | 41 |
| ఎనిమిదవ ఇంటి ప్రశ్నలు | 48 |
| తొమ్మిదవ ఇంటి ప్రశ్నలు | 51 |
| పదవ ఇంటి ప్రశ్నలు | 54 |
| పదకొండవ ఇంటి ప్రశ్నలు | 59 |
| పన్నెండవ ఇంటి ప్రశ్నలు | 62 |
| **అధ్యాయం - 3 ప్రత్యేక ప్రశ్నలు** | |
| ఇల్లువదలి వెళ్ళిన వ్యక్తి తిరిగి వచ్చుట | 63 |
| తప్పిపోయిన వ్యక్తి జీవించి యున్నాడా ? లేక మరణించెనా ? | 65 |
| ప్రయాణీకుడు జీవించియున్నాడా ? లేక మరణించెనా ? | 70 |
| కోట ముట్టడి | 74 |
| రోగి స్వస్థత చెందుట | 75 |
| దేవతల శాపప్రభావము | 77 |
| యజమాని సేవకుల సంబంధాలు | 79 |
| వేరొక యజమానితో భవిష్యత్తు | 80 |


MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....




| | |
|---|---|
| పోయిన సొమ్ము తిరిగి పొందుట | 81 |
| దొంగయొక్క ఆనవాళ్ళు | 90 |
| సంతానమునకు సంబంధించిన కొన్నిప్రముఖసూత్రాలు | 91 |
| భోజనము గురించి | 94 |
| స్వప్నముల గురించి | 98 |
| క్రీడల గురించి | 99 |
| విభేదాలకు సంబంధించి | 100 |
| ప్రయాణము చేయువాని గురించి | 101 |
| బంధితుడైన ప్రయాణీకుని విడుదల | 102 |
| నావలకు సంబంధించు ప్రశ్నలు | 105 |
| పుకార్లయొక్క నిజానిజాలు | 106 |
| కొనుగోలు అమ్మకముల గురించి | 107 |
| పంటల గురించి | 108 |
| అధ్యాయం - 4 **మిశ్రమ విషయాలు** | |
| ధనలాభము | 110 |
| ఇండ్ల సాధారణ నిర్ణయము | 111 |
| సమయ నిర్ధారణ గురించి | 112 |
| వ్యక్తియొక్క స్వంత ఆలోచనల గురించి | 115 |
| కామ సంబంధ విషయాల గురించి | 120 |
| వర్తక వాణిజ్యముల గురించి | 122 |
| వ్యక్తి భవిష్యత్తు గురించి | 123 |
| తాజక సిద్ధాంత దృష్టుల గురించి | 124 |
| ఇథశాల యోగము | 126 |
| ఈసరాఫ యోగము | 127 |
| నక్త యోగము | 127 |
| యమయ యోగము | 128 |
| కంబూల యోగము | 129 |
| కొన్ని ఉదాహరణలు | 130 |
| 1. ధనవంతుడనగుదునా ? | 131 |
| 2. తల్లి ఆయుర్దాయము | 131 |
| 3. సంతానము పొందుట | 132 |
| 4. తప్పిపోయిన వ్యక్తి జీవించగలడా ? మరణించెనా ? | 133 |
| 5. అనారోగ్యం | 134 |
| 6. వివాహము | 135 |
| 7. కార్మికుల సమ్మె ముగింపు | 136 |
| 8. దొంగిలించబడిన ఆస్థి తిరిగి స్వాధీనపడుట | 136 |
| 9. దావాయొక్క ఫలితము | 137 |
| 10. విదేశ ప్రయాణము | 138 |
| 11. ప్రస్తుత ఉద్యోగమును వదిలివేయుట | 138 |
| 12. వృత్తి | 139 |
| సాంకేతిక పదముల విషయసూచిక | 140 |




## మొదటి ముద్రణకు తొలిపలుకు

ప్రశ్న శాస్త్రము లేక ప్రశ్న జ్యోతిష శాస్త్రము అన్నది పేరుపొందిన శాస్త్రమే కాకుండా మనప్రతిరోజునందలి జీవితచర్యలను ప్రభావితం చేసే వెంటనే జరుగబోవు ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగే ప్రాతిపదిక ప్రాముఖ్యం కలదికూడా. విస్తారణమైన వివరణ, ఉదాహరణలతో ప్రస్తుతము సమర్పించుతున్న ప్రశ్నతంత్ర యొక్క ఆంగ్ల అనువాదము జ్యోతిష విద్యార్థులకే కాకుండా జ్యోతిష ప్రావీణ్యులకు కూడా చాలాకాలం నుండిగల కోరకను తీర్చుటకు ఉద్దేశించబడినది. ప్రశ్న తంత్రలో ఈయబడిన వివరణ పద్ధతి నేను చాలా సందర్భాలలో పరీక్షించి, అది చాలా సంతృప్తికరంగా వుండడం గమనించాను.

చాలాకాలం నుండి ప్రామాణికత లోపించి, అనేక రకాల చవక బారు జ్యోతిష పుస్తకాలు బజారులో విపరీతంగా వరదలా కొట్టుకొని వస్తూండడం చేత, ఒకరకమైన చైతన్యం తీసుకురావటం దీని ముఖ్యోద్దేశము. జ్యోతిషం యొక్క శాస్త్రబద్ధతకు నిజమైన శ్రద్ధ కనపరచే ఉద్దేశం వున్న చదువుకున్న వారి సంఖ్య అదృష్టంకొద్దీ పెరుగుతున్నది కూడా. పాండిత్య సాధికారికతను జ్యోతిష విద్యార్థుల, జ్యోతిష ఔత్సాహికుల, జ్యోతిషవృత్తి ననుసరించు వారి వాస్తవిక అవసరాలను తీర్చటానికి ఈ పుస్తకం ముఖ్యంగా ఉద్దేశించ బడింది.

ప్రశ్న జ్యోతిషం ఉపయోగించే జ్యోతిష్కుడు తనను సలహా కోరేవారికి తన తీర్పులను శాస్త్రబద్ధంగా మలచటం ద్వారా సలహా ఈయగలిగి వుండాలి. గతించిన సంవత్సరాలలో నా అన్ని పుస్తకాలను ఉత్సాహంగా ఆదరించిన విధంగానే చదువుకున్న ప్రజలచేత ఈ పుస్తకం కూడా స్వీకరించబడుతుందని నేను ఆశిస్తున్నాను.

బెంగుళూరు **బెంగుళూరు వెంకట రామన్**

తేది : 8-8-1969

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## నా మాట

పూజ్యులు నా గురుదేవుల డాక్టర్ బి.వి.రామన్‌గారు అనుమతించగా వారి ఈ పుస్తకాన్ని సామాన్య తెలుగు పాఠకుడికి అర్థం అవటం కోసం, ప్రశ్న జ్యోతిషంవైపు తెలుగు పాఠకుడు ఆకర్షితుడవటం కోసం నా శక్తి మేరకు ప్రయత్నించాను. ముఖ్యంగా పాఠకుడికి సంస్కృతం రాకపోయినా గ్రంథ పఠనానికి ఆటంకం లేని విధంగా అనువదించటం జరిగింది. నా ఈ ప్రయత్నం ఎంతవరకు సఫలీకృతం అయిందో తెలుగు పాఠకులు తెలియజేయ ప్రార్థన.

ఈ నా కృషిలో విశేషంగా సహకరిస్తున్న పబ్లిషర్ శ్రీ ఆకుల పవన్ కుమార్‌గార్కి నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను.

కే.వి.మల్లికార్జునరావు

తేది. 3-5-1998

MOHANPUBLICATIONS.COM

## ఆరవ ముద్రణకు ముందుమాట

కొంతకాలంగా అచ్చులో లేని ప్రశ్నతంత్ర ఆంగ్ల అనువాదం యొక్క ఆరవ ముద్రణను ఇందులో అందిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఉపయోగకరమైన విజ్ఞాన శాఖగా జ్యోతిషపఠనము, జ్యోతిష గుణ గ్రహణము చేస్తున్న చదువుకున్న ప్రజలయొక్క పెరుగుతున్న ఉత్సాహం ఉన్నదన్న సూచనను, చాల తక్కువ వ్యవధిలోనే కొత్తముద్రణ అవసరం వచ్చిందన్న వాస్తవం ధృవీకరిస్తున్నది.

ముఖ్యంగా మన దైనందిన జీవితాలలో ఎదురయ్యే సమస్యలను చేపట్టటానికి ప్రశ్నతంత్ర (గ్రంథము) గొప్ప ఉపయోగముగల ఏకైక ప్రచురణ అవుతుంది.

నా ఇతర అన్ని రచనలకు ఇచ్చినట్లే చదువుకున్న ప్రజలు ప్రశ్నతంత్ర (గ్రంథముకు) కూడా అదేరకమైన హృదయపూర్వక ఆదరణ ఇస్తారని నేను ఆశిస్తున్నాను.

బెంగుళూరు బెంగుళూరు వెంకట రామన్



## సాధారణ ఉపోద్ఘాతం

జ్యోతిషశాస్త్రంకి చెందిన మూడు ముఖ్యమైన విభాగాలలో ప్రశ్న జ్యోతిషం అతి ప్రముఖమైనది. జాతకం (ఫలితజ్యోతిష), ముహూర్తము అన్నవి మిగిలిన రెండు విభాగాలుగా గుర్తింపబడ్డాయి. ప్రశ్నఅడిగిన తక్షణమేవేసిన రాశిచక్రమే భవిష్యత్ సంఘట నలను జోస్యము చెప్పటానికి పునాదిగా తీసుకొనబడుతుంది. ప్రశ్న అడిగిన సమయం ఖచ్చితంగా తెలియ జేయటం అనే అంశమువలన ప్రశ్న జ్యోతిషం ఒకరకంగా ఫలిత జ్యోతిషం కంటే హెచ్చులాభం కలిగి వుంది. నిజానికి ప్రశ్నవేయబడిన సమయం పృచ్ఛకుని (ప్రశ్నవేయువాని) మనస్సులో కలిగిన ఆలోచనయొక్క సరియైన జనన సమయం అవటం చేత దీనికి అధిక ప్రాధాన్యత వుంది. మనఃపూర్వకంగా జవాబుకావాలన్నా, సరియైన ఫలితాలను పొందాలన్నా ప్రశ్నను ఉపేక్షించరానిదిగా (హాస్యము లేనిదిగా, వేళాకోళంకి కాకుండా) అడగాలి. సరదాకి, పెంకెతనంగానూ అడిగే ప్రశ్నలను జ్యోతిష్కుడు బహిష్కరిం చాలి. మనస్సులో కలిగిన ఆలోచనకు, అదేక్షణంలో భచక్రంలోగల గ్రహస్థితికి మధ్యగల సంబంధాన్ని తెలుసు కునే కళే ప్రశ్న జ్యోతిషం అవుతున్నది.ఒక సంఘటన ముందుగా చెప్పడానికి ఇది కిటుకు యిస్తుంది. అందువలన ప్రశ్న జ్యోతిషం అత్యంత ఆచరణాత్మకము, ఉపయోగకరమైన విజ్ఞానశాఖ అవుతున్నది.

ప్రస్తుతము సమర్పింపబడు ఆంగ్ల అనువాదమగు ప్రశ్నతంత్ర అను ప్రశ్న జ్యోతిషమునకు సంబంధించు మూలగ్రంథము నీలకంఠ దైవజ్ఞునిచే రచింపబడెను. కొంతమంది ఉద్దేశం, ఇది నీలకంఠుని ప్రత్యేక రచన కాదనీ, నీలకంఠుని ఉద్గ్రంథమగు "తాజక నీలకంఠీయము"నందలి మూడవ భాగమనీ, మిగిలిన రెండు భాగములు సాముగ్రతంత్ర (మూలసూత్రములు); వార్ష తంత్ర (సంవత్సర ఫలజాతక చక్రము)గా వుంది. ప్రత్యేక రచన అయినా, లేదా ఉద్గ్రంథము నందలి భాగము అయినా, దీనికి ప్రశ్న జ్యోతిష మునకు సంబంధించుముఖ్య విషయములను స్పష్టంగా సులభభాషలో వ్రాయబడిన లక్షణాలు వున్నాయి.

ప్రాచీన ఋషులచే రచింపబడిన ఈ ప్రశ్న జ్యోతిషంకి సంబంధించిన ఎన్నో గ్రంథాలు, ఛప్పన్న లేక షట్పంచాశిక, లంపక, ప్రశ్నజ్ఞాన, ప్రశ్న భూషణ, ప్రశ్నసింధు, ప్రశ్న చింతామణి, భువనదీపిక, జ్ఞానేంద్రమాల క్రిష్ణీయ, ప్రశ్నమార్గ మొదలగు అనేక గ్రంథాలున్నా వాటిలో ఆఖరుగాచెప్ప బడిన ప్రశ్నమార్గ అను గ్రంథము ప్రశ్నకు సంబంధిం చిన అత్యంత విస్తార మైన, శ్రమతో కూడిన పరిపూర్ణమైన వివరణములుగల గ్రంథము. ప్రశ్న మార్గ గ్రంథమును నేను ఇంగ్లీషులో విస్తారమైన వివరణతో అనువదించగా అది బహుశా 1979 చివరలో ప్రచురించబడవచ్చును.

నేను ప్రశ్నతంత్రను ఇంగ్లీషులో అనువదించటానికి మూడు కారణా లున్నాయి. ఒకటి, ఇది చిన్నదైనా విస్తారమైన వివరణగలది, రెండు, ఈ గ్రంథము స్పష్టంగా వుండి దీనిలో ఈయబడిన సూత్రాలు చాలావరకు ఆధునిక కాలానికి వర్తింప జేయగల్గినవి, మూడు, నా అనుభవంలో ముఖ్యంగా ఈ పుస్తకం ఆధారంగా చేసుకుని చెప్పిన ఎన్నో జోస్యాలు అద్భుతంగా ఫలించాయి.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఈగ్రంథరచయిత నీలకంఠ దైవజ్ఞ అతడు వ్రాసిన తాజక, అతడి ఇతర మూలములద్వారా, అతను జ్యోతిష్కుల కుటుంబానికి చెందినవానిగా సేకరించిబడింది. అతను చింతామణి దైవజ్ఞయొక్క మనుమడు, అనంత దైవజ్ఞ కుమారుడు, రామదైవజ్ఞయొక్క సోదరుడు, గర్గ్య గోత్రమునకు చెందిన వాడుగా తెలుస్తున్నది. వర్షతంత్ర ఆఖరిభాగంలో నీలకంఠుడు ఈ గ్రంథాన్ని శక సంవత్సర 1509, అనగా క్రీ.శ. 1567, ఆశ్వీయుజ మాసశుక్లపక్ష అష్టమి (ఎనిమిదవ దినము)న వ్రాసినట్లుగా చెప్పుకొనుట జరిగింది. అతను విదర్భ దేశానికి చెందినవాడుగానూ, ఈ గ్రంథ రచనా సమయానికి అతను 43 లేక 44 సంవత్సరాల వయసువాడని కూడా సాక్ష్యాలు అగుపడు తున్నాయి. నీలకంఠుని ఉద్గ్రంథము నందలి మొదటి రెండు భాగాలైన సాముగ్నతంత్ర వర్షతంత్రలను విశ్వనాథ దైవజ్ఞ అను వ్యాఖ్యాత బహుశా శకసంవత్సరం 1551 అనగా క్రీ.శ. 1639లో వ్రాసి వుండవచ్చు. ప్రశ్న తంత్రగా చెప్పబడుతున్న మూడవ భాగం ఎవ్వరూ వ్యాఖ్యానము చేసియుండ లేదు. ఆ కారణంచేత ప్రశ్నతంత్ర వేరు గ్రంథంగా రూపుదాల్చి వుండ వచ్చును. మూలగ్రంథమును ఇంగ్లీషులో అనువదిస్తున్నప్పుడు అక్షరాలకు కాకుండా గ్రంథకర్తయొక్క అభిప్రాయానికి ప్రాధాన్యత ఈయబడింది.

జ్యోతిషం అన్నది ఒకశాస్త్రబద్ధమైన అంశము. అత్యున్నత భావగర్భిత మైన లోపరహితమైన సంస్కృత భాషనుండి దీని భావాలను ఆధునికమైన, అభివృద్ధి చెందుతున్న భాషవంటి ఇంగ్లీషులోకి తర్జుమా చెయ్యటానికి ప్రయత్నిస్తున్నపుడు కొంచెమైనా గందరగోళం పడుట త్రోసిపుచ్చలేము. నేను ఈ అనువాదం మాటకు మాట సరిగ్గా అర్థం వచ్చేటట్లు మాత్రమే చేయకుండా స్వతంత్రపరంగా చేశాను. హిందూ జ్యోతిషపఠనం అమితంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో పాశ్చాత్య ప్రపంచానికిగానీ, సంస్కృత భాషకుగానీ సంబంధించినంతవరకు తక్కువ పరిజ్ఞానము వున్న హిందూ ప్రజలను, తగు సమాచారము వాస్తవిక అనుభవపూర్వక ఉపయోగ ములను గుర్తింపజేయు ప్రశ్న జ్యోతిషమందలి పద్ధతికి, సన్నిహితులను చేయాలన్నదే ముఖ్యోద్దేశము. విధేయతగల నా ప్రయత్నాలలో నేను ఎంత వరకూ సఫలీకృతుడనయ్యానో విజ్ఞులైన పాఠకులే నిర్ణయించాలి.

ప్రశ్న విచార (ప్రారంభ విషయాలు), భావప్రశ్న (వివిధ భావాలకు సంబంధించు ప్రశ్నలు), విశేష ప్రశ్న (ప్రముఖ ప్రశ్నలు) ప్రకీర్ణాధ్యాయ (ముగింపు సూచనలు) అను నాలుగు అధ్యాయాలుగా ప్రశ్నతంత్ర విభజించ బడింది.

ప్రశ్నవలన ఉపయోగము, గ్రహ సహజ లక్షణాలు, గ్రహ ప్రవృత్తి, వివిధ ఇండ్ల ద్వారా తెలుసుకొనగల్గు విషయాలు వంటి వివరాలకు ఒకటవ అధ్యాయం తెలియజేస్తుంది.

రెండవ అధ్యాయం చాలా విస్తారమైనది. వివిధ ఇండ్లకు సంబంధిం చిన ప్రశ్నలయొక్క ఫలితాలను నిర్ణయించటానికి (కావలసిన) సమ్మేళనము లకు ఇది తెలియజేస్తుంది.

ఇంటి నుండి వెళ్ళిపోయినవ్యక్తి తిరిగివచ్చుట, అతడు బ్రతికి వున్నాడా, మరణించాడా, అతను తిరిగి వస్తాడా, రాడా; వ్యాధి, రోగి కోలుకుంటాడా, వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణము మొ॥ ప్రస్తుత ఉద్యోగం వదిలి, క్రొత్త ఉద్యోగముకోసం వెదకుట;



తగవులు, వాజ్యములు మొ॥ జయాపజయ ములు, దొంగతనము, వస్తువులు పోవుట, దొంగయొక్క వయసు, లింగము మొ॥ వస్తువు పూర్తిగా పోయిందా, లేక దొరుకుతుందా, దొరికేటట్లయితే ఏవిధంగా దొరుకుతుంది; సంతానం; వివాహం; కలలు; ఆహారం; వేట; గొడవలు; బంధనము; సముద్రముపై నావల గురించి; కొనుగోలు అమ్మకం; పంటలు వేయటం మొ॥ అను ప్రత్యేక ప్రశ్నలను మూడవ అధ్యాయం తెలియజేయును.

ధనలాభము, సాధారణ దృక్పథము; లబ్ధి సమయము; ఆలోచనలను గ్రహించుట; స్త్రీల గురించి వాకబు, స్త్రీతోగల సంబంధ లక్షణములు, వాతావరణం, పంటల లక్షణాలు మొదలగువాటికి సంబంధించు ప్రశ్నలను నాల్గవ అధ్యాయం తెలియజేయును. తాజక సిద్ధాంతమునకు చెందు కొన్ని దృష్టులు, యోగములకు సంబంధించిన కొంత ముఖ్యమైన సమాచారం ఇస్తూ నాల్గవ అధ్యాయం ముగించబడింది.

చివరి వరకూ పూర్తి వివరణాత్మకంగా పుస్తకం కొనసాగింది. కొన్ని సందర్భాలలో వివరించబడిన అంశాలు కలగలుపు చేయబడటం జరిగింది. ఉదాహరణకు రెండవ అధ్యాయంలో వివాహం, సంతానానికి సంబంధిం చిన ప్రశ్నల వివరణ వుండగా అవే అంశాలు తిరిగి అధ్యాయం-3లో ఇంకొంత వివరణతో పునశ్చరణ చేయబడ్డాయి. మొత్తంమీద ప్రశ్న జ్యోతిష సరళి అంతా నేర్పుతో పేర్చబడి జ్యోతిష్కుని వివేకానికి వదిలివేయబడింది. ఇందులో ఈయబడిన సూత్రాలను ఈ పుస్తకంలో చేర్చబడని ప్రశ్నలకు కూడా జవాబు చెప్పడానికి ఎంత బాగా అన్వయించవచ్చునన్నది జ్యోతిష్కుని వివేకం మీద ఆధారపడి వుంటుంది.

ఈ పుస్తకంలో పరిగణించబడిన దృష్టులు తాజక సిద్ధాంతానికి సంబంధించినవి. సులభ భాషలోచెప్పాలంటే ముఖ్యమైన దృష్టులు:3/11 దృష్టి (సెక్స్టైల్ అను 60 డిగ్రీలు), కేంద్ర దృష్టి (90డిగ్రీలు), పరస్పర ఎదురెదురు దృష్టి ($180^0$) త్రికోణ దృష్టి (120డిగ్రీలు) మరియు కలయిక దృష్టి (సున్నాడిగ్రీలు) దృష్టికి దానికే చెందువర్తుల పరిధిలేదు. కానీ గ్రహాలకు ఆచరణాత్మకమైన వర్తుల పరిధివుంది. అది రవి-15 డిగ్రీలు, చంద్రుడు12 డిగ్రీలు, కుజుడు-7 డిగ్రీలు, బుధుడు-7 డిగ్రీలు, గరుడు-9 డిగ్రీలు, శుక్రుడు-7 డిగ్రీలు, శని-8 డిగ్రీలు. భౌగోళికపరమైన దృష్టులు పరిగణింప బడలేదు. దృష్టియొక్క, యుతియొక్క స్వభావములు వాటిని కల్గించుచున్న గ్రహముల స్వభావముపై ఆధారపడి వుంటుందని చెప్పబడినా; 90డిగ్రీల, 180డిగ్రీల దృష్టులు సాధారణంగా అనుకూలముకాని దృష్టులుగానూ; 120 డిగ్రీల, 60డిగ్రీల దృష్టులు శుభఫలితాలు ఇచ్చే దృష్టులుగానూ పరి గణించబడుచున్నవి. శుభగ్రహములయొక్క కలయిక శుభఫలితములను, పాపగ్రహములయొక్క కలయిక అశుభఫలితములకు కలుగజేయును. ఉదాహరణకు శని కుజుల కలయిక తప్పకుండా అశుభత్వాన్ని సూచిస్తూ తీవ్రమైన పరిస్థితులను కలుగజేయును. గురుశుక్రుల కలయిక సమానంగా శుభత్వాన్ని సూచిస్తూ శుభప్రదమైన పరిస్థితులను కలుగజేయును.

ప్రశ్న జ్యోతిషంలో గ్రహాలు కారకులుగా మారుతాయి. ఉదాహరణకు మూడవ ఇంటి అధిపతి సోదరుల కారకుడు (అనగా సోదరులను సూచిం చును.) మూడవ ఇంటి అధిపతి శని అగుచూ, లగ్నాధిపతి గురుడుఅగుచూ (ధనుర్లగ్నము) శని గురులు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కలిసి వున్నచో, ప్రశ్న ఇద్దరు సోదరుల నడుమ గల పరస్పర సంబంధము గురించి అయితే, గురునిచే సూచింపబడిన సోదరుడు (పృచ్ఛకుడు) చాలా తీవ్రముగా (విరుద్ధముగా) బాధింపబడటం జరుగుతుంది.

సరిగ్గా అన్వయింపు, విడిపోవు దృష్టుల ఆధారంగా తాజక సిద్ధాంత మందలి యోగాలు ప్రతిపాదించబడ్డాయి. మిగిలిన వివరాలకు నా పాఠకు లకు నా పుస్తకం వార్షఫల్ లేదా ది హిందూ ప్రోగ్రెస్డ్ హారోస్కోప్‌ను నేను సూచిస్తాను. తాజక సిద్ధాంతాన్ని అది పూర్తిగా వివరిస్తుంది.

గ్రహముల కారకత్వ విషయంలో నీలకంఠుడు నిస్సందేహంగా వాటిని అందమైన వివరణాత్మకమైన పద్ధతిలో నిర్వహించాడు. కానీ ఇతర ప్రాచీన ప్రామాణిక గ్రంథాలగు ప్రశ్నమార్గ, క్రిష్ణీయవంటి గ్రంథాలయందు సూచింపబడిన కారకత్వములను కూడా మనము ఆశ్రయించవలసి వుంది.

ప్రశ్న చక్రాలను వివరించే సమయంలో నిర్దేశిత నాజూకుతనంకూడా గమనించబడవలసి వుంది. లగ్నాధిపతి ఎల్లప్పుడూ పృచ్ఛకుడుగానీ లేదా అతని ప్రతినిధిగానీ సూచించేది అయినా, లగ్నము, లగ్నమునందలి గ్రహ ముల కూడా సహకారకులే అవుతారు. నిర్దేశిత ఇంటియొక్క అధిపతి సంఘటనయొక్క కారకుడు అవుతాడు. ఉదాహరణకు వివాహమునకు కారకుడు, ఏడవ ఇంటిలో వున్న గ్రహాలు వాటి స్వంతపాత్రగా కొంత ప్రాతినిధ్యం కూడా వహించినప్పటికీ, ఏడవ ఇంటి అధిపతే అవుతాడు. ఆరోగ్యంకి సంబంధించిన విషయాల వరకూ ఒకటవ ఇంటినే పరిశీలిం చాలి. కానీ అనారోగ్యంని ఆరవ ఇల్లు సూచిస్తుంది. ధనంకి సంబంధించిన విషయాలు రెండవ ఇంటికి చెందితే భూములు స్థిరాస్థులను నాల్గవ ఇల్లు సూచిస్తుంది. వివిధ ఇళ్ళు సూచించు సంఘటనలయొక్క కారకత్వముల ఇతర వివరాలకై పుస్తక లోపలి భాగము గమనించగలరు.

తన సోదరుని భార్య గురించిగాని ఒక పృచ్ఛకుడు ప్రశ్నవేస్తే, అప్పుడు మూడవ (సోదర) ఇంటినుండి ఏడవ (భార్య) ఇల్లు అగు తొమ్మిదవ ఇంటిని మనం పరిశీలించాలి. అదేవిధంగా స్నేహితునికి చెందు వస్తువు దొంగిలించబడితే పదకొండు (స్నేహితుడు) నుండి నాల్గవ (ఆస్తి) ఇల్లు అగు రెండవ ఇంటిని పరిశీలించాలి. ఇథషాల మొదలగు యోగములు ఎంత తక్కువ దూరములో (దగ్గరగా) వుంటే ఫలితం అంత హెచ్చుగా నిర్దేశించబడుతుంది. వివాహానికి సంబంధించిన ప్రశ్నలో లగ్నాధిపతి, ఏడవ ఇంటి అధిపతుల మధ్య 90 డిగ్రీల దృష్టి కల్గితే సంఘటన తప్ప కుండా జరుగుతుంది కానీ కొన్ని ఆటంకాలను అధిగమనించవలసి వస్తుంది. చంద్రుని యొక్క స్థితి ఎల్లప్పుడూ పృచ్ఛకుని గానీ లేదా అతని ప్రతినిధియొక్క మనస్సుకి సంబంధించిన మర్మము (కిటుకు) తెలియ జేస్తుంది. సరియైన జవాబును నిర్ధారించటానికి వివిధ ఋజువుల సూచన లను జాగ్రత్తగా తూకంవేసి అంచనా వెయ్యాలి. జ్యోతిష్కుడు ప్రశ్నయొక్క మూలంని పట్టుకుని, ఇతర అనుబంధ అంశాలకు హెచ్చు ప్రాధాన్యత ఇయ్యకుండా సమాధానాన్ని ధైర్యంగా ప్రకటించాలి. అన్ని ప్రశ్నలను ఆయా సంబంధిత ఇండ్లకు, అందున్న గ్రహాలకు లేక ఆధిపత్యము మొదలైన సంబంధిత గ్రహాలకు అన్వయిస్తూ జాగ్రత్తగా పరిశీలించాలి.



కాంతియొక్క మార్పిడి ఈ పుస్తకంలో పరిశీలించబడిన మరియొక అంశము. తనకన్నా మందగతిగల గ్రహమునుండి ఒక శీఘ్రగ్రహము మరియొక దానిని యుతి ద్వారాగానీ లేదా దృష్టిద్వారాగాని దాటితే అప్పుడు కాంతి మార్పిడి జరుగును. మార్పిడి చేయుచున్న గ్రహము సూచించు వ్యక్తియొక్క సహాయముద్వారా ప్రశ్నకు సంబంధించు ఫలితము పొంద బడును. ఆ విధంగా వివాహానికి సంబంధించిన ప్రశ్నలో ఏడవ ఇంటి అధిపతియొక్క కాంతిని బుధుడు లగ్నాధిపతికి మార్పిడి చేయుచున్నచో, అది అనుకూల దృష్టి అయితే, మార్పిడి చేస్తున్న గ్రహం సూచించు వ్యక్తి ద్వారా అనుకూల ఫలితములు కల్గును. దృష్టిగానీ అనుకూలముకానిది అయితే (పాపదృష్టి అయితే) కాంతి మార్పిడి చేస్తున్న గ్రహము సూచించి వ్యక్తి ద్వారా అప్పుడు అపజయము, అసంతృప్తికల్గును.

జాతకచక్రంలో మాదిరిగానే ప్రశ్న జ్యోతిషంలోకూడా సమయ నిర్ధారణ తరచూ చాలాకష్టతరమైనదే అవుతుంది. ఒక ప్రశ్నయొక్క అతి ముఖ్యమైన అంశము ఆ ఫలితం ఎప్పుడు కులుగుతంది అన్నదే. ప్రశ్న జ్యోతిష గ్రంథాలలో సూత్రాలు ఈయబడ్డాయి అన్నది నిస్సందేహమే అయినా, వాటిలో చాలావరకూ పూర్తిగా నమ్మదగినవిగా గుర్తింపబడలేదు. ప్రశ్నయొక్క స్వభావాన్ని అనుసరించి ప్రతి ప్రశ్నకు పరిశీలించబడాలని నేను అనుకుంటున్నాను. సంతానం కలగటం గురించి ఒక ప్రశ్న వేయబడిందను కోండి. ఆ స్త్రీ పూర్ణ గర్భవతి అవుతుండగా ప్రశ్న సమయానికి కారకునికి, లగ్నాధిపతికి 2 డిగ్రీల దూరం వుందనుకోండి. అలాంటప్పుడు మనం సునాయాసంగా ప్రసవం రెండు వారాలలోగా జరుగుతుందని చెపుతూ గోచారంబట్టి సరియగు తేదీని నిర్ణయించవచ్చును. వివాహానికి సంబంధిం చిన ప్రశ్నలో అదేదూరం (యుతి లేక అనుకూలదృష్టి) కారకుల మధ్య గమనిస్తే కారకుడు వున్న చర, స్థిర, ద్విస్వభావ రాశినిబట్టి నిర్ధారించాలి. క్రిష్ణీయ అను ప్రఖ్యాతి చెందిన గ్రంథరీత్యా లగ్నమునకు, కారకునికి మధ్య గల నక్షత్రముల సంఖ్యకు సమానమగు దినములు, అది స్థిరరాశి అయితే, పరిగణింపబడాలి. లగ్నం ద్విస్వభావరాశి అయితే పైన వచ్చిన సంఖ్యకు రెండు రెట్లుగాను, లగ్నం చరరాశి అయితే పైన వచ్చిన సంఖ్యకు మూడు రెట్లుగాను సమాధానం భావించాలి.

అదే గ్రంథములో ఈయబడిన వేరొక విధానము ఈ విధంగా వుంది; లగ్నమునకు, కారకుడు గల ఇంటికి మధ్యగల రాశులను 12చే హెచ్చవేయ వలెను. అటువంటి గుణకార లబ్దము అన్నిరోజులు, మాసములు, లేక సంవత్సరములుగా లబ్దము క్రమంగా చర, ద్విస్వభావ, స్థిర రాశి అయితే సూచింపబడుతుంది. పైన తెల్పిన రెండు పద్ధతులుకూడా అంత సంతృప్తి కరమైన పద్ధతులుగా కన్పించలేదు.

ఇంకొంచెం సంతృప్తికరమైన పద్ధతిగా, లగ్నాధిపతికి, కారకునికి మధ్యగల దృష్టికి చెందు డిగ్రీలను అన్ని రోజులుగా చరరాశి అయితే, అన్ని వారాలుగా ద్విస్వభావ రాశి అయితే, అన్ని మాసాలుగా స్థిరరాశి అయితే పరిగణించటం, తీసుకొనబడింది.

గణనీయమైన జయమునిచ్చు మరియొక పద్ధతి ప్రశ్న చక్రమును వార్షఫల చక్రముగా భావించి, వార్ష ఫలదశలను గణనచేసి ఫలిత సమయ మును నిర్ధారించటం. అయితే ఈ పద్ధతిలో గల ఒకలోటు ఏమిటంటే సమయం మొత్తం 12 మాసాలకు పరిమితం చేయాలి. ఈ పుస్తకంలో ఈయబడిన వాస్తవ ఆచరణీయ ఉదాహరణ సమక్షంలో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పాఠకుడు తనకు బాగున్నదను పద్ధతిని స్వీకరించటం మంచిపని అవుతుంది. సంఘటన జరుగు సమయాన్ని ఖచ్చితంగా నిర్ధారించటం సాధారణంగా కష్టతరమౌ తుంది. కానీ జ్యోతిష విద్యార్థి సాధన ద్వారా సహజంగానే ఏ పద్ధతితనకు అనుసరణీయమో, తెలుసుకొనగల్గి సాధారణంగా అతను జయంసాధిస్తాడు.

ప్రశ్నవేసిన సమయంనందే ఫలిత విత్తనాలు నాటబడినవిగా ప్రతిపా దించే ముందుగా సూచించు ఒకపద్ధతిగా ప్రశ్న జ్యోతిషం గుర్తింపు కల్గి వుంది. ప్రశ్నచక్రమును జ్యోతిష్కుడు వివరించే సమయంలో ఘనమైన దైవికశక్తియొక్క ప్రేరణలచే అతడు సహాయం పొందగల్గివుండాలి.

ఈ విధమైన జ్యోతిష విభాగమును సాధనచేయు జ్యోతిష్కుడు నిర్దేశిత నైతిక బాధ్యతలను కలిగివుండాలి. ఉదాహరణకు అనారోగ్యముతో వున్న తండ్రి మరణము గురించి ఒక ప్రశ్న వేయబడితే సమాధానం వెనువెంటనే ఈయకూడదు. మొట్టమొదటగా జ్యోతిష్కుడు చక్రము ద్వారా పృచ్ఛకుని ఉద్దేశమ ప్రేమాభిమానాలతో ప్రశ్నవేయబడినదా లేక తండ్రి ఆస్తిని కాజేయు పాపపుటాలోచనలతో వేయబడినదా అనుదానిని గ్రహించాలి. అదేవిధంగా భార్యయొక్క లేదా భర్తయొక్క ప్రవర్తనకు సంబంధించిన ప్రశ్నలకు, పృచ్ఛకుని ఉద్దేశములు అనుమానస్పదములైతే, సమాధానము చెప్పరాదు. ఆవిధంగా జ్యోతిష విద్యార్థికి సమాజపరంగా కొన్ని నిర్దేశిత నైతిక బాధ్యతలు వున్నాయి. ఇతరులకు అపకారము చేయుటకొరకు లేదా భయము, నొప్పి, బాధలను కల్గించుటకు అతని కళ ఉపయోగింపబడరాదు.

MOHANPUBLICATIONS.COM

ప్రశ్న జ్యోతిషమును ఆరంభించిన వాడు ప్రశ్న చక్రమును వివరించ టంలో చాలా జాగ్రత్తవహించాలి.

విధేయతగల నా పరిధిలో ప్రశ్నతంత్రను ఇంగ్లీషులో ఎంతగా వివ రించవచ్చునో అంతగా అనువదించుటకు నా శక్తి మేరకు నేను ప్రయత్నిం చాను. ఈ నా కృషిలో నేను ఎంతగా సఫలీకృతుడనయ్యానో చదవుకున్న ప్రజలు నిర్ణయించాలి. ఈ అనువాదాన్ని నా పాఠకుల చేతులలో వుంచుతూ ఏదైనా పొరపాట్లు దొర్లివుంటే నేను వారి దయను అర్థిస్తున్నాను.

నా పాఠకులకు జ్ఞానము కల్గించేదిగాను, ఉపయోగకరమైనదిగాను వుంటే, పారితోషికము పొందినట్లుగా నేను భావిస్తాను.

బెంగుళూరు                **బెంగుళూరు వెంకటరామన్**

తేది : 8-8-1969



ఓం

శ్రీరస్తు

శ్రీ పరశరాయనమః

**అధ్యాయం - 1**

# ప్రశ్నశాస్త్ర ఉపయోగములు

**దైవజ్ఞస్య హిదైవేన సదసత్ఫల వాంఛయా ।**
**అవశ్యం గోచరే మర్త్యః సర్వః సముపనీయతే ॥ 1**
**అశ్రౌషీశ్చ పురా విష్ణోర్జ్ఞానార్థే సముపస్థితః।**
**వచనం లోకనాథోఽపి బ్రహ్మ ప్రశ్నాది నిర్ణయం ॥ 2**

శ్లోకము 1,2, : జ్యోతిష్కుల అభిప్రాయము ప్రకారము మానవులంతా (దైవ) ప్రేరణచే తమజీవిత వర్తమానమందలి మంచి చెడులను గురించి తెలుసుకొనుటకు ఆశింతురు. ఒకానొకప్పుడు, సృష్టికర్త బ్రహ్మకూడా ప్రశ్న (జ్యోతిష) శాస్త్రము తెలిసికొనుటకై విష్ణు భగవానుని దగ్గరకు వెళ్ళెను.

**వివరణ :** మొదటి రెండు శ్లోకములలో ప్రశ్నశాస్త్ర ప్రాముఖ్యత నొక్కి చెప్పబడింది. ప్రతివ్యక్తి దైవ ప్రేరణచే గానీ లేదా తన ఆత్మ ప్రబోధనచేగానీ తనయొక్క తక్షణ భవిష్యత్తును తెలుసుకొనుటకై ఒక జ్యోతిష్కుని సమీపించుట జరుగుతుంది. ఈసందర్భంలో "దైవం" అంటే ఒకఅదృశ్యశక్తిగా భావిస్తే సాధారణంగా (అది)వ్యక్తియొక్క గతమునందలి కర్మ అవుతుంది. వ్యక్తియొక్కగత కర్మల ఫలితంగా జ్యోతిష్కుని సంప్రదించాలనే ప్రేరణ కలుగుతుంది. వర్తమాన గ్రహస్థితి ననుసరించి ప్రశ్నశాస్త్రము భవిష్యత్తును తెలియజేస్తుంది.

## ప్రశ్న వేసే విధానం ఏమిటి ?

**తస్మాన్నృపఃకుసుమ రత్నాఫలాగ్రహస్తః ప్రాతః ప్రణమ పరయేదపి ప్రాఙ్ముఖస్థః**
**హోరాంగశాస్త్రకుశలాన్ హితకారిణశ్చ సంపూజ్యదైవగణకాన్ సకృదేవ పృచ్ఛేత్॥3**

శ్లోకం 3: ఇంపైన స్వభావము కల్గిన, పాండిత్యము కల్గిన జ్యోతిష్కుని వద్దకు ప్రభాత సమయములో పళ్ళు, పువ్వులు, ధనము తీసుకొని తూర్పు ముఖముగా సమీపించి, జ్యోతిష్కునికి నమస్కరించిన తరువాత అనుకూల ప్రవృత్తిగల ఒకే ఒక ప్రశ్నను వేయవలెను.

**వివరణ :** సాంప్రదాయ ప్రకారము పృచ్ఛకుడు (ప్రశ్నవేయువ్యక్తి) సామాన్యుడైనా లేక యువరాజు అయినా జ్యోతిష్కునికి ప్రశ్నవేయు సమయంలో ఒకనిర్దేశిత విధానం అనుసరించవలసి వుంది. సంప్రదించటానికి ప్రభాతసమయం సరియైనదిగా భావించబడింది. పువ్వులు, ఫల ములు మొదలైనవి శుభత్వాన్ని సూచిస్తాయి. జ్యోతిష్కుడు అనగా దైవజ్ఞుడు లేక దేవునియొక్క ఉద్దేశ్యము (చిక్కువ్రాతను) విడదీసి చదవుగల్గిన వానిగా భావించాలి. అందువలన జ్యోతిష్కునివద్దకు వినయ విధేయతలతో భక్తిప్రపత్తులతో సమీపించాలి. "ఇంపైనస్వభావం"కల్గిన జ్యోతిష్కుడు మాత్రమే సంప్రదించడానికి అర్హుడు. పైన తెల్పిన మూడు శ్లోకములు వరాహ మిహిరునికి అన్వయిస్తాయి.

## నిజమైన జ్యోతిష్కుడు

**శ్లో॥ దశభేదం గ్రహగణితం జాతక మవలోక్య నిరవశేషమపి ।**
**యః కథయతి శుమశుభం తస్య న మిద్యా భవేద్వాణీ ॥ 4**

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్లోకము4: దశవిధములైన గ్రహస్ఫుటాదులను గణనచేయటంలో మంచి సామర్థ్యం కల్గిన, జ్యోతిషవిద్యయందు ప్రావీణ్యత కల్గినవ్యక్తి (జ్యోతి ష్కుని) జోస్యములు తప్పవు.

**వివరణ :** గ్రహస్ఫుటమును గణనచేయు వివిధ ఖగోళ పద్ధతులను వివరించ వలసిన అవసరంలేదు. ఎందుకంటే ఈ రోజుల్లో రాశిచక్రములు ఇత్యాదులు పంచాంగములను అనుసరించిగానీ లేదా నవీన ఎఫిమరైడులను అనుసరించిగానీ వేయబడుతున్నాయి. పై శ్లోకము "బృహత్ జాతకం" గ్రంథవ్యాఖ్యాత అయిన ఉత్పలునికి ఉద్దేశింపబడినది అందు వలన పైనశ్లోకములో వాడబడిన"జాతక"అనుపదమును కొందరు "బృహత్ జాతకము" నందు ప్రావీణ్యతగా భావిస్తున్నారు.

**శ్లో॥ సమరసారే – వినయావనతాయ దీయమానా ।**
**ప్రభవేత్కల్పలతేవ సత్ఫలాయేతి ॥** 5

శ్లోకం5: పాండిత్యము, కృషి, అణుకువ కల్గినవారి చేతులద్వారా మాత్రమే జయప్రద మైన ఫలితములు కల్గుటకు అవకాశం ఉంది.

**వివరణ :** జాతకార్ణవం గ్రంథం ఈవిధంగా చెబుతున్నది. "భగవంతు డైన మహేశ్వ రుని స్వంత వాక్యాలలో నీచులకు, గర్విష్టులకు,నాస్తికులకు, ఉగ్రమైనస్వభావము గలవారికి, యోగ్యులుకానివారికి జోస్యము (చెప్పుటకు) ఈయరాదు.

## పృచ్ఛకుని (లక్షణముల) గురించి

**శ్లో॥ ఋజురయమనృజుర్వాఽయం ప్రష్టాపూర్వ పరరీక్ష్యలగ్నబలాత్ ।**
**గణకేన ఫలం వాచ్యం దైవం తచ్చిత్త గతం స్ఫురతి ॥** 1

శ్లోకము1:ప్రశ్నను పృచ్ఛకుడు మనస్ఫూర్తిగా వేయుచున్నాడా లేదా అనువిషయమును లగ్నముయొక్క బలమునునుసరించి గ్రహించవలెను. అప్పుడు మాత్రమే జ్యోతిష్కుడు ప్రశ్నయొక్క మంచిచెడులను పరిశీలించవలెను. అతని జోస్యము ఆ విధంగా ప్రేరణ పొందుతుంది.

**శ్లో॥ లగ్నస్థే శశిని, శనౌ, కేంద్రస్థే జ్ఞే దినేశ రశ్మిగతే ।**
**భౌమజ్ఞయోః సమదృశా లగ్నగ చంద్రేఽనృజుః ప్రష్టా ॥** 2
**లగ్నే శుభగ్రహయుతే సరళః క్రూరాన్వితే భబవేత్కుటిలః ।**
**లగ్నే స్తే సౌమ్యదృశా విధుగురు దృష్ట్యా చ సరళోయమ్ ॥** 3
**యది గురు బుధయోరేకః పశ్యత్యస్తాధి పంచరిపుదృష్ట్యా ।**
**తత్కుటిలః ప్రష్ట్యా ఖల్వనయోరేకస్తయోః సాధుః ॥** 4

శ్లోకము2 నుండి 4 : 1. చంద్రుడు లగ్నమునందు, శని కేంద్రము నందు వుండగా బుధుడు అస్తంగత్వముచెందినచో 2. లగ్నమునందుగల చంద్రుని కుజ, బుధులు వీక్షించు చున్నచో 3.లగ్నము నందు ఒక పాపి వున్నచో 4. ఏడవయింటి అధిపతిని గురుడుగానీ, బుధుడుగానీ అనుకూల వీక్షణము కల్గించినచో ఈ సందర్భముల యందు పృచ్ఛకుని ఉద్దేశ్యము నిష్కపటమైనది కానేరదు. 1.లగ్నమునందు ఒక శుభుడు వున్నచో 2. గురునితో పాటు కుజుడుగానీ పూర్ణచంద్రుడుగానీ లగ్నమును వీక్షించుచున్నచో 3 ఏడవయింటి అధిపతిని గురుడుగానీ లేక బుధుడుగానీ అనుకూల వీక్షనమును కల్గించుచున్నచో, పృచ్ఛకుని ఉద్దేశ్యము నిష్కపటమైన నది అగును.

**వివరణ :** పైనతెల్పిన సమ్మేళనములు సులభతరమైనవి. కావున ఏ విధమైన వివరణ అవసరములేదు. కొంతమంది వ్యక్తులు పరిహాసమునకుగానీ జ్యోతిష్కుని పరీక్షించుటకు

MOHANPUBLICATIONS.COM



గానీ ప్రశ్నలు వేయుటచే వారి ఉద్దేశ్యములు కపటమైనవిగా జ్యోతిష్కులు తప్పనిసరిగా గ్రహించాలి. జ్యోతిష్కుడు (ప్రశ్న) చక్రం పరిశీలించటంద్వారా పృచ్ఛకుడు నిష్కపటికాడు అనిగ్రహిస్తేఏవిధమైన జోస్యము చెప్పుటకైనా నిరాకరించాలి. ఎలాంటి పరీక్షించే ప్రశ్నలను అంగీ కరించరాదు.

తాజకసిద్ధాంతరీత్యా సూర్యునికి 14 డిగ్రీల దూరం లోపుగాగల బుధుడు అస్తంగ త్వము చెందును. నాల్గవశ్లోకంలో చెప్పబడిన అననుకూల, అనుకూల వీక్షణలంటే క్రమంగా పరస్పర కేంద్రస్థితి, పరస్పర కోణస్థితులవుతాయి. ఏడవయింటి అధిపతికి గురుడు కేంద్రస్థితిలో వున్నట్లయితే అననుకూల వీక్షణమవుతుంది.

## ఒకటికంటె హెచ్చు ప్రశ్నలకు జవాబుచెప్పుట

**శ్లో॥ ఆదిమం లగ్నతో జ్ఞానం చంద్రస్థానా ద్వితీయకమ్ ।**
**సూర్యస్థానా తృతీయం స్యాత్తుర్యం జేవగృహాద్భవేత్ ॥**
**బుధ ఋగ్వోర్బలీయః స్యాత్తద్గృహాత్ పంచమం పునః।** 5
**సమ్యగ్విచార్య లగ్నం బ్రూయాత్ప్రశ్నం సకృద్యథాశాస్త్రమ్ ।**
**య స్త్వేకం బ్రూతేసౌతస్య నమిథ్యా భవేద్వాణి ॥** 6

శ్లోకము 5 మరియు 6 : ఒకటవ ప్రశ్నను లగ్నం నుండి పరిశీలిం చాలి. రెండవది చంద్రుని నుండి, మూడవది రవి నుండి, నాల్గవది గురుని నుండి, అయిదవ ప్రశ్నను బుధ, శుకృలిద్దరిలో బలవత్తర గ్రహమునుండి పరిశీలించాలి.

లగ్నమును సరిగ్గా అంచనా వేయటం ద్వారా ప్రశ్నకు జవాబు చెప్పాలి అన్నది జ్యోతిష శాస్త్రము యొక్క సాధికార వచనము. ఒక్క ప్రశ్నకు మాత్రమే జవాబు చెప్పబడినచో జోస్యము తప్పు అవబోదు.

**వివరణ :** జోస్యము సరికావాలంటే ఒక్కప్రశ్నను మాత్రమే పరిగణిం చాలి అన్నది గ్రంథకర్త యొక్క అభిప్రాయంగా కనిపిస్తుంది. ఒకే సమ యంలో వరుసగా ఎప్పుడైనా ప్రశ్నలు వేయబడితే, అప్పుడు సమాధానాలు ఈవిధంగా చెప్పాల్సివుంటుంది.

ఒకటవ ప్రశ్న : లగ్నము
రెండవ ప్రశ్న : చంద్రుడువున్న రాశి నుండి
మూడవ ప్రశ్న : రవి వున్న రాశినుండి
నాల్గవ ప్రశ్న : గురుడువున్న రాశినుండి
ఐదవ ప్రశ్న : బుధుడుగానీ లేక శుక్రుడుగానీ వున్న రాశి నుండి

అయిదవ ప్రశ్న విషయంలో బుధ, శుక్రలిద్దరిలో ఏ గ్రహము బలమైనది అయితే అట్టి గ్రహము వున్నరాశిని పరిగణించాలి.

ప్రశ్నచక్రము నుండి ఒక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పాలి అన్నదానికి ఆధారంగా నీలకంఠుడు "ప్రశ్న చింతామణి"ని ఉదహరించాడు. గణిత భాగమంతా పూర్తిచేసిన తరువాత ఒక్కప్రశ్నకు మాత్రమే జవాబు చెప్పవలెనని ప్రశ్నచింతామణి నందు చెప్పబడినది.

## గ్రహ అవస్థలు

**శ్లో॥ దీప్తాద్యం దశభేదం చ గ్రహాణాం భాంశజం ఫలం ।**
**విచార్య ప్రవదేద్యస్తు తస్యోక్తం నాన్యథా భవేత్ ॥** 7

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్లోకము 7 : దీప్తమొదలగు పదిగ్రహ అవస్థలను పరిశీలించటం ద్వారా (జ్యోతిష్కుడు) ఫలితాలను చెప్పాలి. అటువంటి జోస్యం తప్పుఅవదు.

**వివరణ :** పదిఅవస్థలవివరములు : 1. దీప్త-ఉచ్ఛ 2. దీన-నీచ3. ముదిత మిత్రక్షేత్రము 4. స్వస్థ - స్వక్షేత్రము 5. సుప్త - శతృక్షేత్రము 6. నిపీడిత గ్రహయుద్ధములో పరాజిత 7. ముషిత-అస్తంగత్వము 8. పరిహీన-నీచవైపు ఆవరోహణక్రమము 9. సువీర్యగ్రహము-ఉచ్ఛవైపు ఆరోహణము గ్రహము 10. అతివీర్యహెచ్చు శుభవర్గులు గల గ్రహము.

## అవస్థల ఫలితములు

**శ్లో॥ దీప్తే సిద్ధిశ్చ కార్యాణాం దీనే దుఃఖ సమాగమః।**
**స్వస్థే కీర్తిస్తథా లక్ష్మీరానందో ముదితే మహాన్ ॥ 8**
**సుప్తే రిపుభయం దుఃఖం ధనహానిర్నిపీడితే ।**
**ముషితే పరిహీనేచ కార్యనాశోఽర్థ సంక్షయః॥ 9**
**గజాశ్వ కనకావాప్తిః సువీర్యే రత్న సంపదః।**
**అధివీర్యే రాజ్యలబ్ధి గ్రహైర్మిత్రార్థ సంగమః॥ 10**

ప్రశ్నచక్రమునందలి వివిధ అవస్థలకు చెందు గ్రహములు ఈ విధమైన ఫలితము లనిస్తాయి.

MOHANPUBLICATIONS.COM

దీప్తి, కార్యజయము, దీన-దుఃఖము, స్వస్థ-కీర్తి, ముదిత, సంపద, సంతోషము, సుప్త-దుఃఖము, శతృభయము, నిపీడిత-ధన నష్టము, ముషిత, పరిహీన-అపజయము, ధననష్టము, సువీర్య-వాహన, సువర్ణలబ్ధి, అతివీర్య-రాజకీయ విజయము, విలువైన పరిచయ సంబంధాలు.

**వివరణ :** పైన తెల్పిన శ్లోకములలో వివిధ అవస్థలకు గురి అయిన గ్రహముల ఫలితములు ఈయబడినవి. అనువాదములో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన విషయ ములు గైకొనబడ్డాయి. ఉదాహరణకు సువీర్య అవస్థకు చెందుగ్రహము ఏనుగులను, గుఱ్ఱములను, బంగారమును ఒసంగును. అనువాదములో "వాహనము"అను ఈ కాలము నకుచెందు విధముగా వాడబడినవి. ఈ రోజుల్లో గమనమునకు ఏనుగులు, గుఱ్ఱములు వాడబడుట అరుదుగా జరుగుతుంది. పైన చెప్పిన ఫలితములను గ్రహ ములు సందర్భాను సారముగా యిస్తాయి. ఉదాహరణకు వ్యాధికి సంబం ధించు ప్రశ్నయందు సంబంధిత గ్రహము సువీర్యావస్థనందున్నచో సువర్ణలబ్ధి అని చెప్పకూడదు. ప్రశ్నను అనుసరించి అన్వయింపు జరుగవలెను.

## గ్రహ సంజ్ఞలు

**శ్లో॥ పూర్వం సత్వం నృపస్తాతః క్షత్రం గ్రీష్మోరుణశ్చలః।**
**మధుదృక్ పైత్తికోధాతుః శూరః సూక్ష్మకచోరవిః॥ 11**

శ్లోకం11 : తూర్పు, సత్వగుణము, రాజయోగ్యత, తండ్రి క్షత్రియ కులం వేడి, రక్త వర్ణము, అస్థిర స్వభావము, తేనె రంగు కళ్ళు, కఫము, లోహములు, ధైర్యము, పలుచని జుత్తులను రవి సూచించును.

**శ్లో॥ కఫీ వర్షాం మృదుర్మాతా పయో గౌరశ్చ సాత్వికః।**
**జీవో వశ్యశ్చరో వృత్తో మారుతాంశో విదుః సుదృక్ ॥ 12**



శ్లోకం 12 : కఫము, వర్షఋతువు, మృదుత్వము, తల్లి,పాల తెలుపు వర్ణము, సాత్వికగుణము, ప్రాణులు, వైశ్యకులము, వేగము, వృత్తాకారము,గాలి,అందమైన కళ్ళు వీటిని చంద్రుడు సూచించును.

**శ్లో॥ గ్రీష్మః క్షత్రతమో రక్తో యామ్యః సేనా గ్రణీశ్వరః।**
**యువా ధాతుశ్చ పింగాక్షః క్రూరః పిత్తం శిఖీ కుజః॥ 13**

శ్లోకం 13 : గ్రీష్మఋతువు (జూన్, జూలై) క్షత్రియ కులము, రక్త వర్ణము, దక్షిణదిక్కు, సేనాధిపతి, అస్థిరత్వము, యవ్వనము ధాతువులు, తెల్లనికళ్ళు, క్రూరత్వము, పిత్తతత్వము, శిఖిని కల్గియుండుట, వీటిని కుజుడు సూచించును.

**శ్లో॥ శరదిశో హరిర్దీర్ఘః షండోమూలం కుమారకః।**
**లిపిశ్చ ఉత్తరేశశ్చ శూద్రః సౌమ్యస్త్రీ ధాతుకః॥ 14**

శ్లోకం 14 : శరదృతువు (అక్టోబరు, నవంబరు) నీలివర్ణము, పొడుగు శరీరము, నపుంసకత్వము, లోహములు, వారసుడు, రచనాపటిమ, ఉత్తర దిశ, శూద్రకులము, వాతపిత్తకఫమిశ్రమములను బుధుడు సూచించును.

**శ్లో॥ సత్వం విత్తో హిమః శ్లేష్మా దీర్ఘోమంత్రీ ద్విజో నరః।**
**మధ్యేశానీ కఫీ జీవో మధుపింగళ ధృక్ తథా॥ 15**

శ్లోకం15 : సత్వగుణము, ధనము, జలుబు, కఫప్రవృత్తి, పొడుగు శరీరము, ప్రధానమంత్రి, బ్రాహ్మణులు, పురుషులు, మధ్యాహ్నము, ఈశా న్యము తేనె వర్ణకన్నులను గురుడు సూచించును.

**శ్లో॥ శుక్ర శాంతో దివ్యజో నారీ వశ్యో మంత్రి చరః సితః।**
**ఆగ్నేయో దిక్కపశ్చాల్మః కుటిలా సిత మూర్ధజః॥ 16**

శ్లోకం 16 : శాంతి, బ్రాహ్మణులు, స్త్రీలు, సేవకులు, ప్రధానమంత్రి, అస్థిరత్వము, తెలుపురంగు, ఆగ్నేయము, కఫప్రవృత్తి, పులుపు, ఉంగరాల జుత్తు, వీటిని శుక్రుడు సూచించును.

**శ్లో॥ కృష్ణస్తమః కృశోవృద్ధః షండో మూలాన్త్యజ్యాలసం ।**
**శిశిరః పవనః క్రూరః పశ్చియో వాతులః శనిః॥ 17**

శ్లోకం 17 : నలుపురంగు, పాపప్రవృత్తి, బలహీనత, వృద్ధాప్యము, నపుంసకత్వము, ఖనిజములు, అంటరానివారు, అశ్రద్ధ, శిశిర ఋతువు (మార్చి-ఏప్రియల్) వాయువు, క్రూరత్వము, పడమరదిశ, వాత ప్రవృత్తి వీటిని శని సూచించును.

**శ్లో॥ రాహుర్ధాతుః శిఖీమూలం శేషమన్యచ్ఛ మందవత్ ।**
**చింతనీయం విలగ్నే జ్ఞాత్ కేంద్ర గాద్వా బలాధికాత్ ॥ 18**

శ్లోకం 18 : ధాతువులు, జుత్తుముడి, కూరగాయలు, శని సూచించు సంఘటనలను రాహువు సూచించును. బుధుని నుండిగానీ లేక లగ్నము నుండిగానీ కేంద్రమునందుగల రాహువు బలవంతుడు.

**వివరణ :** ఇక్కడ ఇవ్వబడిన కారకత్వములు చాలావరకు సకల గ్రాహల మైనవే. దొంగతనము, వృత్తి, పారిపోయిన వ్యక్తులు, వ్యాధి మొదలగువానికి సంబంధించిన అనేకరకములైన ప్రశ్నలకు సమాధానము యివ్వటానికి ఇవి చాల ఉపయోగకరమైనది. ప్రాచీన జ్యోతిష గ్రంధాలయందు గ్రహములకు ప్రత్యేకింపబడిన కారకత్వములను పరిగణించుట కూడా శ్రేయస్కరము.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పైన తెల్పబడిన సంపూర్ణకరమైన కారకత్వములకు అనుసంధానముగా ఈ క్రింది కారకత్వములను కూడా గుర్తించవచ్చును.

**రవి :** భవంతులు, గొప్పవంశము (ప్రభువు)లకు చెందిన, కంసాలి కులపువారు, ఔషధములు, కంటికి మరియు గుండెకు సంబంధించు వ్యాధులు, గర్వము, స్వతంత్ర ప్రవృత్తి, మానవత, పిత్రార్జితమైన ఆస్థి.

**చంద్ర :** వ్యవసాయము, ముత్యములు, స్త్రీలు, కళ్ళు, రాజత్వము, నావికులు, జలసంబంధమైన మొక్కలు, స్త్రీలవ్యాధులు, వాతరోగము, వ్యాధి గ్రస్తమైన మానసిక స్థితి, కురుపులు.

**కుజ :** నిప్పు, యిండ్లు మొదలగునవి తగులబడుట, కామప్రేరణము, దెబ్బలాడుతత్త్వము, ఆపదలు, గొప్పలు చెప్పుకొనుట, తగవులు, క్రూరమైన పనులు, అధికారులపై తిరుగుబాటు, దుడుకుతనము, దొంగతనము, హింస, ధైర్యము శస్త్రవైద్యము, వైద్యులు, క్షురకులు, రసాయనిక శాస్త్రజ్ఞులు సైన్యము, తీవ్రమైన జ్వరములు, గాట్లు గాయములు, రక్తసంబంధ వ్యాధులు, శస్త్రచికిత్సలు, కురుపులు, రాచపుండ్లు, భగంధర వ్యాధి(పిస్టులా) మూల శంకవ్యాధి, మూత్రపిండములందుగానీ మూత్రాశయమునందుగానీ రాళ్ళు మొదలగునవి.

**బుధ :** వ్రాత, గణితం, కవులు, వాస్తుశాస్త్రము, నపుంసకత్వం, గణకులు (ఎకౌంటెంట్సు) చావు పుట్టుకలు మొదలైన విషయములకు భీమాలకు సంబంధించిన లెక్కలను వ్రాయు లేఖకారులు, వ్యాపారస్తులు, వ్యాపారజ్ఞానము, చాడీలు చెప్పువాడు, పరువుపోయెడు అపనిందలు (స్కేండల్సు) సమాచారములు పంపుట, నరముల వ్యాధులు, వెట్టిలేక జడ్డి, వార్తాపత్రికలు, రాయబారులు, గుమాస్తాలు, జ్యోతిష్కులు, వాతరోగము, మెదడు వ్యాధులు, జ్ఞాపకశక్తిలోటు, మూగతనము.

**గురు :** బ్రాహ్మణులు, వేదపండితులు, మతగురువులు, పిల్లలు, దాతృత్వము, మైకములేకుండుట, న్యాయమూర్తులు, మంత్రులు, మతాధి పతులు, సంస్థ, కాలేయవ్యాధులు, మధుమేహము, కడుపులో వాయువు అధికమగుట, గుండె కొట్టుకొనుట.

**శుక్ర :** కాంతి, సత్ప్రవర్తనము, కళాకారులు, సంగీతము, నాట్యము, ప్రేమ, నాగరికులలో వాడుక, శుభ్రత, అనురాగము, నీతి, దుర్గుణము, కామపరపుశయ్యా సౌఖ్యము, హోటళ్ళు, మద్యం, సంగీతకళాకారుల, గుడ్డల మీదబూటా వేయుపని (ఎంబ్రాయిడరీ), భార్య, పరిమళ ద్రవ్యములు, పశువుల కాపరులు, సౌందర్యమును తీర్చిదిద్దు దుకాణములు, సుఖ వ్యాధులు, మర్మాంగములు, హెర్నియావ్యాధి.

**శని :** కూలిపని, ఇటుకపని, తాపీపని, ఆటంకము, మితభాషిత్వం, జుత్తు, ముష్టిఅడుగుకొనుట, గనులు త్రవ్వువారు, కళాయి, పూతగాళ్ళు, కార్మికులు గొఱ్ఱెలకాపరులు, క్షయరోగము, పచ్చకామెరలు, రక్తమూలవ్యాధి మరుగుపెరడులు, మరుగుదొడ్లు, మురికినీళ్లకాలువ, మురికి నారబట్ట.

**రాహు :** శనిని పోలియుండును.

**కేతు :** కుజుని పోలియుండును.



## వివిధ ఇండ్లుచే (భావములచే) కల్గు సంఘటనలు

**సౌఖ్యమాయుర్వయో జాతి రారోగ్యం లక్షనం గుణమ్ ।**
**క్లేశాకృతీ రూపవర్ణోస్తనోశ్చింత్యా విచక్షణైః॥ 19**

శ్లోకం 19 : సుఖసంతోషములు, ఆయుర్ద్దాయము, వయసు, కులము, ఆరోగ్యము, స్వభావము, ప్రవృత్తి, దుఃఖము, ఆకృతి, రంగు అనునది ఒకటవ యింటివలన తెలియును.

**ముక్తాఫలంచ మాణిక్యమ్, రత్నధాతు ధనాంబరమ్ ।**
**హయకార్యధ్వ విజాఇనం విత్తస్థానా ద్విలోకయేత్ ॥ 20**

శ్లోకం 20 : ముత్యములు, విలువైన రాళ్ళు, ఖనిజములు, ధనము, దుస్తులు, గుఱ్ఱములకు సంబంధించుపని, రోడ్లు మొదలగునవి రెండవ యిల్లు సూచించును.

**భగినీభ్రృతభృత్యానాం దాసకర్మకృతామపి ।**
**కుర్వీత వీక్షణమ్ విద్వాన్ సమ్యగ్దుశ్చి క్మవేశ్మతః॥ 21**

శ్లోకం 21 : అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు, సేవకులు, తక్కువ రకపు పనులు చేయువారలను మూడవ యిల్లు సూచించును.

**వాటికాఖలకి క్షేత్ర మహౌషధి నిధీనపి ।**
**వివరాదిప్రవేశం చ పశ్యోత్సాతాలతో బుధః॥ 22**

శ్లోకం 22 : మొక్కలునాటు భూమిలో కొంతప్రదేశము, కాయగూరలు పండించు స్థలములు, ప్రత్యేక ఔషధములు,నిధినిక్షేపములు, పగుళ్ళువీటిని నాల్గవయిల్లు సూచించును.

గర్భాపత్యవినేయానాం మంత్ర సంధాన యోరపి । విద్యాబుద్ధి ప్రబంధానాం సుతస్థానే వినిర్ణయః॥ 23

శ్లోకం 23 : గర్భము, సంతానము సంచారములు, ఉచ్చారణలు, మంత్రములు, పంచాయతి, నేర్చుకొనుట తెలివితేటలు, ప్రసంగములను అయిదవ యిల్లు సూచించును.

**చౌరభీరిపుసంగ్రామ ఖరోష్ట్ర క్రూర కర్మాణామ్ ।**
**మాతులాంతక భృత్యానాం రిపుస్థానా ద్వినిర్ణయంః॥ 24**

శ్లోకం 24 : చోరుల వలన భయము, శతృవులు, పోట్లాట, గాడిదలు, దుర్మార్గపు పనులు, మేనమామ, భయము, ఆటంకము, సేవకులను ఆరవ యిల్లు సూచించును.

**వాణిజ్యం వ్యవహారం చ వివిదంచ సమంపరైః।**
**గమాగమ కళత్రాణి పశ్యేత్ర్పాజఇ కళత్రతః॥ 25**

శ్లోకం 25 : వాణిజ్యం, వ్యాపారలావాదేవీలు, తగవులు, ప్రయాణ ములు భార్యలేక భర్త ఈ విషయములు ఏడవ యింటి నుండి గ్రహించ వలెను.

**నద్యుత్తారే ధ్వవైషయ్యే దుర్గే శాత్రవ సంకటే ।**
**నష్టే దృష్టే రణే వ్యాధౌ చిద్రే చిద్రం నిరీక్షయేత్ ॥ 26**

శ్లోకం 26 : నదులను దాటుట, మార్గమధ్యములో అనారోగ్యము, కొండలు, శతృభయము, సంపదనష్టము, చెడుపనులు, యుద్ధములు, (గొడవలు) వ్యాధులు, రహస్యపు పనులు వీనిని ఎనిమిదవ యిల్లు సూచించును.

**వాపీకూప తటాకాది ప్రసాదేవ గృహాణి చ ।**
**దీక్షాం యాత్రాం మఠం ధర్మం ధర్మాన్ని శ్చిన్త్య కీర్తయేత్ ॥ 27**

శ్లోకం 27 : చెరువులు, నూతులు, సరస్సులు, జలాశయములు, దేవతలు, ప్రార్ధనా స్థలములు, మఠములు, ప్రాయశ్చిత్తము, తీర్థయాత్రలు, ధర్మములను తొమ్మిదవ యిల్లు సూచించును.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**రాజ్యం ముద్రాం పరం పుణ్యం స్థానం తాతం ప్రయోజనమ్।**
**వృష్ట్యాది వ్యోమ వృత్తాంతం వ్యోమస్థానా నిరీక్షయేత్ ॥** 28

శ్లోకం 28 : ప్రభుత్వము, అధికారము, యోగ్యతతో కూడిన పనులు నీతి, స్థితి, తండ్రి,ముఖ్య విషయములు, వర్షపాతము, ఖగోళదృగ్విషయము లను పదవ యిల్లు సూచించును.

**గజాశ్వయాన వస్త్రాణి సస్య కాంచన కన్యకాః।**
**విద్వాన్ విద్యార్థ యోర్లాభం లక్షయే ల్లాభలగ్నతంః॥** 29

శ్లోకం 29 : ఏనుగులు, అశ్వారోహణము, దుస్తులు, ప్రధాన ఆహా రము బంగారము, కుమార్తె, సంపద లాభములను పదకొండవ యిల్లు సూచించును.

**త్యాగ బోగ వివాదేషు దానేష్టకృషి కర్మసు ।**
**వ్యవస్థానేషు సర్వేషు విద్ధి విద్వద్వ్యయం వ్యయాత్ ॥** 30

శ్లోకం 30 : పరిత్యాగము, సుఖానుభవము, తగవులు, దాతృత్వ, వ్యవసాయము, సంస్థకు చెందు ఖర్చులను పన్నెండవ యిల్లు సూచించును.

**వివరణ :** పైన తెల్పబడిన కారకత్వములు పరాశర మహర్షి ప్రణీత గ్రంధములందు సూచింపబడి గ్రహముల కారకత్వములతో ఎక్కువగా విభేదించవు. తొమ్మిదవ యిల్లు తండ్రిని సూచించును. కానీ పైన తెల్పిన 28వ శ్లోకమురీత్యా పదవ యిల్లు తండ్రిని సూచించుచున్నది. సత్యాచార్య విరచితమైన "ధృవనాడి" గ్రంధమునందు శ్రమించి వ్రాయబడిన కారకత్వ ముల పూర్తి జాబితా గమనించగలము. పాఠకులు అది చదివినచో ఉప యోగము పొందుదురు. సత్యాచార్య సూచించిన కారత్వములు ప్రశ్నా శాస్త్రమునకు వర్తిస్తాయా అన్నవిషయం అనుభవ పూర్వకంగా మాత్రమే నిర్ణయించవలసి ఉంటుంది.

MOHANPUBLICATIONS.COM

### అధ్యాయం - ౨

# భావప్రశ్న

## సాధారణమైన అంచనా

**యోయో భావః స్వామి దృష్టో యుతోవా సౌమ్యైర్వా స్యాత్తస్యతస్యాస్తి వృద్ధిః**
**పాపైరేవం తస్య భావస్య హానిర్నిర్దేష్టవ్యా పృచ్ఛతో జన్మతోవా ॥** 1

శ్లోకం1 :జాతకరీత్యాగానీ, ప్రశ్నరీత్యాగానీ ఏ ఏ భావములను శుభులుగానీ లేదా ఆయా భావాధిపతులుగానీ వీక్షించు చుండినా గానీ లేదా స్థితి చెందినా గానీ జరిగినచో అటువంటి భావములు చేతనత్వమును పొందును. పాపులు వుండినా లేదా చూచినా ఫలితములు విధ్వంసమగును.

**వివరణ :** ఇది అన్ని జ్యోతిష గ్రంధములందు వివరింపబడిన సాధారణ సూత్రము. ఈ క్రింద చేయబడిన మూడు సమ్మేళనములను ఒకటవ శ్లోకము స్పష్టము చేయుచున్నది.

1. భావాధిపతి భావమందుండినా, చూచినా భావము వృద్ధిచెందును.
2. ఒకశుభుడు భావమందుండినా, చూచినా భావము వృద్ధి చెందును.
3. పాపిచే స్థితిచెందియుండిగానీ, చూడబడినగానీ వున్నభావము వృద్ధి చెందదు.

పైనతెల్పిన శుభులు, పాపులు అని అంటే నైసర్గిక శుభులు, నైసర్గిక పాపులు అని అర్థము. లగ్నాధిపతియైన తక్షణము నైసర్గికపాపి అయినా సరే తన పాపత్వము కోల్పోవును.



**సౌమ్యే విలగ్నే యది వా స్వవర్గే శీర్షోదయే సిద్ధిముపైతికార్యమ్।**
**అతో విపర్యస్తమ సిద్ధి హేతుః కృచ్ఛేణ సంసిద్ధకరం విమిశ్రం॥** 2

శ్లోకం 2 (ప్రశ్న) : లగ్నమునందు శుభులువుండినా, స్వవర్గులు లగ్నము నందుద యించినా లేక లగ్నము శీర్షోదయరాశి అయినా ప్రశ్న ఉద్దేశింప బడిన విషయము ఫలించును. లేనిచో ఉద్దేశ్యము నెరవేరదు. పై సమ్మేళన ములు మిశ్రమముగా వున్నచో మొదట ఆటంకములు ఏర్పడి చివరకు జయము కల్గును.

**వివరణ :** పైనతెల్పిన రెండు శ్లోకములు "షట్పంచశిక" నందలివి. ఈ క్రింద తెలియజేయబడిన సమ్మేళనములలో ఒకటి వున్నచో పృచ్ఛకుని వుద్దేశ్యము నెరవేరును.

1. లగ్నము నందు శుభులు వుండుట.
2. లగ్న స్ఫుటము స్వలేక మిత్రవర్గులను కల్గియుండుట
3. లగ్నము శీర్షోదయరాశి అగుట.

లగ్నమునందు పాపులున్ననూ, లగ్నము పాపుల వర్గుల యందున్ననూ అపజయము కల్గును. శుభుల, పాపుల రెండింటి ప్రభావము కల్గినచో ప్రారంభ ఆటంకము కల్గి అంతిమ విజయం కల్గును.

మిధునము, సింహము, కన్య, తుల, వృశ్చికము, కుంభరాశులు శీర్షో దయరాశులు (శీర్షముతో ఉదయించునవి అని అర్థము) మిగిలిన రాశులను పృష్టోదయ రాశులు (లేక వెనుకభాగము నుండి ఉదయించునవి) అందురు.

## ఆశించిన ఉద్దేశ్యము నెరవేరుట

**లగ్నపతిర్యది లగ్నం కార్యాధిపతిశ్చ వీక్షతే కార్యం ।**
**లగ్నాధీశః కార్య కార్యేశః పశ్యతి విలగ్నమ్ ॥** 3
**లగ్నాధీశః కార్యేశం విలోకమేల్లగ్నవమ్ తుకార్యేశః।**
**శీతగు దృష్ణో సత్యాం పరిపూర్ణా కార్య సంసిద్ధిః॥** 4

శ్లోకం 3మరియు4 : ప్రశ్నయొక్క ఉద్దేశ్యము ఈ క్రింది సందర్భము లలో నెరవేరును. లగ్నాధిపతి లగ్నమును వీక్షించుట మరియు కారకుడు అదే కారత్వమును సూచించు ఇంటిని వీక్షించుట, లేదా లగ్నాధిపతి (కారకత్వమునకు చెందు) ఇంటిని చూచుచుండగా కారకుడు లగ్నమును వీక్షించుట, లేక లగ్నాధిపతి మరియు కారకుడు, పరస్పరము వీక్షించు కొనుట లేక కారకుడు, లగ్నాధిపతి యిద్దరినీ చంద్రుడు వీక్షించుట.

**వివరణ :** ప్రశ్నకు సంబంధించు యింటి (భావము యొక్క) అధిపతి కారకుడు అగును. ఆవిధముగా ప్రశ్న సంపదకు సంబంధించినదిఅయినచో రెండవ యింటి అధిపతి కారకుడు అగును. వివాహమునకు సంబంధించి ప్రశ్న అయినచో కారకుడు ఏడవ ఇంటి అధిపతి అగును. శ్లోకములు సులభతరముగా గ్రాహ్యముగా నుండుటచే (దీని గురించి) ఇంకా వివరణ అవసరముగా కన్పించుట లేదు. పైన తెల్పిన రెండు శ్లోకములు "భువన ప్రదీప" గ్రంధము నందు గలవు.

**కథయంతి పాదయోగం పశ్యతి సౌమ్యో నలగ్నపో లగ్నమ్ ।**
**లగ్నాధిపతం చ పశ్యతి శుభగ్రహశ్చార్ధయోగోత్ర॥** 5

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ఏకః శుభో గ్రహో యది పశ్యతి లగ్నాధిపం విలోక్యతి ।**
**పాదోన యోగమాహుస్తదా బుధాః కార్యం సంసిద్ధౌ ॥ 6**
**లగ్నపతే దశమే సతి శుభగ్రహౌ ద్వౌత్రయో్యా థవా లగ్నమ్।**
**పశ్యన్తి యది తదా నీమాహుర్యోగం త్రిభాగోనమ్ ॥ 7**
**లగ్నేశ దర్శనే సతి పశ్యంతః పూర్ణ యోగకరాః ।**
**క్రూరవేక్షణవర్జ్య శ్యంద్రః సౌమ్యాశ్చ ఖేచరా లగ్నమ్ ॥ 8**

శ్లోకం 5 నుండి 8 : ప్రశ్న ఉద్దేశ్యము పావువంతు, అర్ధవంతు, ముప్పావువంతు, పూర్తిగా ఫలించుట అనునది క్రమముగా ఈక్రిందతెలియజేసిన సందర్భములలో జరుగును. 1. లగ్నాధిపతిచేగానీ శుభులచే గానీ లగ్నము చూడబడకుండ వున్నచో 2. లగ్నాధిపతి శుభులచే వీక్షింప బడినచో 3. లగ్నము లేక లగ్నాధిపతిని కనీసము ఒక్కశుభుడు వీక్షించుట. లేక లగ్నాధిపతిగాని ఇద్దరు లేక ముగ్గురు శుభులు పదవ యింటిలో నున్నచో లేక ముగ్గురుశుభులు లగ్నమును వీక్షించినచో 4. లగ్నము లగ్నాధిపతిచే వీక్షింపబడుట లేక చంద్రుడు పాపసంబంధము లేకుండా యుండగా శుభులు లగ్నమును చూచుట.

**వివరణ :** పై నాలుగు శ్లోకముల యందు ప్రశ్నకు అనుకూలమగు కార్యసిద్ధికి సంబంధించు వివిధస్థాయిలకు చెందు సమ్మేళనములు సూచింప బడినవి.

1. (1) లగ్నమునకు లగ్నాధిపతి వీక్షణము కలుగుకుండుట 25 శాతము కార్యసిద్ధి.
(2) లగ్నమునకు శుభుని వీక్షణము లేకుండుట 25 శాతము కార్యసిద్ధి
2. లగ్నాధిపతిని శుభులు వీక్షించుట 50 శాతము కార్యసిద్ధి.
3. (1) కనీసము ఒకశుభుడు లగ్నమునుగానీ లగ్నాధిపతినిగానీ వీక్షించుట.
(2) లగ్నాధిపతిగానీ లేక ఇద్దరు ముగ్గురు శుభులు పదవ యింటి నందుండుట.
(3) ముగ్గురు శుభులు లగ్నమును వీక్షించుట. 75 శాతము కార్యసిద్ధి.
(4) అ. లగ్నాధిపతి లగ్నమును వీక్షించుట.

ఆ. చంద్రుడు పాపుల సంబంధము లేకుండా యుండగా శుభులు లగ్నమును వీక్షించుట. 100 శాతము కార్యసిద్ధి.

## పాప సంబంధ సమ్మేళనములు

**క్రూరాక్రాంతః క్రూరయుతః క్రూర దృష్టశ్చ యో గ్రహః।**
**విరస్మితాం ప్రపన్నశ్చ సోஉనిష్ట ఫలదాయకం ॥ 9**

శ్లోకం 9 : పాపులచే గ్రహయుద్ధములో పరాజిత గ్రహములు, పాపులచే కలసిగానీ, చేరబడిగానీ యున్న గ్రహములు, అస్తంగత్వము చెందిన గ్రహ ములు అనుకూలముకాని ఫలితముల నిచ్చును.

**వివరణ :** రెండు గ్రహములు ఖచ్చితమైన యుతిపొంది యున్నచో అట్టి గ్రహములు గ్రహయుద్ధములో నున్నట్లుగా పరిగణింపబడును. రవి నుండి యిరువైపులా నిర్ధేశిత దూరములో గ్రహములు వున్నచో అవి అస్తం గత్వము చెందినవిగా భావింపబడును. కుజుడు 12 భాగలు; బుధుడు 8భాగలు, గురుడు 9 భాగలు, శుక్రుడు 7 భాగలు, శని 8 భాగలు.

**అముకం గదేతి కార్య కదా భవిష్యత్యముత్ర పృచ్ఛాయామ్ ।**
**లగ్నాధిపతిః కార్యో లగ్నం కార్యాధిపః పశ్యేత్ ॥ 10**



**లగ్నస్థః కార్యేశః పశ్యతి చేల్లగ్నపం తదైవ భవేత్ ।**
**తత్కార్య యద్యన్యస్థితం తదా సత్వరం న స్యాత్ ॥ 11**
**పశ్యతి తదాచ లగ్నం ద్రక్ష్యతి చంద్ర విలగ్నపం చయదా ।**
**లగ్నే కార్యేచ యదా ద్వయోశ్చ యోగే తదా సిద్ధిః॥ 12**

శ్లోకం 10నుండి 12 : 'నేను ఎప్పుడు విజయమును పొందుదును?' అను ప్రశ్నకు ఈ విధముగా జవాబు చెప్పవలెను. 1. కారకత్వయిల్లు (భావము)ను లగ్నాధిపతి వీక్షించు చుండగా కారకుడు లగ్నమును వీక్షించు చుండినచో లేక 2. కారకుడు లగ్నము నందుండి, అచ్చటినుండి లగ్నాధిపతిని వీక్షించుట లేక 3. కారకుడు లగ్నముకాని ఇతర రాశి యందుండి అక్కడినుండి లగ్నాధిపతిని వీక్షించుట లేక 4. కారకుడు లగ్నము, లగ్నాధి పతి లేక చంద్రులను వీక్షించుట లేక 5. లగ్నమునందుగానీ సంబంధిత భావము (ఇల్లు) నందుగానీ లగ్నాధిపతి కారకుడు పరస్పర సంబంధము కల్గి యుండుట పైన తెల్పిన 2. విషయములలో ఫలితము తక్షణముగానూ 3. విషయములో ఫలితము జాప్యముగాను క్రమముగా జరుగును.

**వివరణ :** 10 నుండి 12 శ్లోకములు ముఖ్యమైనవి. ప్రశ్నయొక్క ఫలితము తక్షణము జరుగునో లేక కొంత జాప్యము తదుపరి కలుగునో జవాబు చెప్పుటకు ఈ శ్లోకములు ఉపయోగపడును. మేము ఉపయోగ పడును. మేము ఉపయోగించిన కారకత్వము, కారకుడు అనుపదములు క్రమముగా ప్రశ్నకు చెందు భావము (ఇల్లు), భావాధిపతి అని అర్ధమును సూచించును. ఆవిధంగా ఉదాహరణకు "తనకు వివాహం జరగటం ఎప్పుడు సఫలీకృతం అవుతుంది? అనే ప్రశ్నకు కారకత్వము ఏడవ యిల్లుకి వర్తిల్లుతుంది. కారకుడు ఏడవ ఇంటి అధిపతికి వర్తిల్లుతుంది. ఏడవ యింటి అధిపతి లగ్నము నందుండి లగ్నాధిపతినిగానీ వీక్షించినచో వివా హము అతి త్వరలో జరుగును. ఏడవ యింటి అధిపతి లగ్నమునందు వుండకుండా వేరొకచోటు నందుండి లగ్నాధిపతి వీక్షించినచో వివాహము కొంత జాప్యము తరువాత జరుగును.

**యది లగ్నపం న పశ్యతి కార్యోధీశో విలగ్నమథతస్య ।**
**కార్యస్యహానిరుక్తా లగ్నమృతే కిమపినో వాచ్యయ్ ॥ 13**

శ్లోకం 13 : కారకుడు లగ్నమునుగానీ లేక లగ్నాధిపతినిగానీ వీక్షించ కుండా వున్నచో ప్రశ్నయొక్క ఉద్దేశ్యము నెరవేరదు. జయము, అపజయము లకు సంబంధించు ప్రశ్నల సందర్భములో లగ్నము తప్పమరి వేరే ఏ యిల్లు ప్రముఖమైనదిగా పరిగణింపరాదు.

**వివరణ :** ఇతర తాజక సిద్ధాంత ప్రతిపాదితములకు చెందు "ప్రశ్న దీపిక" వంటి గ్రంథముల నుండి నీలకంఠుడు రాబోవు శ్లోకములను గ్రహించి పన్నెండు యిండ్లు (భావములకు) చెందు ప్రశ్నలను నిర్వహించటం జరిగింది.

## ఒకటవ యిల్లు (భావం)

**భూతం భవద్భవిష్యన్మమ కింకథయేతి జాతపృచ్ఛామయామ్ ।**
**లగ్నపతేః శశినో వా బలమన్వేష్యం బలాభావే ॥ 1**

శ్లోకం 1 : పృచ్ఛకుడు "నా యొక్క గతము, వర్తమానము, భవిష్యత్తులో ఎలా వున్నాయి ?" అన్న ప్రశ్నకు లగ్నముయొక్క, మరియు చంద్రుని యొక్క బలములను పరిశీలించాలి. ఈ రెండు కూడా బలహీనముగా వుంటే ప్రశ్న యొక్క వుద్దేశ్యము నెరవేరదు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**దృష్ట్వా నవాంశక బలం శుభదృగ్యోగం చ సర్వకాలేషు ।**

**ప్రష్టుః శుభమాదేశ్యం విపరీతం వ్యత్యయాదే ॥** 2

శ్లోకం 2 : ఎల్లప్పుడూ నవాంశ లగ్నము యొక్క బలమును పరిశీలిం చండి. అది శుభుల వీక్షనలను పొందుచున్నచో అనుకూల ఫలితములు కల్గును. పాపులవీక్షణలు అనుకూలము కాని ఫలితములను కలుగచేయును.

**లగ్నేశో మూసరిఫో యస్మాదతీత మాఖ్యేయమ్ ।**

**యేనయుతస్త స్మాద్భవదేష్యం యో యోక్ష్యతే తస్మాత్ ॥** 3

శ్లోకం 3 : లగ్నాధిపతితో మూసరిఫ, యుతి, ఇథ్యశాలనందుగల గ్రహముల వలన క్రమముగా గణితమును, వర్తమానమును, భవిష్యత్తులను చదువవచ్చును.

**యదిలగ్నే లగ్నపతిః సోమ్యయుతో వా విలోకితః సౌమ్యః ।**

**తత్రప్రష్టు వ్యాకులతా శరీర దోషా వినశ్యన్తి ॥** 4

శ్లోకం 4 : లగ్నాధిపతి లగ్నమునందున్ననూ లేక శుభులతో కలిసి యున్ననూ పృచ్ఛకుడు అనారోగ్యమునుండి, బాధనుండి విముక్తుడగును.

**పాపోయది లగ్న పతిస్తదా కలివ్యాధి ధననాశః।**

**సౌమ్యే ల నిర్వృతి బుద్ధిర్ధవ్యాప్తిః సోఖ్యమతులం చ ॥** 5

శ్లోకం 5 : లగ్నాధిపతి ప్రాప్తియైనచో తగవులు, అనారోగ్యము, ధన నష్టము వంటివి కల్గును. లగ్నాధిపతి శుభుడైనచో మానసిక సమత్వము, ధన లాభము, సుఖ సంతోషముల వంటివి కల్గును.

**వివరణ :** లగ్నాధిపతితో ఒక గ్రహము మూసరిఫః నందున్నచో ప్రశ్న గత కాలమునకు చెందినదై యుండును. లగ్నాధిపతితో ఒక గ్రహము యుతి చెంది యున్నచో ప్రశ్నవర్తమానమునకు చెందినది అగును. లగ్నాధిపతితో ఒక గ్రహము యిధశాల నందున్నచో ప్రశ్న భవిష్యత్తునకు సంబంధించి యుండును. ప్రశ్నయొక్క ప్రవృత్తి ఇత్యాదులు లగ్నాధిపతితో పైవిధముగా సమ్మేళనము చెందు గ్రహము యొక్క ప్రవృత్తినిబట్టి గ్రహించవలెను.

మూసరిఫః యిధ్యషాలు మరియు ఇతర తాజక యోగములు నా పుస్తకము "వార్షఫల్" నందు పూర్తి వివరములతో వివరింపబడినది. పాఠ కుడు దానిని చదువుట శ్రేష్ఠము.

ఉద్దేశ్యము సఫలము కావలెనంటే అప్పుడు లగ్నము, చంద్రుడు బలముగా నుండవలెను.

నవాంశ లగ్నమునకు శుభుల సంబంధము కల్గినచో అనుకూల ఫలితములు కల్గును.

లగ్నమునందు శుభులు వున్నచో లేక లగ్నాధిపతి శుభులతో కలిసి యుండినా పృచ్ఛకుని ఉద్దేశ్యములు నెరవేరును. అతనికి ఆరోగ్యము, ఆదాయము కల్గును. లగ్నముగానీ లేక లగ్నాధిపతి గానీ పాప సంబంధము కల్గియున్నచో పృచ్ఛకుడు మానసిక శాంతిని కోల్పోవును, అనారోగ్యము పాలగును. ఆర్థిక నష్టములను పొందును.



జాతక చక్రము మాదిరిగానే ప్రశ్న చక్రము నందు కూడా లగ్నము ప్రముఖ పాత్రవహిస్తుంది. మొదటి యిల్లు ఎల్లప్పుడూ పృచ్ఛకుడిని అనగా ప్రశ్నవేయు వ్యక్తిని సూచించును.

లగ్న చంద్రుల రెండింటిలో హెచ్చుబలమైన దానిని పరిగణించవలెను. ఏ భావాధిపతితోనైనా లగ్నాధిపతి అనుకూల దృష్టి కల్గియుంటే అట్టి భావము యొక్క ఫలితమును నిజంగా అభివృద్ధి పరచబడతాయి.

ఏదైనా ప్రశ్నమూలమునకు చెంది వుండునని అనగా జన్మరాశి చక్రము బట్టి మాత్రమే పరిశీలించవలెనని లేదా ప్రశ్న చక్రము ప్రాతిపదికగా పరిశీ లించవచ్చని కొంతమంది జ్యోతిష రచయితలు ఈ రెండింటి మధ్య వ్యత్యా సము నేర్పరచిరి. వినయముగల నా అభిప్రాయమురీత్యా జీవితమునకు సంబంధించిన అగ్ని అంశములకు చెందు ప్రశ్నలను ప్రశ్న చక్రముద్వారా జవాబు చెప్పవచ్చును.

| | | | |
|---|---|---|---|
| శని 13-27 | రాహు 3-7 | | |
| చంద్ర 23-4 | తే.11-12-1957 ది ఉదయం9.30 గంటలకు బెంగుళూరులో | | |
| కుజ 15-7 | | | గురు 13-38 |
| | రవి 26-16 బుధ 16-23 | లగ్నం శుక్ర 12-12 కేతు3-7 | |

పై ఉదాహరణలో లగ్నాధిపతియగు శుక్రుడు శీఘ్రగ్రహము అగుచూ (12 డిగ్రీల 12 నిమిషాలు) స్ఫుటముతో మందగ్రహమైన గురుని యొక్క భాగాల కన్నా (13 డిగ్రీల 38 నిమిషాలు) వెనకబడుతూ తక్కు వలో నుండుటచే యిధషాల యోగము కలుగ జేయు చున్నాడు. శుక్రుడు లగ్నాధిపతి అయినా కేతుసంబంధ మువలన బలహీనపడుచున్నాడు. చంద్రుడు కూడా బలహీన పడినాడు. ఈ కారణములచే పృచ్ఛకుని సమీప భవిష్యత్తు అంత అనుకూలముగా నుండక యిబ్బందులు, మానసిక వ్యధలను అధిగమించ వలసి వచ్చును.

ఒకటవ యిల్లు (లగ్నము) పృచ్ఛకుని, వాని శరీర ఆకృతిని సూచిం చును. ఈ యింటినిబట్టి మనము ఆరోగ్యము, చేతనత్వము జయములను పరిశీలించగలము. బలమైన లగ్నము,లగ్నాధిపతులు, లగ్నమునకు సంబం ధించు సంఘటనల అన్నింటియొక్క శుభఫలములను మాత్రమే ప్రతిబిం బించును. ఆరోగ్యమునకు సంబంధించిన ప్రశ్న అయినప్పుడు లగ్నాధిపతికి అస్తంగత్వము లేకుండా 6,8,12 యిండ్ల అధిపతులతో ఎవ్వనితోగాని కలయకుండా వుంటే మంచి ఆరోగ్యమును పృచ్ఛకుడు కలిగివుండుట జరుగునని మీరు చెప్పవచ్చును. చంద్రుడు, లగ్నాధిపతులు ఎంత బలముగా వుంటే ఆరోగ్యము అంత బాగుంటుంది. లగ్నమునందు పాపులు వుండరాదు. లగ్నాధిపతి మూస రిఫః యోగం పొంది యుండి, పాపితో యిధషాల యోగము కలుగజేయబోవు చున్నచో ఆరోగ్యము దెబ్బతిని పృచ్ఛకుడు స్వల్పకాలములో వ్యాధిగ్రస్తుడగును. ఆవిధంగా కాకుండా యిధషాల శుభునితో జరుగుటకాని లేక ఉచ్ఛగతుడు అవబోవుచుండుట మొదలైనవి జరిగితే పృచ్ఛకుడు ప్రశ్నసమయంలోగానీ అనారోగ్యంగా వున్నట్లుయితే త్వరలో కోలుకొనుట జరుగుతుంది. లగ్నమునందు కుజలేక శనులు వుండగా లగ్నాధిపతి ఎనిమిదవ యింటి అధిపతి తోను మరియొక పాపితోను యిషారిఫః యోగము పొందనిచో పృచ్ఛకుని ఆయుర్దాయము బెదిరింపబడుతుంది. సరియైన అభిప్రాయములు (జోస్యము) వెలిబుచ్చు టకు తగినంత నేర్పుగూడార్థ వివరణ శక్తి కావలసి వుంటుంది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# రెండవ యిల్లు (భావం)

**ధన లాభస్య ప్రశ్నే లగ్నేశనేందుకునా ధ ధననాధః।**
**కురుతే యదీత్థశాలం శుభయుతి దృష్ట్యాం భవేల్లాభః॥ 6**
**క్రూరగృహైర్ధవ స్తైర్ధూరే లాభోన్నదప్యశుభమ్ ।**
**క్రూర ముధశిలే ధనేశే ప్రష్టా మ్రియతేధవా విలగ్నేశే ॥ 7**
**ధన ధన పతీత్థశాలే మందగతిర్యాత్ భావానామ్ ।**
**తను ధన సహజా దీనాం ప్రష్టస్తద్ ద్వారతో లాభః॥ 8**

శ్లోకం6నుండి 8 : ఆర్ధిక సంబంధమైన ప్రశ్నవిషయంలో రెండవ యింటి అధిపతి చంద్రునితో గానీ లగ్నాధిపతితోగానీ యిధషాల చెందు చున్ననూ లేక శుభులతో కలసిగానీ చూడబడిగానీ వున్నచో ధనలాభమును జోస్యము చెప్పవలెను.

రెండవ యింటిలో పాపిగాని వున్నట్లయితే పృచ్ఛకుడు దూరపు భూమిచే లబ్ధిపొందును. కానీ కష్టములను ఎదుర్కొనును. రెండవ యింటి అధిపతి పాపులతో ముధషిలను పొందినచో పృచ్ఛకుని మరణము సంభ వించును.

రెండవ యింటితోగాని, రెండవ యింటి అధిపతితోగానీ లగ్నాధిపతి ఇధషాలను కలిగియున్నచో ఏ భావములో మందగ్రహము వుంటే ఆ భావము ద్వారా లబ్ధి కల్గును.

**వివరణ :** ఆరు,ఏడు శ్లోకములందు వివరింపబడిన సమ్మేళనములు అర్ధము చేసికొను టకు సులభతరమైనది. ఎనిమిదవ శ్లోకం లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతులిద్దరిలో మందగ్రహము ఏ భావములో వుంటే ఆ భావము ద్వారా లబ్ధి కలుగునని చెప్పుచున్నది.

| | | | |
|---|---|---|---|
| | గురు 9 | | |
| | | | |
| | | | శని 11 |
| లగ్నం 8 | | | |

ఈఉదాహరణలో లగ్నాధిపతియగు గురునికి రెండవ యింటి అధిపతి యగు శని తొమ్మిది నందుండు టచే తొమ్మిదవ భావం సూచించు మూలము ద్వారా లబ్ధి చేకూరును.

**లగ్నస్థం చంద్రజం చంద్రేక్రూరో వాయది పశ్యతి ।**
**ధనలాభో భవత్యాశు కింస్వనర్థోఽపి పృచ్ఛతః॥ 9**

శ్లోకం 9 : లగ్నమునందు బుధుడు వుండగా చంద్రునిచేగానీ లేదా ఒక పాపిచే గాని వీక్షింపబడినచో సంపద లబ్ధి కల్గును, కానీ కొన్ని అవాంఛిత సంఘటనలు జరుగును.

**చంద్రలగ్నధనాధీశా దృష్టా యుక్తాః పరస్పరమ్ ।**
**ధనకేంద్రత్రికోణస్థాః సద్యోలాభకరాః స్మృతాః ॥ 10**

శ్లోకం 10 : చంద్రుడు, లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతులు కలసిగానీ లేదా పరస్పర వీక్షణలుగానీ కల్గియుండగా రెండు నందుగానీ కేంద్రకోణముల యందుగానీ వున్నచోపృచ్ఛకునికివెనువెంటనే లబ్ధికలుగును.

**శుభదస్వామి షడ్వర్గేలగ్నే సోమ్యయుతేక్షితే ।**
**ప్రష్టస్తాత్కాలికీ లబ్ధిరలబ్ధిస్తు విపర్యయే ॥ 11**

శ్లోకం 11 : లగ్నాధిపతికి శుభుల షడ్వర్గులు కల్గియుండగా లగ్నము నందు శుభులువుండిగానీ లగ్నము శుభులచేచూడబడిగానీ వున్నచో పృచ్ఛకు నికి తక్షణము లాభము చేకూరును. లేనిచో వ్యతిరిక్తఫలములు కల్గును.



**చతుర్థే సప్తమే చంద్రే ఖే రవ్ లగ్నగే శుభే ।**
**ప్రష్టుః సద్యోఽర్థలాభః స్యాల్లగ్నే వా సురమంత్రిణి ॥ 12**

శ్లోకం 12 : చంద్రుడు నాలుగు నందుగానీ ఏడునందుగానీ వుండగా పది యందు రవి, లగ్నమునందు ఒక శుభుడు వున్నచో తక్షణ ధనలాభము కల్గును. లగ్నమునందు గురుడు వున్నచో కూడా యిదే విధముగా కల్గును.

**వివరణ :** పైన తెల్పిన నాలుగు శ్లోకములు "ప్రశ్నదీపిక" నందలివి. సంపద, ఆర్థికపరము, అదృష్టము, అప్పు యిచ్చిన సొమ్ము, లాభములు మొదలగు అన్ని విషయములు రెండవ యింటికి చెందును. వ్యాధులకు సంబంధించినంతవరకు రెండవ యిల్లు గొంతు (మెడ)ను సూచించును. ఒకటి రెండు యిండ్ల మధ్యగానీ గురునితోగానీ శుభదృష్టులు కలిగివుంటే లాభము, అభివృద్ధి సూచింపబడతాయి. ఆర్థికపరమైన సమస్యలకు చెందు అన్ని ప్రశ్నల విషయంలో లగ్నాధిపతి రెండవ యింటిలో వున్నట్లయితే బీదతనము వెంటనే తొలగింపబడుట మా స్వానుభవమున గమనించట మైనది. రెండవ యింటిలో గత శనిగానీ రాహువుగానీ బీదతనమును ఆర్థికపరమైన విషయములలో చిక్కులను సూచిస్తాయి. భావాధిపతి రెండవ యింటి నందుండినా లేక రెండవ యింటి అధిపతితో కలసి యుండినా లాభములు, ఆర్థికపరమైన లబ్ధి కలుగును. ఆవిదముగా ఏడవ యింటి అధిపతి రెండునందున్నచో కళత్రమూలముగా (ధన) లాభము; పదవ యింటి అధిపతి రెండునందున్నచో తన వృత్తివలన (ధన) లాభము కల్గును.

రెండవ యింటినిగానీ, రెండవ యింటి అధిపతినిగానీ బలహీనము చేయు గ్రహము ఆర్థికపరమైన దుఃఖము, చిక్కులను కల్గించుటకు మూల మగును. ఎల్లప్పుడూ భావాధిపతిని సరిగ్గా అంచనా వేయటం ద్వారా మాత్రమే భావఫలితం చెప్పటంపై ఆధారపడాలని హెచ్చరిక చేస్తున్నాము. బలవంతుడైన పాపి శుభప్రదమైన స్థితిలో వున్నట్లయితే హెచ్చు శ్రమకలిగిన అనంతరం లాభం కల్గుట సూచించును. ధనకారకుడైన గురుడు, లగ్నాధిపతి, రెండవ యింటి అధిపతి కలసి కేంద్రములందుగానీ 1–2–11లలో గానీ వున్నట్లయినా లేక వారు పరస్పరముగా యిధ్యశాల (యోగము) కల్గియుండినా తప్పకుండా ఆర్థికాభివృద్ధి కలుగుతుంది. పైన తెల్పిన అధిపతుల మధ్య 90 డిగ్రీలు లేక 180 డిగ్రీల వీక్షణము కలిగితే అప్పుడుచాలా శ్రమఅనంతరం లాభం కలుగుతుందని మనం జోస్యం చెప్పగలము.

ఇక్కడ 'నేను ఎప్పటికైనా ధనము కలిగి వుంటానా?' అనే ప్రశ్నవుంది.

లగ్నాధిపతియైన శుక్రుడు తొమ్మిదవ యింటి అధిపతిఅగు బుధునితో కలసి పదవ యింటిలో కలడు. రెండవ యింటి అధిపతి అగు కుజుడు తన యింటిలో ఏడునందు (వివాహసంబంధమైన యిల్లు కలడు. ధనకారకుడైన గురుడు లగ్నమునకుసుమారు 60 డిగ్రీల నందు, కుజునితో 120 డిగ్రీల నందు(సుమారు) కలడు.

| | | | |
|---|---|---|---|
| | కుజ 22–0 | | రవి 25–52 |
| కేతు 26–45 | తే.11–12–1957 ది ఉదయం9.30 గంటలకు బెంగుళూరులో | | బుధ(వ) 6–49 |
| చంద్ర 17–43 | | | శుక్ర0–41 రాహు 26–45 |
| శని 22–3 గురు 4–27 | | లగ్నం 12–0 | |

రెండవ యింటి అధిపతి అగు కుజుడు (సుమారు) 60డిగ్రీలలో రవి నుండి గలడు. జాతకుడు వివాహానంతరము(ధన)లాభము పొందునని, అతని ఆర్థిక పరిస్థితి గణనీయ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ముగా పెరుగుతుంది. అనీ జోస్యము చెప్పబడింది. గోచారరీత్యా కుజుడు లాభాధిపతి యగు (జన్మ) రవిని కలయు సమయము లాభము కలుగు సమయముగా జోస్యము చెప్పబడెను. జాతకుడు గణనీయమైన కట్నము పొంది, దాని ద్వారా వడ్డీ వ్యాపారము ప్రారంభించి అధిక లాభమును పొందటం జరిగింది.

## మూడవ యిల్లు (భావం)

**సహజ పతిర్యది సహజం సశృతి చేత్తద్ద్వయం శుభైదృష్టం ।**
**తద్భ్రాతరో గతరుజః స్వస్థాః క్రూరేక్షణే వామమ్ ॥** 13

శ్లోకం 13 : మూడవ యింటి అధిపతి మూడవ యింటిని చూచి నపుడుగానీ లేక మూడవ యిల్లు మరియు మూడవ యింటి అధిపతి శుభులచే చూడబడినట్లయినా పృచ్ఛకుని సోదరుని ఆరోగ్యము బాగుండి వారు సంతోషముగా నుందురు. లేనిచో వ్యతిరేక ఫలితములు కల్గును.

**వివరణ :** మూడవ ఇంటి అధిపతి మూడవ యింటిని వీక్షింపపోయినా లేక మూడవ ఇల్లు, మరియు ఇంటి అధిపతి పాపులచే బలహీనపడిన పృచ్ఛకునిసహోదరులు అనారోగ్యముపాలై సంతోషము లేనివారు అగుదురు. ఇటువంటి సమాధానము "సహోదరుల ఆరోగ్యము" నకు సంబంధించిన ప్రశ్నకు వర్తిల్లును.

**యది సహజ పతిః షష్ఠే తత్పతినా ముథశిలే ధ తన్మాంద్యమ్।**
**షష్ఠేశే సహజస్థే సహజపతౌ క్రూరితే వాఽపి ॥** 14

శ్లోకం 14 : మూడవ యింటి అధిపతి ఆరునందుండగా ముథషిల యోగము ఆరవ యింటి అధిపతితో కల్గియున్నచో; లేక ఆరవ యింటి అధిపతి మూడవ యింటి నందుండినా, లేక మూడవ యింటి అధిపతి (పాపులచే) బలహీనపడినా పృచ్ఛకుని సహోదరులు అనారోగ్యము పొందు దురు.

**సూర్యస్య రశ్మిసంస్థే భయావహం ప్రష్టురాదేశ్యమ్ ।**
**షష్ఠాష్టమ భావేశౌ యద్యావేశేత్థశాలినౌ స్యాతామ్ ॥** 15

శ్లోకం 15 : మూడవ యింటి అధిపతి అస్తంగత్వమును పొందినచో తన సహోదరుడు ప్రమాదకరమైన వ్యాధితో బాధపడును. ఆరవ యింటితో గాని లేదా ఎనిమిదవ యింటితోగానీ యిథషాల చెందు గ్రహమునకు సంబంధించిన వ్యాధి మూలకారణమైన వ్యాధి అగును.

**పీడాం తస్య ప్రవదేత్ షష్ఠా ష్టమ సంస్థితే వాఽపి ।**
**ఏవం సర్వే భావః పిత్రోస్తుర్యే సుతే సుతానాం చ ॥** 16

శ్లోకం 16 : ఆరవ యింటి నందుగానీ లేదా ఎనిమిదవ యింటి నందుగానీ గల భావాధిపతి యొక్క భావ ఫలితములు భావకారకత్వములు దురవస్థలతో బాధింపబడును.) ఈ విధముగానే ఇతర అన్ని భావములు పొందు దురవస్థలను గ్రహింపవలెను.

**వివరణ :** భావాధిపతికి ఆరు లేక ఎనిమిది ఇండ్ల అధిపతితో ఏ విధమైన సంబంధము కల్గిననూ ఆ భావము ప్రతికూల ప్రభావమునకు లోనగునని 14 నుండి 16 శ్లోకములు ప్రముఖముగా తెలియచేయుచున్నవి. ఆవిధముగా నాల్గవ యింటి అధిపతి 6,8 ఇండ్ల అధిపతితో సంబంధము కల్గి యున్నచో తల్లి బాధింపబడును. అదే అయిదవ యింటి అధిపతి అయినచో కుమారుడు బాధ పొందును. ఇదేవిధముగా మిగిలిన విషయము



లను గ్రహించవలెను. ఇక్కడ గుర్తించ వలసిన విషయం ఏమిటంటే ఆరు, ఎనిమిది యిండ్ల అధిపతులు ఒకటవ రకపు (ఆధిపత్య) పాపులు అన్న విషయం.

సోదరులకు, సోదరిలకు, తక్కువ దూరపు ప్రయాణములకు, పొరుగు వారి గురించి సంబంధించు అన్ని ప్రశ్నలను మూడవ ఇంటి నుండి ధృవ పరచుకొనవలెను.

మూడవ యింటినందు పాపులు ముఖ్యముగా కుజుడుగానీ రాహువు గానీ వున్నచో పృచ్ఛకునికి, అతని సోదరులకు మధ్య కలతలు చెలరేగును. ఆవిధముగా మూడవ భావము హెచ్చుగా బలహీనపడినచో సోదరులు పృచ్ఛకునికి గర్భ శత్రువులగుదురు. సోదరులు కనబడకపోవుట, వారుండెడు తావులకు చెందు ప్రశ్నలకు మూడవ యింటి ఆధారంగా జవాబు చెప్పవలసి వుంటుంది. ఉదాహరణకు ప్రశ్న యిల్లు వదిలి వెళ్ళిపోయిన సోదరుని గురించి అయితే మూడవ యింటి అధిపతి ఎనిమిది నందు పాప సంబంధము కల్గి వున్నచో సోదరుని బ్రతుకు ప్రమాదములో నుండును. ఇది ఒక పద్ధతి ఇంకొక నమ్మదగు విధానము ఏమిటంటే మూడవ యింటిని సోదరుని లగ్నముగా భావించి అక్కడి నుండి లెక్కించుచూ సంఘటనలను పరిశీలించవలెను. ఆవిధముగా సోదరుని వృత్తికి సంబంధించిన ప్రశ్న అయితే మూడవ యింటి అధిపతి. అక్కడి నుండి పదవ యింటి (లగ్నాదిగా 12వ యింటి) అధిపతి పరస్పరము ఏవిధముగా స్థితి చెందియున్నారో గ్రహించవలెను. వీరిద్దరి మధ్య యిథషాల యోగము కల్గినచో అతని సహోదరుని వృత్తి నిజంగా అభివృద్ధికరంగా వుండును. ఈ పద్ధతి హెచ్చుగా ఫలితముల నిచ్చును. పుకారులు మొదలగునవి సరియైనవా ? లేక తపాలా ద్వారానూ లేక యితరత్రా పంపిన సమాచారము ప్రత్యుత్తరము కలుగ చేయునా ? అయితే ఏవిధముగా ప్రత్యుత్తర ముండును ? మొదలగు విషయములను కూడా మూడవ యిల్లు ప్రాతిపదికగా జవాబు చెప్పగలము. ఒకటవ యిల్లు ఎప్పుడూ పృచ్ఛకుని సూచించును. బంధువుకు సంబం ధించు యిల్లు గుర్తించండి. (ఉదా :– కుమారుడైతే 5వ యిల్లు. తండ్రి అయితే 9వ యిల్లువలె) ఈ ఇద్దరి అధిపతుల మధ్య యిథషాల యోగము కల్గినదీ లేనిదీ గమనించండి. అధిపతులు పాపులు అగుచూ ప్రతికూల దుష్టులను కలిగివుంటే ప్రతికూలమైన జవాబు లేక సమాచారము అందుతుంది. వారు శుభులగుచూ శుభదృష్టి కలిగి వుంటే కొంత జాప్యము తదుపరి అనుకూలస్పందనకు అవకాశము వుండును. వారు శుభులగుచూ శుభదృష్టి కలిగివుంటే ఆలస్యమేమీ లేకుండా అనుకూల వార్తను ఆశించ వచ్చును.

## నాల్గవ యిల్లు (భావం)

**లగ్నంపతీంచు చతుర్థే యది ముథశిల మథవా గ్రహేశమనమ్॥** 17
**ప్రష్టుః పృథ్వీలాభదమ సౌమ్య దృగ్యోగతో నైవ ।**
**యది పృచ్ఛతి కృషకో మే క్షేత్రాల్లాభో భవేన్నోవా ॥** 18
**లగ్నం కృషికస్తుర్య భూమిర్ద్యూనంచ కృషిస్తురుర్దశమమ్ ।**
**లగ్నే క్రూరోపగతే స్యాచ్చౌరో దద్రవస్తు కృషి కర్తుః॥** 19

శ్లోకం 17 నుండి 19 : లగ్నాధిపతికి నాల్గవ యింటిలోగల చంద్రు నితో ముథశిల కల్గిననూ లేక అట్టి చంద్రుడు తన యింటి నందున్ననూ పృచ్ఛకుడు భూములను కల్గియుండుట తటస్థించును. ఈ సమ్మేలనము పాపులచే బలహీన పరచబడినచో వ్యతిరేక ఫలములు కల్గును.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఒక వ్యవసాయదారుడు "నిర్దేశిత" పొలమును జయప్రదముగా సాగు చేయుట వీలగునా లేదా అను ప్రశ్న వేసినచో సమాధానము ఈ విధముగా ఈయవలెను.

లగ్నము వ్యవసాయదారుని సూచించును. పొలమును నాల్గవ యిల్లు సూచించును. ఏడవ యిల్లు సాగుచేయుట, పదవ యిల్లు పంటను సూచించును. లగ్నమునందు పాపులు వున్నచో చోరుల వలన వ్యవసాయ దారుడు నష్టపోవును.

**వక్రాతి చార వర్జ్యే క్రూరే చోరస్య కృషిలాభః।**
**లగ్నస్థే శుభఖేటే సాఫల్యం కర్షకస్య కృషితః స్యాత్ ॥ 20**

శ్లోకం 20 :లగ్నము నందుగల పాపగ్రహము వక్రము అతిచారముల నుండి దూరముగా నున్నచో చోరుడు లబ్దిదారుడు అగును. లగ్నమునందు శుభులు వున్నచో వ్యవసాయదారుడు వ్యవసాయము వలన లబ్దిపొందును.

**తుర్యేచ్ క్రూరగతే త్యక్త్వా భూమిం ప్రయాత్యేషః।**
**ద్యూనే చ శుభోపగతే శుభం కృషే స్త్వన్యథాతువిపరీతమ్ ॥ 21**

శ్లోకం 21 : నాల్గవ యింటినందు పాపి వున్నచో రైతు పొలమును వదిలించు కొనును. ఏడవ యింటినందు శుభులు వున్నచో వ్యవసాయము జయప్రదమగును. పాపులు వున్నచో పంట ధ్వంసమగును.

**దశమే దశమవతా వాశుభయుతే దృష్టే శుభా వృక్షాః।**
**భూభాటక పృచ్ఛాయాం లగ్నం ప్రష్టాచ భాటకం ద్యూనే॥ 22**
**తస్యోత్పత్తిర్దశమే తథాऽవసానం చతుర్థే స్యాత్ ।**
**లగ్నస్య లగ్నపస్యచ శుభయోగే శుభమశోభనం వామే॥ 23**

శ్లోకం 22,23 : పదవ యింటి అధిపతి పదినందు శుభులతో కలసిగానీ, వీక్షింప బడిగానీ వున్నచో పంట (సమృద్ధిగా) బాగుగా నుండును.

భూమి కౌలుకు చెందు ప్రశ్న విషయంలో లగ్నము పృచ్ఛకుని సూచిం చును. ఏడవయిల్లు కౌలును, పదవ యిల్లు ఉత్పత్తిని, నాల్గవ యిల్లు అంతిమ లాభము యిత్యాదులను సూచించును. లగ్నమునకు, లగ్నాధిపతికి శుభుల సంబంధము కల్గినచో లాభములు కల్గును. వాటికి పాపుల సంబం ధము కల్గినచో వ్యతిరేక ఫలితములు కలుగును.

**ద్యూనే క్రూరోపగతే యస్మాదపి భాటకస్తతోऽనర్థః।**
**దశమే క్రూరోపగతే నోత్పత్తిర్బహుతరా భవేత్ప్రష్టుః॥ 24**

శ్లోకం24 : ఏడవ యింటిలో పాపుల వున్నచో కౌలుదారుడు ఎవరైనా సరే నష్ట పోవును. పదవయింటి నందు పాపులు వున్నచో పంట సమృద్ధిగా పండిననూ పృచ్ఛకుడు ఏవిధమైన లాభమును పొందజాలడు.

**క్రూరార్దితే తు తుర్యేస్యాదవసానే శుభం నాస్య ॥ 24 1/2**

శ్లోకం : 24 1/2 : నాల్గవ యింటిలో పాపులు వున్నచో అంతిమ ఫలితము అనుకూలము కానిదది అగును.

**వివరణ :** 17 నుండి 24 1/2 వరకుగల శ్లోకములలో పొలముల, దానిని పొందుట, సాగుదల మొదలగు ప్రశ్నలు నిర్వహించబడినవి. ఒక విధంగా అప్పటి సాంఘిక స్థితిగతులను ఇది ప్రతిబింబింపచేస్తున్నది. ఈనాడు కూడ ఇదేరకపు సమస్యలు మనకు తలెత్తుతున్నాయి. కనుక ఈ సమ్మేళనములు పొలముకే కాకుండా ఇతర స్థిరాస్తులకు



సంబంధించు ప్రశ్నలకు కూడా జవాబు చెప్పటానికి మనకు సహాయపడతాయి.

భూమితోపాటు నాల్గవ యిల్లు తల్లి, స్థిరాస్తి దాచబడిన వస్తువులు, పొలములు మొదలైన వాటిని నాల్గవ యిల్లు సూచించును.

ఆస్తికొనుగోలుకు సంబంధించి ప్రశ్నలకు సమాధానము చెప్పుటకు మొదటి యిల్లును పృచ్ఛకుడు లేక కొనుగోలుదారుడిగా మనం భావించ వచ్చును. ఏడవ యిల్లు అమ్మకందారుని గానూ పదవ యిల్లు ఆస్తివిలువ లేక ఖరీదుగానూ, నాల్గవ యిల్లు ఆస్తిగాను భావించవలెను.

నాల్గవ యింటిలో పాపులున్నచో కొనుగోలుదారుడు హెచ్చుగా లాభము పొందడు. పదవ యింటిలో శుభులు వున్నచో ఆస్తినుండి మంచి ఆదాయము సూచింపబడుతుంది.

ఒకచోటనుండి వేరొకచోటుకు వెళ్ళి పోవుటకు సంబంధించు ప్రశ్న నందు లగ్నము, నాలుగు ఏడు యిండ్లు క్రమముగా పృచ్ఛకుడు, ప్రస్తుతము అతని నివాసస్థానము, అతను వెళ్ళవలెననుకున్న స్థానములను సూచిం చును. పదవ యిల్లు వ్యాపారమునకు సంబంధించినదిగానూ, నాల్గవయిల్లు వ్యాపారము కొనసాగు స్థలమును సూచించునవిగా మనము గ్రహించ గలము. పదవయింటి అధిపతి ఏడవ యింటి అధిపతితో కాని ఏడవ యింటితోగానీ యధషాల యోగమును కలిగియున్నచో వ్యాపారమును మరియొక కొత్తస్థలమునకు మార్చుట శ్రేయస్కరము కాగలదు.

నాల్గవ యిల్లు వాహనములనుకూడ సూచించును. లగ్నాధిపతి, నాల్గవ యింటి అధిపతి అనుకూల దృష్టులను కలిగియుంటే కొత్తకారు (ఆధునిక వాహనము)ను కొనుక్కోవలసినదిగా పృచ్ఛకుడు సలహా ఇవ్వబడతాడు. నాల్గవ యింటి అధిపతితో కుజుడు పాపసంబంధ దృష్టిని కలిగి యుంటే కొత్త కారుకొను వుద్దేశ్యము విడువవలెను.

"నేను నిర్దేశిత ఆస్తిని కొనుగోలు చేయు టలో విజయం సాధింతునా ?" అన్నది ప్రశ్న. మీనము ఉదయించు చున్నది. లగ్నాధిపతి యగు గురుడు నాల్గవ యింటి (ఆస్తి) ఏడవ యింటి (అమ్మకందారుడు) అగు బుధునితో ఇధ్యషాలను కలిగియున్నాడు. లగ్నము లగ్నాధిపతి యగు గురునిచే వీక్షింపబడుచుండగా ఏడవ యింటినందు ఏడవ యింటి అధిపతియగు బుధుడు కలడు. పృచ్ఛకుడు విజయం పొందుటే కాకుండా వ్యవహారము సరళముగా నుండును.

| | | | |
|---|---|---|---|
| లగ్నం | | | |
| | | | |
| | | | శని |
| | గురు | | బుధ |

## అయిదవ యింటి ప్రశ్నలు

**యది పృచ్ఛస్యేతస్యాః స్త్రియో భవేన్మే ప్రజానవా ? కశ్చిత్ ॥ 25**
**లగ్నేందోస్సం సుతపతినా ముధశిల భావో ప్రసూతిః స్యాత్ ।**
**సుత భావ పతి లగ్నే లగ్న పచంద్రౌ సుతే ధవా స్యాతామ్ ॥ 26**

శ్లోకం 25,26 : "ఈ స్త్రీ వలన నాకు సంతానము కల్గునా?" అను ప్రశ్న వేయబడితే, లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ అయిదవ యింటి అధిపతితో ముధషిల కలిగియుంటే అతనికి ఆ స్త్రీ వలన సంతానము కలుగునన్నది సమాధానము అగును.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అయిదవ యింటినందు చంద్రుడు, లగ్నాధిపతి యుండగా లగ్నము నందు అయిదవ యింటి అధిపతి వున్నచో పృచ్ఛకునికి తొందరగానే ఒక బిడ్డ కలుగును.

**సత్వారితమేవ వాచ్యా సవిలంబే నక్తమోగేన ।**
**ద్విశరీరే చ విలగ్నే శుభయుతవ్నతే ద్వయపత్యయోగోఽస్తి॥ 27**

శ్లోకం 27 : (అట్టి సందర్భములో) అక్కడ నక్త యోగముకానీ వున్నచో సంతానము పుట్టుట ఆలస్యమగును. లగ్నము ద్విస్వభావరాశి యగు చుండగా అందు శుభులు వున్నచో కవల పిల్లల జననము కలుగును.

**యదిలగ్నపుత్ర పతిః పుంరాశౌ చేత్యత్తదా సుతోగర్భే ।**
**పుంరాశే పుంగ్రహకృత ముధశిల యుక్తస్తదాఽపి సుతగర్భః॥ 28**

శ్లోకం 28 : లగ్నము, అయిదవ యింటి అధిపతి పురుషరాశుల యందున్నచో అప్పుడు పురుష సంతానము జన్మించును. చంద్రుడు బేసిరాశి యందుండగా, పురుష గ్రహముతో ముధశిల యోగము కలిగి యున్నచో అప్పుడు కూడా మగ సంతానమే కల్గును.

**అథవా విధుర వరాహ్ణే సేర్యత్రృష్టే తదా స్త్రీ స్యాత్ ।**
**హోరాస్వామీ పురుషః పుంరాశౌ చేత్తథా పి సుతగర్భః॥ 29**

శ్లోకం 29 : లేక మిట్ట మధ్యాహ్నము అనంతరము రవి వెనుక వైపు చంద్రుడు వుండగా ప్రశ్న వేయబడినచో అప్పుడు సంతానము స్త్రీ సంతానము అగును. హోరయొక్క అధిపతి పురుష గ్రహము అగుచూ పురుష రాశి నందున్నచో ఒక కుమారుడు కలుగును.

**వివరణ :** కృష్ణపక్షము (లేక బహుళపక్షము) నందు ఏడవ తిథి తర్వాత రవి వెనుక వైపు చంద్రుడుండును.

**చంద్రదయుక్తేక్షితే గర్భేభ సౌమ్యయుక్తేక్షితేఽపి।**
**ఉచ్చస్థేఽ భ్యుదితే తత్ర పుణ్యాపత్యం ప్రజాయతే ॥ 30**

శ్లోకం 30 : చంద్రుడు లేక బుధుడు అయిదు నందుండిననూ లేక అయిదవ యింటి అధిపతితో కలసిగానీ వీక్షిస్తుగానీ, వుండినా లేక అయిదవ యింటి అధిపతి ఉచ్ఛలో నుండినా, పృచ్ఛకునికి చట్టబద్ధమైన సంతానము కల్గును.

**ఏషా గర్భవతీ కిల నవ ప్రమాణం ప్రమాతి గర్భోఽయమ్ ।**
**ప్రశ్నే లగ్నప శశినోః సుతస్థయో ర్గర్భ వత్యేవ ॥ 31**

శ్లోకం 31 : "ఈ స్త్రీ గర్భము ధరించియున్నదా ?" అను ప్రశ్నకు సమాధానముగా లగ్నాధిపతి చంద్రుడు కలిసి అయిదవ ఇంటిలో వున్నచో ఆమె గర్భవతి అని జోస్యము చెప్పవలెను.

**యద్యే తయోర్ముథ శిలంకేంద్రేసుతపీన గర్భిణీ తదపి ।**
**ఆపోక్లి మేత్థశాలా దనీక్షణాల్లగ్న పుత్రయోర్నైనమ్ ॥ 32**

శ్లోకం 32 : చంద్రుడుగానీ లేక లగ్నాధిపతిగానీ ఆ పోక్లీయములో నుండగా లగ్నముతోగానీ లేక అయిదవ యింటితోగానీ యిధషాల లేక ముధశిల యోగము కల్గియుండి అయిదవ యింటి అధిపతిచే చూడబడినచో అప్పుడు ఆ స్త్రీ గర్భము ధరించలేదని చెప్పవచ్చును.

**చరలగ్నే క్రూరేంద్వోర్ముథశి లభావే వినశ్యతి హి గర్భః।**
**లగ్నవ శశినోస్తత్పతిస్థ వక్రి ముధశిలేఽ పి తథా ॥ 33**



శ్లోకం 33 : లగ్నము చరరాశి అగుచూ ఒకపాపి అందు ముధశిలను క్షీణచంద్రునితో కల్గియుండగా, లేక లగ్నము చరరాశి అగుచుండగా లగ్నాధి పతి గాని లేక చంద్రుడుగానీ అందువుండి ఒక వక్రగ్రహముతో ఇథషాలను కల్గియున్నచో అప్పుడు ఆ స్త్రీకి గర్భస్రావము కల్గును.

**జీవిత మరణ ప్రశ్నే బాలానా మన్యతే శుభైర్ధృ ఋష్టే ।**
**కేంద్రస్థే సితపక్షే శభ యుక్తేస్త్యే విధౌ జీవేత్ ॥ 34**

శ్లోకం 34 : గర్భములోనున్న శిశువు జీవించునా లేక మరణించునా? అను ప్రశ్నకు సమాధానము ఈవిధముగా నీయవలెను. పన్నెండవ యింటి అధిపతి కేంద్రములోనుండి శుభులచే చూడబడిగానీ కలసిగానీ యున్నచో శిశువు జీవించును. లేక ప్రశ్న శుక్లపక్షములో (వృద్ధిచంద్రుడు) చంద్రుడు పన్నెండునందు శుభులతో కలిసియున్నచో గర్భములో వున్న శిశువు జీవించును.

**క్రూరశ్చే దన్యపతిర్దగ్ధ శ్చాపోక్లియేఽ యుక్తః।**
**క్రూరస్తు జాతమాత్రో మ్రియతే బాలోఽథవా థవాగర్భే ॥ 35**

శ్లోకం 35 : పన్నెండవ యింటి అధిపతి ఒక పాపి అగుచూ అస్తం గత్వము చెందినా, లేక ఆపోక్లీయములో నుండి శుభలతో కలసిగానీ చూడబడిగానీ యుండనిచో శిశువు జననము తర్వాత గానీ లేదా గర్భము నందేగాని మరణించును.

**వివరణ :** పైన చెప్పిన ఐదవ యింటికి చెందిన శ్లోకములలో మగపిల్ల వాడు కల్గునా లేక ఆడపిల్ల జన్మించినా, గర్భస్రావము జరుగునా? గర్భము నందే శిశువు మరణించునా లేక జన్మించిన వెంటనే మరణించునా మొద లగు ప్రశ్నలకు సమాధానము జోస్యము చెప్పుటకు సమ్మేళనములు విశదీకరింప బడినవి.

మా అనుభవంలో గమనించినది అయిదవ యింటి అధిపతి లగ్న మందు కానీ లేక లగ్నాధిపతి అయిదవ యింటినందుగానీ పాప సంబం ధము (బలహీన) లేకుండినచో సంతానము కల్గుట జోస్యము చెప్పగలము. అయిదవ యిల్లు రాహువు లేక కుజుడులచే బలహీనపడితే అది గొడ్రాలి తనమునకు సూచన. బీజస్ఫుటము లేక క్షేత్రస్ఫుటములను గణన చేయుట ద్వారా కూడా ప్రశ్న సంబంధించు వ్యక్తి పురుషుడా లేక స్త్రీనా అన్నది గ్రహించుట కూడా మంచిది. లగ్నమునందు కుజుడు లేక అయిదవ యిల్లు శని లేక రాహువులతో ఇథషాల కల్గినచో కష్టతరమైన ప్రసవము కల్గును.

**ప్రసవజ్ఞాన ప్రశ్నే భుంక్తా లగ్నాంశకాన్ పరిత్యజ్య ।**
**భోగ్యాద్విచిన్త్య శేషానను మిత్యేవం వదేద్ది వసాన్ ॥ 36**

శ్లోకం 36 : ప్రసవ సమయమునకు సంబంధించిన ప్రశ్న విషయంలో లగ్నములో గతించిన నవాంశలు గర్భముయొక్క కాలము (ఎన్ని నెలల గర్భము అను విషయము) సూచించును. శేషించిన నవాంశలు మరియు నవాంశలగ్నము నందు శేషించిన భాగలు ప్రసవము జరుగుటకు క్రమ ముగా ఎన్నిమాసముల ఎన్ని దినములు పట్టునో సూచించును.

**వివరణ :** ప్రసవ సమయమును జోస్యము చెప్పుట కష్టతరమైన సమస్య. దీనికి ఏవిధమైన ఖచ్చితమైన పద్ధతులు యింతవరకు కల్పింపబడ లేదు. అయితే బృహజ్జాతకము వంటి ప్రామాణిక గ్రంథముల యందిచ్చిన పద్ధతుల ననుసరించి కొంతమంది జ్యోతిష్కులు గర్భము ధరించు సమ యము ప్రాతిపదికగా ప్రసవ సమయము చెప్పగలుగుచున్నారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రశ్న సమయమునకు సింహలగ్నము 25 డిగ్రీల 30 నిమిషాలలో ఉదయిస్తున్నదది భావిస్తే ఎనిమిదవ నవాంశ ఉదయిస్తున్నదనీ, ఎనిమిదవ నవాంశలో 2 డిగ్రీల 10 నిమిషాలు గతించినదని అర్థం. (ఒక్కొక్క 3 డిగ్రీల 20 నిమిషాల చొప్పున) 7 నవాంశలకు 23 డిగ్రీల 20 నిమిషాలు కాగా మిగిలినది 2 డిగ్రీల 10 నిమిషాలు అగుచున్నది.

తాజక పద్ధతి ద్వారా ఆ స్త్రీ ఎనిమిదవ మాసపు గర్భము కలిగినది. ఆమెకు ప్రసవము సుమారుగా ఇంకా రెండు మాసముల వ్యవధిలో జరుగును.

3 డిగ్రీల 20 నిమిషాలు కల్గిన ప్రతి నవాంశ 30 దినములకు సరి కావున, 2 డిగ్రీల 10 నిమిషాలు (ఎనిమిదవ నవాంశలో మిగిలిన భాగము) అంటే 12 దినములకు సమానము. దీని అర్థము ఆమె ప్రశ్న సమయము నుండి 1 మాసము 12 దినముల తర్వాత ప్రసవించునని అర్థము.

ఈ పుస్తకమునకు పరిచయ రూపంగా హెచ్చు వివరణతో నేను ప్రశ్న సమయంలో సమయ నిర్ధారణ అంశమును నిర్వహించాను. అయితే ఈ శ్లోకము నందు యివ్వబడిన భావము వాస్తవంగా వర్తిలుతున్నట్లుగా కన్పించుట లేదు. హెచ్చు సందర్భాల్లో కూడా యిది వర్తిల్లటంలేదు.

**మాస జ్ఞానస్య పృచ్ఛాయం గర్భిణ్యాం భృగు నందనః॥** 37
**లగ్నాత్స్యాద్యావతి స్థానే మాసానాఖ్యాతి తావతః॥**
**సుతేత్సం ఖ్యా తదా వాచ్యా యదా ధర్మాత్పరం గతః॥** 38

శ్లోకం 37,38 : లగ్నము నుండి శుక్రుడు వున్నస్థితి వరకు గల రాశులన్ని మాసములలో ఆస్త్రీ ప్రసవించును. శుక్రుడు 10,11,12 యిండ్లలోగాని వున్నచో అప్పుడు అయిదవ ఇంటినుండి శుక్రుడు వున్నంత వరకు గల రాశుల సంఖ్య ఆమె ప్రసవించబోవు మాసముల సంఖ్యను సూచించును. ఈ అభిప్రాయము "భువనప్రదీప" గ్రంథములో నున్నది.

**లగ్నాంతర్దిన రాశిర్దివా గ్రహో లగ్న పశ్చ దినరాశౌ ।**
**తద్దివసే జన్మవాచ్యం విపరీతే వ్యత్యయ శ్శేషామ్ ॥** 39

శ్లోకం39 :లగ్నము శీర్షోదయరాశి (డైయుర్నల్) అగుచున్ననూ, లేక ప్రశ్న పగటి పూట వేయబడిననూ, లేక లగ్నాధిపతి ద్విస్వభావ రాశి నందున్ననూ, శిశువు పగటి పూట జన్మించును. (ఆ విధమైన సమ్మేళన ములు) లేనిచో శిశువు రాత్రిపూట జన్మించును.

**వివరణ :** మేషం, వృషభం, కర్కాటక, ధనుస్సు, మకరములు పృష్ఠో దయరాశులు (నాక్టర్నల్ రాశులు) గాను, మిధునము, సింహము, కన్య, తుల, వృశ్చికము, కుంభరాశులు శీర్షోదయ రాశులు (డైయుర్నల్‌రాశులు) గానూ పరగణింపబడుచున్నవి.

పైనతెల్పిన "లేనిచో" అనుదానికి అర్థము వ్యతిరేకమైన సమ్మేళనములు అని అర్థము. లగ్నము నాక్టర్నల్ రాశి (పృష్ఠోదయరాశి) అగుచున్ననూ, లేక ప్రశ్నను రాత్రి సమయము నందు వేసిననూ, లేక లగ్నాధిపతి శీర్షోదయ రాశి నందున్ననూ వ్యతిరేక సమ్మేళనములు అగును.

**అధరాత్రి లగ్న మహ్నో తధిపతి శ్చేత్తు తస్య రాశిపతేః॥**
**బలమూహ్యం దినహోరా పుంరాశి స్త్రీగృహే ష్యేవమ్ ॥** 40

శ్లోకం 40 : పృష్ఠోదయరాశి ఉదయించుచుండగా ప్రశ్న పగటి సమయములో వేయబడినచో ఫలితమును లగ్నాధిపతి, లగ్నాధిపతి వున్న రాశ్యాధిపతి, దినహోర మొదలగు వాని నాధారముగా జోస్యము చెప్పవలెను.



**వివరణ :** పృష్ఠోదయరాశి ఉదయించు చుండగా ప్రశ్న పగటిపూట వేయబడినదను కుందాము. లగ్నాధిపతి చంద్రుడు (రాత్రిపూట బలవం తుడు) వృషభరాశి (పృష్ఠోదయరాశి -రాత్రిపూట బలమైనది) శుక్రుడు కూడా రాత్రి బలరాశినందు గలడు. కాలహోర యొక్క అధిపతిని కూడా గుర్తించ వలెను. ఈ గ్రహముల యొక్క తారతమ్యబలములనుబట్టి జననము రాత్రి పూట జరిగినదీ, పగటిపూట జరిగినదీ నిర్ణయించవలెను.

ఇంతకు పూర్వము వేరొకచోట చెప్పనట్లే విద్యార్థి విశ్లేషించుటలో తగు అనుభవమును పొందునంతవరకు నిశ్చయమైన తీర్పును యిచ్చుట శ్రేయస్కరము కానేరదు.

**అస్మిన్వర్షే ఉ పత్యం భవితా విలగ్న పంచమా ధీశౌ ।**
**భజతో తదీత్థశాలం తత్రైవా బ్దే భవతి నూనమ్ ॥** 41
**యది వా మిథోగ్రహగతౌ స్యాతామే తౌచ సంతతిస్తదపి ।**
**వాచ్యా తస్మిన్వర్షే శుభయోగ దన్యథా నపునః॥** 42
**సూతాప్రూత యువతి జ్ఞానే సుతపో ఉ థ షష్ఠపః సూర్యాత్ ।**
**నిర్వత్యోదయ మాయాత్తతః ప్రసూతే చ నారీయమ్ ॥** 43
**అథ జీవ సౌమ్య శుక్రా ఆకాశే ఉదయినస్తథా ష్యేవమ్ ॥**

శ్లోకం 41 నుండి 43 1/2 వరకు : "నాకు ఈ సంవత్సరం బిడ్డ జన్మిస్తుందా ?" అనే ప్రశ్న వేయబడితే లగ్నాధిపతికి అయిదవ యింటి అధిపతికి మధ్య యిధషాల లేక ఇధ్యషాల యోగము కల్గితే సంతానము కల్గుట ఫలితము చెప్పవలెను.

లగ్నాధిపతి అయిదవ యింటి నందుండగా అయిదవ యింటి అధిపతి లగ్నము నందుండి శుభుల వీక్షణము కల్గినచో సంతానము కల్గునని జోస్యము చెప్పవలెను. లేనిచో సంతానము కలుగదు.

అయిదవ యింటి అధిపతిగానీ లేక ఆరవయింటి అధిపతిగా అస్తం గత్వము చెందకుండా వున్నచో, లేదా గురుడు, బుధుడు లేక శుక్రుడు లగ్నమందు ఉదయించిననూ, సంతానము కల్గును.

**వివరణ :** పైన తెల్పిన మూడన్నర శ్లోకములకు వివరణ అవసరం లేదు. 41వ శ్లోకము ప్రకారము లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతి ఇధషాల యందు ప్రవేశించు సంవత్సరమునందు సంతానము కల్గును. ఇంకా సులభరీతిగా అయితే లగ్నాధిపతి, పంచమాధిపతులు యిద్దరు ఎప్పుడు పరస్పరము 120 డిగ్రీలు లేక 60 డిగ్రీల దృష్టి పరిధిలోకి వస్తారో ఆ సంవత్సరమునందు సంతానము కల్గుట జోస్యము చెప్పవలెను.

| | | | |
|---|---|---|---|
| గురు 25 | | | |
| | తే.17-10-1963 | | |
| | | | |
| | లగ్నం 20 కుజ2 | | రవి 28 |

ప్రక్కన యిచ్చిన ప్రశ్న చక్రము నందు అయిదవ ఇంటి అధిపతియగు గురుడు మీనరాశినందు 25 భాగలలో అయిదవ యింటి నందు గలడు. ప్రశ్నవేసిన తేదీ 17-10-1963. ఇది నెలలు నిండిన గర్భటు దాహరణ. గోచార రీత్యా కుజుడు సరిగా 120 భాగల కోణ పరిధిలోకి నవంబరు 17వ తేదికి రావటం జరిగింది. నిజానికి ప్రసవం 18-11-1963 నాడు జరిగింది. ప్రసవ సమయం సమీపంలో నుండగా ప్రశ్నగానీ వేయబడితే పైన తెల్పిన సంఘటన జరుగు పద్ధతి అంటే లగ్నాధిపతి, అయిదవ యింటి అధిపతుల ఇధషాల కల్గుట సంతృప్తికరంగా వర్తిల్లుతుంది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరొక పద్ధతి కూడా వుంది. దాని ప్రకారం అయిదవ యింటి అధిపతి అయిదవ భావ మధ్యమందుండి ఎన్నిరాశులు తొలగింపబడతాడో రాశి ఒక్కొక్కటికి ఒకమాసము చొప్పున అన్ని మాసములలో ప్రసవం జరుగు తుంది. వాస్తవంలో ఈ పద్ధతి ఎంతగా వర్తిల్లుతుందో నిరూపిత మవ్వాల్సి వుంది.

## ఆరవ యింటి ప్రశ్నలు

**రోగా దయ ముత్థాస్యతి నవేతి లగ్నం భిషక్ ద్యూనమ్ ॥** 44
**వ్యాధిర్దశమం రోగీ హిబుకం భేషజమిహా హురాచార్యాః॥**
**క్రూరార్దితే విలగ్నే వైద్యాన్న గుణస్తదౌషధా ద్రోగః** 45

శ్లోకం 44,45 : వ్యాధి గురించి, అది నయమవుతుందా లేదా అను దానికి సంబంధించు ప్రశ్నకు సమాధాన మిచ్చుటకు లగ్నమును వైద్యుని గాను, ఏడవ యిల్లు వ్యాధిగానూ, పదవ యిల్లు రోగిగాను, నాల్గవ యిల్లు ఔషధముగా గానీ చికిత్సగా గాని భావించవలెను. లగ్నము నందు పాపులు వుండినా లేదా లగ్నమును పాపులు వీక్షించినా వైద్యుడు వ్యాధిని నయము చేయ జాలడు.

**వృద్ధి ముపయాతి దశమే క్రూరైర్నిజ బుద్ధిత్యోపచ గుణః।**
**అస్తే చ క్రూరయుక్తే మాంద్యాన్మాద్యం తదౌష ధాన్యథా॥** 46

శ్లోకం 46 : దానికి బదులు వ్యాధి ఉధృత మగును. పదవ యింటి నందు పాపులు వున్నచో పృచ్ఛకుని యొక్క స్వంత పొరపాటు చేత చికిత్స పనిచేయదు. పాపులు ఏడవ యింటినందుగాని, నాల్గవ యింటినందు గాని వున్నచో ఒక చిక్కు మరియొక చిక్కుకు దారితీయును.

**సౌమ్యోపగతై రేతై రోగతే రోగిణో భవతి ।**
**లగ్నేశం ద్వోః సౌమ్యైర్థ శాలతో రోగనాశనం వాచ్యమ్॥** 47

శ్లోకం 47 : ఆ స్థలములలో శుభులు వున్నచో రోగి స్వస్థత చెందుటకు దోహదము చేయును. లగ్నాధిపతి మరియు చంద్రుడు ఇథశాలను కల్గి శుభులతో వున్నచో వ్యాధి నిర్మూలమగును.

**వక్రేతు తత్ర ఖేటే భూయోపి గదః సమాపయాతి ।**
**భూమిస్థే లగ్నస్థే ద్యూనస్థే శశి ముథశిలే భవేన్మృత్యుః॥** 48

శ్లోకం 48 : గ్రహములు (పైనచెప్పిన ఇండ్లఅధిపతులు) వక్రించి యున్నచో వ్యాధి తిరిగి కన్పించును. లేక పునఃప్రకోపము చెందును. ఆ విధముగా వక్రించిన గ్రహములు (1,4,7,10ల యందు) చంద్రునితో ఇథశాల కల్గియున్నచో రోగి మరణించును.

**వివరణ :** 45 నుండి 48 శ్లోకముల ప్రకారము లగ్నము, ఏడవ యిల్లు, పదవ యిల్లు, నాల్గవ యిల్లు క్రమముగా వైద్యుడు, వ్యాధి, రోగి, చికిత్సలను సూచించును.

లగ్నమునందు పాపులుండుట వ్యాధి తగ్గుటను సూచించదు. పదవ యింటి యందు పాపులున్నచో సరికాని ఆహారము తినుట మొదలగు రోగియొక్క స్వంత తప్పుల వలన చికిత్సమంచి చేయదు. నాలుగు, ఏడు యిండ్ల యందు పాపుల సంబంధము కేంద్రీకృత మైనచో అప్పుడు చిక్కులు ఏర్పడును. శుభులురోగి స్వస్థత చెందుటకు సమకరింతురు. కాని అవివక్రించి యున్నచో వ్యాధి కొంతతగ్గుదల సూచనలు కన్పించిన తదుపరి పునః ప్రకోపము చెందును. అట్టిపాపులు చంద్రునతో ఇథశాల కల్గినచో ఫలితముగా మరణము కల్గును.



ఏడవ యింటికి వ్యాధి నిర్దేశింపబడినది. కాని విధేయత కల్గిన మా అనుభవము ప్రకారము ఆరవ యిల్లు వ్యాధిని సూచించునదిగా గుర్తించ వలెను. లగ్నము, లగ్నాధిపతి, లగ్నము నందలి గ్రహములు, ఆరవయిల్లు, ఆరవయింటి అధిపతి, ఆరవ యింటినందు గల గ్రహములు, ఈ రెండు (లగ్నము, ఆరు) జతల విషయములచే ఏర్పడు యోగములను ఆధారముగా చేసుకొని ఫలనిర్ణయము చేయవలెను. సంబంధిత భాజకములు అనగా లగ్నాధిపతి లేక ఆరవ యింటి అధిపతి చరరాశిలోనున్నచో రోగి త్వరగా స్వస్థత పొందును. స్థిరరాశి ఐనచో దీర్ఘవ్యాధిఅగును. ద్విస్వభావరాశి అయినచోవ్యాధి మధ్యస్థముగా నుండును.

లగ్నాధిపతి ఆరవ యింటి నందు, ఆరవ యింటి అధిపతి లగ్నము నందు వున్నచో రోగి అతి హెచ్చుగా బాధపడును. చాలాకాలము కూడా బాధపడును. ఆరవ యింటి అధిపతి, ఎనిమిదవ ఇంటి అధిపతులిద్దరూ లగ్నము నందున్నచో మరణము సంభవిం చును. ఆరవ యింటి, ఎనిమిదవ యింటి అధిపతులు పరివర్తనము చెందినచో తొందరగా కోల్కొనుట జరు గును. మా స్వీయ పఠనముల ఆధారముగా ఇవి గమనించటమైనది. అందువలన వాటిని పూర్తి సాధికారకమైనవిగా పాఠకుడు గ్రహించ నవసరములేదు.

**లగ్నస్థే రంధ్రపతౌ లగ్నవ శశినో వినాశేవా ।**
**లగ్నాధిపే చ సూర్యే తన్మరణం రోగిణో సప్తేశ ముథశిలవిదాయా॥** 49
**సప్తేశే షష్ఠస్థే తన్మరణం రోగిణో వాచ్యమ్ ।**
**రంధ్రేశేన వినష్టే నాస్తమితే నాపి కేంద్రస్థే ॥** 50
**లగ్నేశ చ ముథశిలే మృత్యుః స్యాద్రోగ పృచ్ఛాయామ్ ।**
**అథవా తయోశ్చ కేంద్రే ముథశిలతః క్రూరపీడితే మరణమ్॥** 51

శ్లోకం 49 నుండి 51 : ఈ క్రింది సమ్మేళనల యందు రోగి మరణించును. 1. ఎనిమిదవ యింటిఅధిపతి లగ్నము నందుండుట 2. లగ్నాధిపతిగానీ, ఎనిమిదవ యింటి అధిపతిగానీ చంద్రుని నుండి ఎనిమిదవ యింటిలో నుండుట 3. రవిలగ్నాధిపతి అగుచుండగా ఆరవ యింటిలోనున్న ఏడవయింటి అధిపతితో చంద్రుడు ఇథశాలను కల్గియుండుట 4. అస్తంగత్వముచెందిగానీ, వక్రించి యున్నగానీ గ్రహముతో కేంద్ర ములోగల లగ్నాధిపతికి గానీ లేదా ఎనిమిదవ ఇంటి అధిపతికిగానీ ఇథషాల కల్గియుం డుట 5. లగ్నాధిపతికి ఎనిమిదవ యింటి అధిపతికి ఇథషాల కల్గుచుండగా వారిరువురకూ పాప సంబంధము గల కేంద్రముల యుందుండుట.

**వివరణ :** పైనతెల్పిన మూడవ సమ్మేళనము ప్రశ్నలగ్నము సింహ రాశి ఉదయించు చున్న సమయము అయినపుడు మాత్రమే వర్తిల్లును.

నాల్గవ సమ్మేలనము ప్రకారము ఎనిమిదవ యింటి అధిపతి లేక లగ్నాధిపతి కేంద్రములో నుండగా వక్రించి లేక అస్తంగత్వము చెందిన గ్రహముతో ఇథషాలను కల్గియుండవలెను.

**సూర్య ద్వాదశ భాగం ప్రవిష్టే లగ్నేశ్వర్యైవ ప్యేవమ్ ।**
**లగ్నేచరే చ రోగో క్షణే స్యాదరుక్ సరుక్ చాపి ॥** 52

శ్లోకం 52 : లగ్నాధిపతి రవియొక్క ద్వాదశాంశ యందున్నచో రోగి మరణించును. లగ్నముచరరాశి యందున్నచో రోగి కోలుకొనునట్లు కన్పించునుగానీ పునః ప్రకోపించును.

**వివరణ :** వ్యాధి కొంతకాలము అదుపులోనికివచ్చి తిరిగి ఉధృతమగు టకు లగ్నము చరరాశి యందుండగా లగ్నాధిపతి రవి యొక్క ద్వాదశాంశ యందుండవలెను.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**ద్విశరీరే పరరోగః స్థిరే గద స్వవ రోగత్వమ్ ।**
**శశినో వక్ర ముధశిలే స్థిర రోగో మంద ముధశిలే పూర్వమ్॥ 53**

శ్లోకం53 :లగ్నము ద్విస్వభావ రాశికి చెందినదైనచో అనుమానించిన వ్యాధికాకుండా మరియొక వ్యాధిఅగును. లగ్నము స్థిరరాశికి చెందినదైతే అనుమానించిన రోగమే కల్గియుండును. వక్రించిన గ్రహముతో చంద్రుడు ముధషిల యోగమును కల్గియున్నచో అది దీర్ఘ వ్యాధిని సూచించును.

**వివరణ :** రోగి అనుమానించిన వ్యాధితోనే బాధపడుచున్నాడా లేదా అనువిషయమును, వ్యాధి దీర్ఘవ్యాధి అవునాకాదా అనువిషయములను నిర్ణయించుటకు ఈ శ్లోకము దోహదకారి అగును.

అనుమానించిన వ్యాధి కాకుండా మరియొక వ్యాధి అగుటకు ఉదయి స్తున్న రాశి ద్విస్వభావరాశి అవవలెను. లగ్నము స్థిరరాశికి చెందినదైతే మొదట నిర్ధారణ చేసిన వ్యాధియే కల్గియున్నవ్యాధి అగును. చంద్రుడు ఒకవక్రించిన గ్రహముతో ఇధషాల కల్గినచో అది దీర్ఘ వ్యాధి అగును.

**మూత్ర నిరోధాద్రోగోత్పత్తి ర్జేయా కృత ప్రశ్నే ।**
**అథ పృచ్ఛాయాః పూర్వేసప్తాహాని చ విలోక్య చత్వారి॥ 54**
**యది తేషు శశి కవీ శుభయుత దృష్టౌతదా శస్తమ్ ।**
**మందోఽయమధ నవేతి ప్రశ్నే లగ్నేశ్వరరోఽథ చంద్రవా ॥ 55**
**షష్ఠేశ ముధశిలో స్యాదస్తమితో వా తదా మందః॥ 55 1/2**

శ్లోకం 54-55 1/2 : చంద్రుని ముధశిల ఒకమందగ్రహముతో జరిగినచో మూత్ర మార్గము అడ్డుపడుటచే ఉద్భవించిన వ్యాధి అగును. ప్రశ్నకునాలుగు లేక ఏడు దినముల ముందు రవిచంద్రులు శుభుల ప్రభావమునకు గురిఅయినచో రోగి కోలుకొనును. లగ్నాధిపతిగాని లేక చంద్రుడుగాని అస్తంగత్వము చెందినా లేక ఆరవ యింటి అధిపతితో ఇధషాల కల్గియుండినా వ్యాధి కొనసాగును.

**వివరణ :** మిగిలిన అన్ని గ్రహముల కంటె చంద్రుడు అతిశీఘ్ర గ్రహము. కావున 54వ శ్లోకమందలి మందగ్రహము అనునది శనిని మాత్రమే సూచించును. అయితే కొంతమంది వ్యాఖ్యాతలు అట్టిగ్రహము కుజ,గురు,శనిలలో ఏదేనిఅవవచ్చునని భావించారు.

మూత్ర బంధనకు చెందు అనేక సందర్భాల యందు, ప్రోస్టేటు గ్రంధి వ్యాధుల సందర్భాలలోనూ శనిగ్రహము యొక్క హస్తము అవగతం అవు తుంది. కాబట్టి "చంద్రునికి ఇధషాల శనితో కల్గుట" ఆరవ యింటి ప్రమేయము వ్యాధి మూలం మూత్రబంధనం అనటం హేతుబద్ధం అవు తుంది.

54వ శ్లోకం అందలి రెండవభాగం : ప్రశ్న తేదికి నాల్గవ లేక ఏడవ ముందు దినము రవి చంద్రులకు శుభ దృష్టులు అనునది పూర్తిగా అవగతం అగుటలేదు. కానీ నాకు అనిపిస్తున్నది ప్రశ్న తేదీకి గల ముందు సమయంలో గల గ్రహాల కొన్ని నిర్దేశిత దృష్టులు అనారోగ్యం కలిగించటం కానీ ఉదృతం చెయ్యటం కాని కల్గి వుంటాయి. జ్యోతిష విద్యార్థులందరూ ఈ సిద్ధాంతంపై ప్రముఖంగా దృష్టి సారించవలసి వుంది.

నా అనుభవం ఆధారంగా నేను కొన్ని సాధారణ కనుగొనుట విషయమై చెప్పటానికి యిష్టపడుతున్నాను. అనారోగ్యము, వ్యాధి మొదలగు వాటికి సంబంధించిన అన్ని ప్రశ్నలు



ముఖ్యంగా ఆరవయింటి ద్వారా తెలియచేయ బడతాయి. అయితే కొంతవరకు ఎనిమిదవ యిల్లు కూడా పరిగణింపబడ వలసి వుంటుంది.

45వ శ్లోకము పదవ యిల్లు రోగిని సూచించునని చెబుతున్నది. లగ్నము, దాని అధిపతి, చంద్రుడు వీటిని బలహీనపరచు గ్రహాలు (తాజక సూత్రముల ప్రకారము బలహీనపరుచుట) రోగిని సూచించు ప్రముఖమైన విగా నేను భావిస్తున్నాను. (రోగమునకు) గురి చేయబడిన శరీర అంగము 1. లగ్నాధిపతి ఉన్నరాశి సూచించు శరీర అంగము, లేక 2. చంద్రుడు వున్న రాశి సూచించు శరీర అంగము లేక 3. పదవయింటి అధిపతి వున్న రాశి సూచించు శరీర అంగము కాని అవుతుంది.

ఆరవయింటిలోగల శుభులు త్వరితగతిని కోలుకొనుట సూచిం చును. ఆరవ యిల్లుగానీ దాని అధిపతిగానీ 8/12 ఇండ్లతోగానీ వాటి అధిపతులతోగానీ ఏవిధమైన యోగమును కల్గియుండినా చిక్కైన వ్యాధిగా గుర్తించవలసి వుంది.

లగ్నము బలముగా వుంటే వ్యాధి తాత్కాలికమైనది. లగ్నాధిపతికి, అష్టమాధిపతికి మధ్యగల ప్రతికూలమైన దృష్టులు మరణమును సూచిస్తాయి. దీర్ఘకాలపు వ్యాధులకు సంబంధించిన చాలా సందర్భాలలో లగ్నాధిపతి ఆరవయింటినందు, ఆరవ యింటి అధిపతి లగ్నమునందు వుండుట గుర్తింపబడినది. లగ్నాధిపతి ఆరవ యింటి అధిపతితో రాబోవు (భవిష్య) యిధషాల కల్గివుంటే వ్యాధి యిధషాల యోగము తొలగింపబడు సమయము వరకు పీడించును. లగ్నాధిపతి, ఆరవయింటి అధిపతి పరస్పర వీక్షణములు కల్గియుండినా లేక కల్గియుండినా లేక కలసివున్నా వ్యాధి నయము చేయబడదు. లగ్నాధిపతి కుజునితో కలసి ఎనిమిదవ యింటిలో వుండినా లేక లగ్నాధిపతి ఎనిమిదవ యింటి అధిపతుల మధ్య పరస్పర వీక్షనముతో కుజుడు "గైరకంబూల" (దీనినే గౌరి కంబాల అని కూడా అంటారు) యోగము కల్గి వుంటే వ్యాధి మరణముతో అంతము కావచ్చును.

రోగికి తన ఆరోగ్యము ఎంత ఇబ్బంది కరముగా నున్నదో తెలుసును కావున అతని ఆరోగ్యము తీవ్రమైనదా కాదా అను విషయంలోను, అతను ఎప్పుడు కోలుకుంటాడు అను విషయమును తెలియజేయుట అతనికి సేవ చెయ్యటమే అవుతుంది.

వివిధ యిళ్ళు వివిధ అంగములను, అక్కడ కలగబోవు వ్యాధులను సూచిస్తాయి. వివరములకై మా పుస్తకము "హిందూ ప్రిడిక్టివ్ ఎస్ట్రాలజీ" నందలి "మెడికల్ ఎస్ట్రాలజీ" అను అధ్యాయమును అన్వయము చేసుకొన వచ్చును. తక్షణ అన్వయింపు కొరకు ఇండ్లు, కారకత్వములకు సంబంధించు వివరములు ఈ దిగువ నీయబడినవి.

1వయిల్లు తల, మెదడు, నరముల కేంద్రములు; రెండవ యిల్లు, ముఖము, గొంతు, మెడ, అన్నవాహిక; మూడవ యిల్లు భుజములు, మోచేతులు, వక్షస్థలము, ఊపిరితిత్తులు, నరములు; నాల్గవ యిల్లు-వక్షములు, ఉదరము, అయిదవ యిల్లు; వెనుకభాగము, గుండె, కాలేయము, రక్తము, ఆరవయిల్లు, ప్రేగులు, నడము (కటిప్రదేశము), అంత్రములు, కాలేయము; ఏడవ యిల్లు మూత్రపిండములు; ఎనిమిదవ యిల్లు గుదము; మర్మాంగములు, వెన్నుపూస, విసర్జకావయవములు, మూత్రాశయము; తొమ్మిదవ యిల్లు ధమనులు, సిరలు కల రక్తప్రసరన విభాగము, తొడలు, పిఱ్ఱలు, పదవ యిల్లు; మోకాళ్ళు, ఎముకలు, కండరములు; పదకొండవ యిల్లు, చీలమండలము, ఊపిరి; పన్నెండవ యిల్లు, పాదములు, శోష వాహిక, కళ్ళు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శరీర అవయవముల విభాగములో వివిధ రచయితల మధ్య కొంచము తేడాలు గలవు. ఉదాహరణకు మేము కండ్లకు రెండవ యిల్లు పన్నెండవ ఇళ్ళకు కేటాయించినాము.

ప్రసిద్ధి చెందిన ప్రాచీన గ్రంథము క్రిష్ణీయము రీత్యా ఆరవ యిల్లు మరియు ఎనిమిదవ యిండ్ల యందు పాపులువున్నా లేక పాపులు వాటిని వీక్షించినా రోగి తన రోగము నుండి విముక్తుడు కాజాలడు. పాపులు శుభులు కూడా ఈ ఇండ్లకు సంబంధము కలిగియుంటే కోలుకొనుట మందకోడిగానూ, ఆలస్యముగానూ జరుగును. లగ్నాధిపతి కోణము నందుండగా తొమ్మిదవ యింటిని శుభుడు వీక్షించినచో చికిత్స అనంత రమురోగి కోలుకొనును. తొమ్మిదవ ఇంటినందు పాపి వున్నచో కోలుకొనుట జరుగదు. ఆరు, ఎనిమిది ఇండ్లలో శుభులు వుండినా లేక ఆ యిండ్లను శుభులు చూచినా పృచ్ఛకునికి వ్యాధి ఉండదు.

| | | | |
|---|---|---|---|
| | | శుక్ర 23 | బుధ 16 |
| | తే.21-7-1961 ఉదయం 8-23 ని॥లకు I.S.T. బెంగుళూరులో | | రవి 6 |
| గురు10 శని4-30 | | | లగ్నం10 కుజ21 |
| | | చంద్ర 8 | |

"రోగి కోలుకొనునా ?" అన్నది ప్రశ్న. లగ్నాధిపతి పన్నెండవ యింటిలో వ్యాధిని సూచించు ఆరవ యింటి అధిపతి మారకుడైన ఏడవ యింటి అధిపతియగు శనితోనూ మరియు మరణము సూచించు ఎనిమిదవ యింటి అధిపతియగు గురునితోను, "ఈసరఫ యోగము" (దీనినే హేసరాఫ లేక మూసరిఫః" యోగము అని కూడా అంటారు.) ఈ పాపత్వము ఆరవ యింటి నందు కల్గినది. కాలేయము తీవ్రముగా గురిచేయ బడినది. రోగి మూత్రమార్గము బంధింపబడి నది. అతడు (రోగి) బ్రతకజాలడు అని జోస్యము చెప్పబడినది. రోగికి శస్త్ర చికిత్స జరిగినది. ఆ తక్షణమే అతను మరణించుట జరిగింది.

## యజమాని - ఉద్యోగుల సంబంధములు

**ఈశాఽన్యో మమ భవితా నవేతి లగ్నేశ్వయది కేంద్రే ॥ 56**
**నో భవతి ముధశిలం షష్టాంత్య పతిభ్యాం తదానాన్యః॥**
**వక్రీ వా న్యేన సమం లగ్నపతిః సహజ నవ మనంస్థేన॥ 57**
**కురుతే యదీత్థాశాలం తద్యానాఽథో భవేత్రృష్టుః॥**
**లగ్న పతౌ కేంద్రస్థే రిపు దృష్ట్యా కూర వీక్షతే పుణ్యే ॥ 58**
**రవిరశ్మిగతేఽథ భవేద్యావ జ్జీవం చ నాన్యపతిః॥ 58 1/2**

శ్లోకం 56 నుండి 58 1/2 : "నేను యింకొక యజమానికి సేవ చేయుదునా ?" అన్న ప్రశ్న ఈ విధముగా సమాధానము కల్గి వుంటుంది. లగ్నాధిపతి కేంద్రము నందుండగా ఆరు పన్నెండు అధిపతులతో ముధషిల లేకుండా యున్నచో ఉద్యోగ మార్పు వుండదు. లగ్నాధిపతి వక్రించి యుండగా మూడవ యింటి నందుగానీ, తొమ్మిదవ యింటి నందుగానీవున్న గ్రహముతో ఇథషాలను కల్గి వున్నచో పృచ్ఛకుడు కొత్త యజమాని వద్దకు మారును. లగ్నాధిపతి ఒక కేంద్రము నందుండగా పాపిచే ప్రతికూలముగా వీక్షింపబడి యుండి పుణ్యసాహం అస్తంగత్వము చెందియున్నచో పృచ్ఛకుని జీవితాంతము వరకును యజమాని మార్పు వుండబోదు.



**వివరణ :** పై శ్లోకముల యందు యజమాని మార్పుదల గురించి జోస్యము చెప్పుటకు సమ్మేళనములు ఈయబడినవి. యజమానిసేవకుడు సంబంధములు ఈఆధునిక కాలము నకు బాగుగా వర్తిల్లవు. ఎందుకంటే యిప్పుడు సేవకుడు తన హక్కులు స్థిరముగా చెప్పి నిరంకుశ విధానములుగా అమలు పరుచగల్గుతున్నాడు. "ఉద్యోగమార్పు వుండునా?" వంటి ప్రశ్నను పైన తెల్పిన శ్లోకముల ప్రాతిపదికగా జవాబు చెప్పవచ్చును.

ఈ క్రింది తెలియచేయబడిన సమ్మేళనముల వలన వ్యక్తి తన ఉద్యోగ మార్పుపొం దుట. అనగా కొత్త యజమాని లేక సంస్థ యందు ఉద్యోగమును పొందుట కల్గియుండును.
1.లగ్నాధిపతి 1,4,7,10 యిండ్ల యందుండగా 6/12 అధిపతులతో ఇథషాలను కల్గి యుండవలెను.

2. లగ్నాధిపతి 1,4,7,10 యిండ్ల యందుండగా ప్రతికూలముగా పాపిచే వీక్షింపబడి (90 డిగ్రీలు లేక 180 డిగ్రీల దూరములో నుండుట) యుండగా పుణ్యసాహము అస్తంగత్వము చెందుట.

లగ్నాధిపతి వక్రించి యుండి 3/9 అధిపతితో ఇథషాల కల్గివున్నచో ఉద్యోగము నందు మార్పు జోస్యము చెప్పవచ్చును.

తాజక రచయితల (అభిప్రాయము) ప్రకారము మూడు, తొమ్మిది ఇండ్లు మార్పును అంటే వుద్యోగములో మార్పు, స్థలమార్పు మొదలగు మార్పులను సూచించును.

**అయమీశో భద్రోయే పృచ్ఛాయాం లగ్నపస్య కంబూలే ॥ 59**
**స్వామీ స ఏవ భవ్యో ద్యూనేశ చ శుభో న్యేశః॥**
**గృహ భూమి స్థానా నాం లగ్నపశ్నే పురోక్త ఏవ విధిః ।**
**సమగ్విచార్య వాచ్యం శుభమశుభం పృచ్ఛతః స్వధియా॥ 601/2**

శ్లోకం 59 నుండి 60 1/2 : "ప్రస్తుత యజమాని క్రింద నాస్వప్రయోజనమునకు భద్రత కల్గునా?" అనుప్రశ్నకు ఈవిధముగా సమాధానము వుండును. లగ్నాధిపతికి చంద్రునితో కంబూల యోగము కల్గినచో అప్పుడు పృచ్ఛకుడు తన స్వప్రయోజనములను ప్రస్తుత యజమాని దగ్గర భద్రతతో కల్గియుండడును. ఏడవయింటి అధిపతికి, చంద్రునికి మధ్య కంబూలయోగము కల్గినచో కొత్తయజమానిని సేవించుట శ్రేయస్కర మగును. ఇదేవిధానములో భూములకు,ఇండ్లకు,బాడుగులకు మొదలైనవాటికిసంబంధించు ప్రశ్నలకు అనుకూల, ప్రతికూల పరిస్థితులను అంచనా వేసుకుంటూ సమాధానము చెప్పవలెను.

**భృత్య చతుష్పాద లాభ ప్రశ్నే లగ్నేశ శీత గూషష్ఠే ।**
**షష్ఠేశ ముధశితౌవా లగ్నే షష్ఠేశ్వరోఽథతల్లాభః॥ 61**

శ్లోకం61: "సేవకులనుగానీ గోవులను గానీ వ్యక్తి కల్గియుండునా" వంటి ప్రశ్నలకు సమాధానము ఈ విధముగా వుండును. లగ్నాధిపతి మరియు చంద్రుడు ఆరవ యింటిలో వుండినా, లేక లగ్నాధిపతి ఆరవ యింటి అధిపతి ఇథషాలను కల్గియుండినా లేక ఆరవ ఇంటి అధిపతి లగ్నము నందుండినా పృచ్ఛకుడు సేవకులను, గోవులను కల్గియుండును.

## ఏడవ ఇంటి ప్రశ్నలు

**స్త్రీలాభస్య ప్రశ్నే స్మరాధిపే లగ్నపేన శశినా వా ॥ 62**
**కృత ముధశిలే యువత్యా అయాచితౌయా భవేల్లాభః॥**
**యది లగ్నేపో విధుర్వాద్యూనే తద్యాచితాం స్త్రియం లభతే॥ 63**

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్లోకం 62, 63 : వివాహమునకు సంబంధించి ప్రశ్న విషయంలో ఏడవ యింటి అధిపతి లగ్నాధిపతితోగానీ లేక చంద్రునితో గానీ ఇథశాలను కల్గియున్నచో పృచ్ఛకుడు తాను వెదకకుండానే వధువును పొందును. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ ఏడవ ఇంటిలో వున్నచో ప్రయత్నము చేసిన అనంతరము వధువు లభించును.

**లగ్నేశాన్మూసరిఫే చద్య స్తప ముథశిలే స్వయంలాభః।**
**యేన సమంతు మథుశిలస్తత్ర వినష్టే చ పాపయుత దృష్టే॥ 64**
**నికటీ భూయ తదా కిల వినశ్యతి స్త్రీగతం కార్యమ్ ।**
**పాపోఽత్ర రంధ్రనాథే స్త్రీజాతే రేవ విఘటతే కార్యమ్ ॥ 65**
**సహజపతౌ భ్రాతృభ్య స్తుర్యేశో పితృత ఏవ నాన్యేభ్యః।**
**సౌమ్య కృతయుతి దృగ్భ్యాం పూర్వోక్త స్థానతః శుభంవాచ్యమ్॥66**

శ్లోకం 64,65 : లగ్నాధిపతి చంద్రునితో మూసరిఫః కల్గియుండినా లేక ఏడవ యింటి అధిపతితో ఇథశాలను కల్గియుండినా ఎట్టిప్రయత్నము లేకనే పృచ్ఛకుడు వధువును పొందును. ఇథశాలకల్గిన గ్రహము అస్తంగత్వము చెందినా లేక పాప సంబంధముచే బలహీనపడినా పృచ్ఛకుడు వధువును పొందుటలో కృతార్థుడు కాజాలడు. ఎనిమిదవ యింటి అధిపతి పాపి అయితే వధువును పొందుట అనుద్యేయము నెరవేరదు. 3 లేక 4యింట్ల అధిపతి పాపిఅయితే అట్టి అపజయము (వధువును పొందలేక పోవుట) క్రమముగా అన్నదమ్ముల వలన, తండ్రివలన కల్గును. చక్రము నందు అట్టి సమ్మేళనములు శుభుల వలన కల్గితే క్రమముగా పైన చెప్పిన వారి వల్లనే ధ్యేయం నెరవేరుతుంది.

**వివరణ :** పైన చెప్పిన అయిదు శ్లోకములలో పృచ్ఛకుడు వధువును పొందుటలో కల్గు జయాపజయములు పొందు పరచబడియున్నవి.

లగ్నాధిపతిగాని చంద్రుడుగాని ఏడవ యింటి అధిపతితో ఇథషాలను కలిగియున్నా, లేక లగ్నాధిపతి చంద్రునితో మూసరిఫః కలిగియున్నా పృచ్ఛ కుడు తన ప్రయత్నమేమి యును లేకుండగనే వధువును పొందగలడు.

లగ్నాధిపతిగానీ చంద్రుడుగానీ చంద్రుడుగానీ ఏడవ యింటి నందున్నచో వధువును పొందుటకు అతను చేయు ప్రయత్నములు ఫలిం చును. లగ్నాధిపతి ఏడ వయింటి అధిపతితో ఇథషాల కల్గియుండగా ఏడవయింటి అధిపతి అస్తంగత్వ చెందిగానీ లేక పాపులతో కూడి యుండినా పృచ్ఛకునకు అపజయము ఎదురగును. ఎనిమిదవ యింటి అధిపతి పాపి అయినా కూడా ఇదే విధముగా అపజయము కల్గును. అట్టి అపజయము మూడవ ఇంటి అధిపతి పాపి అయినచో అన్నదమ్ముల వలన నాల్గవయింటి అధిపతి పాపి అయినచో తండ్రి వలన కల్గును. అదే అధిపతి పాపి కాకుండా శుభుడైనచో పృచ్ఛకుడు వధువును గుర్తించుటలో సఫలీకృతుడగును.

మూసరిఫ, ఇథషాల మొదలగు యోగములు నా పుస్తకము "వార్న వల్" నందు సంపూర్ణముగా వివరించబడినవి. ఈ పుస్తకము చివరి అధ్యా యములో కూడా సంక్షిప్తముగా వివరించబడినవి. 66వ శ్లోకమురీత్యా నాల్గవ యిల్లు తండ్రిని సూచిస్తున్నది. కానీ మా అభిప్రాయం ప్రకారము తొమ్మిదవ యిల్లు (తండ్రికి) పరిగణింపవలసి వుంది.

**ప్రీతి స్థాన ప్రశ్నే స్మరపతి లగ్నేశ ముథశిలే స్నేహః।**
**ఝకటక దృశా ఝకటకః శశి కంబూలే తుసా పిశుభా॥ 67**



శ్లోకం 67 : ప్రేమ వ్యవహారములకు సంబంధించు ప్రశ్న విషయంలో లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతితో ముథశిలను కల్గివుంటే స్నేహము మరియు ప్రేమ కలుగునని చెప్పవలెను. ఈ యిద్దరు అధిపతులు పరస్పర ప్రతికూల దృష్టులు కలిగివుంటే దంపతులు ఎప్పుడూ తగవులాడు కొను చుందురు. పైన తెల్పిన ఏ ఒక్క అధిపతి అయినా చంద్రునితో కంబూల యోగము కల్గివున్నచో వధువు సత్ప్రవర్తనము కలది అగును.

**యది మందో లగ్నేశః కేంద్రే చ స్యాత్తదా బలీ పృష్టా ।**
**అస్తేశ్వరే చ మందే కేంద్రే ప్రతివాది నోఽస్తి బలమ్ ॥ 68**

శ్లోకం 68 : శని కేంద్రములో నుండగా లగ్నాధిపతిగానీ లేక ఏడవ యింటి అధిపతిగానీ అయినచో పృచ్ఛకుడు గానీ లేక వధువుగానీ పై చెయ్యి కల్గియుండును.

**ఉభయో రేక స్థిత యోర్జాతవ్యాఝకటంక తయోః ప్రీతిః।**
**సూర్యే న శుభం విబలే నరస్య శుక్రే స్త్రియో ద్వయోర్ద్వితయౌ॥ 69**

శ్లోకం 69 : రెండు గ్రహములూ ఒకేరాశిలో వున్నచో దంపతులు తగవులాడుకున్నా సర్దుకుపోవుదురని భావించవలెను. రవిగానీ లేక శుక్రుడు గానీ లేక రవి శుక్రులు ఇద్దరూ గానీ బలహీనులైనచో వధువుగానీ లేక వరుడు గాని లేక దంపతులిద్దరకూగానీ సంతోషం వుండదు.

**వివరణ :** 67 నుండి 69 వరకు గల శ్లోకములలో ఈయబడిన సమ్మేళనములు విరోధమునకు, కలసివుండుటకు, స్నేహమునకు మొదలగు వాటికి సంబంధించు ప్రశ్నలకు సమాధాన మిచ్చుటకు బాగుగా ఉప యోగింపవచ్చును. వాదిని, ఫిర్యాది లేక పృచ్ఛకుడిని లగ్నము సూచించు చుండగా ఏడవ యిల్లు ప్రతివాదిని లేక భాగస్వామిని లేక విరోధిని సూచించును.

67వ శ్లోకము పరస్పర శతృత్వమును సరిపుచ్చుటగానీ లేక కొనసాగిం చుట గానీ జోస్యము చెప్పుటకు వినియోగించ వచ్చును. 68వ శ్లోకము వాది ప్రతివాదులలో ఎవరిది పై చేయి అగునో జోస్యము చెప్పుటకు ఉపయోగింపవచ్చును.

పృచ్ఛకుడు ఒక వాజ్యము గెలువ వలెనన్నచో ఏడవ యింటి అధిపతి తన యింటిలో బలహీనముగా నుండవలెను. మరియు లగ్నాధిపతి శుభప్రద మైన స్థితిని పొంది బలము కల్గియుండవలెను.

**మమ గృహిణీ రుష్టాపురేష్యతి నోవాఽథ భూమధ్యః స్థరవౌ ।**
**భూపరిగతే చ శక్రే నైతి పునర్వక్రితే ఖ్యేతి ॥ 70**
**సూర్యాన్నిర్గత శుక్రే వక్రేఽపి సయేతి చాన్యథారుష్టా ।**
**క్షీణేందౌ బహుదివసైః పూర్ణవిధౌ చదత్రముపైతి ॥ 71**

శ్లోకం 70–71 : "కోపముగానున్న నా భార్య యింటికి తిరిగి వచ్చునా?" అను ప్రశ్న వేయబడితే సమాధానము ఈవిధముగా నుండ వలెను. రవి 1–2–3ల యందుండగా శుక్రుడు 5,6,7,లలో నున్నచో ఆమె తిరిగిరాదు అని చెప్పవలెను. శుక్రుడు వక్రించి యున్ననూ, లేక అస్తంగత్వము చెందిననూ భార్య తిరిగి వచ్చును. శుక్రుడు యుండక పోయిననూ, లేక అస్తంగత్వము చెందక పోయిననూ భార్య తిరిగిరాదు. చంద్రుడు క్షీనదశలో నున్న ఆమె కొంత ఆలస్యముగా వచ్చును. వృద్ధి చంద్రుడైనచో ఆమె త్వరగా వచ్చును.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**వివరణ :** దంపతులు కలహమాడగా భార్య భర్తను విడిచి వెళ్ళిపోవును. భర్త (పృచ్ఛకుడు) ఆమె తిరిగి వచ్చునో లేదో తెలుసుకోగోరును. రవి నాల్గవ యింటికన్నా ముందు యిండ్లలో నుండగా శుక్రుడు 5-6-7 యిండ్లలో నుండుట, లేక శుక్రుడు వక్రించినా లేక అస్తంగత్వము చెందినా ఆమె తిరిగి వచ్చును. చంద్రుడు క్షీణించుచున్నచో కొంతకాలము తర్వాత తిరిగివచ్చును. లేదా చంద్రుడు వృద్ధి చంద్రుడైనచో ఆమె త్వరగా తిరిగి వచ్చును.

నా అనుభవంలో గమనించిన ఈ క్రింది విషయాలు పాఠకులకు మార్గదర్శక మగుటకొరకు ఇస్తున్నాను. ప్రశ్న వేసినది భర్త అయిన లేక భార్య అయినా 1వ యిల్లు పృచ్ఛకుని (ప్రశ్నవేసిన వారిని), ఏడవ యిల్లు భాగస్వామిని సూచించును. లగ్నాధిపతి ఏడవయింటి అధిపతులు పరస్ప రము అనుకూల దృష్టులు కల్గివుండినా, పెండ్లి చేసుకుని ప్రశ్న సమయము నకు విడివిడిగా బ్రతుకుతున్న దంపతులు తిరిగి కలసి జీవిస్తారని మనం సులభంగా జోస్యం చెప్పవచ్చును. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతి ఇద్దరూ వక్రించి యున్నచో పునంః కలయిక సూచించవు. దానికి బదులు ఒక గ్రహము వక్రించి యున్నచో అట్టి గ్రహము సూచించువ్యక్తి పునః కలయికకు నిరాకరించును. అయితే గ్రహముల మధ్య అనుకూలమైనదృష్టి వున్నట్లయితే వారిద్దరూ దగ్గరగా వస్తారు.

MOHANPUBLICATIONS.COM

పైన తెల్పిన సమ్మేళనములతో "విడాకులు"కు సంబంధించు ప్రశ్నలకు కూడా సమాధానము చెప్పవచ్చును. లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతుల మధ్య సానుకూలము కాని చెడు దృష్టివుండి వారు రాహు లేక కుజులుచే బాధింపబడినచో అది జరగబోవు విడాకులను సూచించును. ఆ రెండు గ్రహములు పరస్పరము వ్యతిరిక్త దృష్టి కల్గివున్నా గురుడు లేక శుక్రునితో కలసివుంటే విడిపోవాలనుకున్నకోరిక మరల రాజీపడుటను కోరికగా మారుతుంది. లగ్నాధిపతి కుజునిచే గానీ రాహువుచే గానీ బాధింపబడితే పృచ్ఛకుడు విడాకులు కోరుకొనును. అదే సప్తమాధిపతి (పాపులచే) బాధింప బడితే జీవిత భాగస్వామి విడాకులకై ప్రయత్నించును. లగ్నాధిపతి వక్రించి యుండినా గురు శుక్రులలో ఎవరిచేనైన వీక్షింపబడితే చట్టబద్ధమైన చర్యలు నడుస్తున్నా దంపతులు విడాకుల అభిప్రాయము విరమించు కుంటారు.

**ఏషా కుమారికా కిల నిర్దోషా కిన్నవేతి పృచ్ఛాయామ్ ।**
**లగ్నే స్థిరే స్థిరరేక్ష లగ్న ప శశినోశ్చ నిర్దోషా ॥ 72**

శ్లోకం 72 : "వధువు తన శీలము స్వచ్ఛత కలిగివుందా?"అను ప్రశ్న వేయబడితే లగ్నము స్థిరరాశి అగుచూ లగ్నాధిపతి, చంద్రుడులో ఇరువురు కూడా స్థిరరాశులందే వున్నచో ఆమె శీలము స్వచ్ఛమైనదని చెప్పవలెను.

**చరరాశిగతై రేతైరియం కుమార్యపిచ జాతదోషాస్యాత్ ।**
**ద్విశరీరస్థే చంద్రే చరలగ్నే స్వల్పదోషాస్యాత్ ॥ 73**

శ్లోకం 73 : లగ్నము, లగ్నాధిపతి, చంద్రుడు చరరాశులందున్నచో అట్టి స్త్రీ శీలము స్వచ్ఛమైనది కానేరదు. చంద్రుడు ద్విస్వభావ రాశిలో నుండగా లగ్నము చరరాశిలో నున్నచో అట్టి స్త్రీ శీలము అనుమానస్పదము అగును.

**వివరణ :** ఒకస్త్రీయొక్క శీలము స్వచ్ఛమైనదా? కాదా? వంటిప్రశ్నలకు సమాధానము ఇచ్చు సందర్భములలో గొప్ప జాగ్రత్త తీసుకోవలసి వుంది. ముఖ్యంగా భారతదేశంలో సహవాస స్వేచ్ఛ, బుద్ధిగల కొందరు స్త్రీల అరుపులు తప్పించి మిగిలిన అన్ని విషయముల



కంటే అమ్మాయి కన్యాత్వమే అత్యంత ప్రధానమైనదిగా భావింపబడుతున్నది. నిబిడీకృతమై యున్న అన్ని జ్యోతిష విషయాలయొక్క అసంపూర్ణ పరిగణనపై తరచు ఆధారపడు అతి చిన్న జ్యోతిషపరమైన సూచన అయినాసరే అమ్మాయి యొక్క, ఆమె కుటుంబము యొక్క భవిష్యత్తు మీద అతి తీవ్రమైన ప్రభా వాన్ని తరుచు కలిగి వుంటుంది. ఉదయిస్తున్నరాశి, లగ్నాధిపతి వున్నరాశి, చంద్రుడు వున్న రాశులు యొక్క చర స్థిర, ద్విస్వభావత అను విషయంపై మాత్రం ఆధారపడిన పైన తెల్పిన రెండు సమ్మేళనములు మాత్రమే సరియైన తీర్పు ఇవ్వటానికి ప్రత్యేకమైన వివరాలు కానేరవు.

నేను నిర్వహించిన చాలా ప్రశ్నలలో కుజశుక్రులు ఏడవ యింటితో గానీ లేక లగ్నాధిపతితోగాని పాపదృష్టితో నుండుట గమనించితిమి. కుజు నికి బదులు శుక్రునితో రాహువు కలసినచో వధువు చెడుపనికి ప్రేరేపించ బడి వుండేదదికానీ ఆమె అపవిత్రత చెంది వుండేదికాదు. ఏది ఏమైనా స్త్రీయొక్క శీలమునకు సంబంధించినంతవరకు స్పష్టమైన జోస్యం చెప్పటం అంత వాంఛనీయంకాదు. గురుదృష్టి అన్నివేళలా అపవిత్రను (చెడును) పొగొట్టుతుంది.

**శశిభౌమా వేకరేక్ష స్థిరవర్గే తత్పరేణ గుప్తమియమ్ ।**
**రమితా శని చంద్ర మసోర్లగ్న గయోః ప్రకటముప భుక్తా॥ 74**

శ్లోకం 74 : చంద్ర, కుజులు చరలేక ద్వి స్వభావ రాశిలో నున్నచో అమ్మాయి రహస్యంగా వ్యభిచరించియుండును. చంద్ర శనిలు లగ్నము నందున్నచో ఆమె వ్యభిచారము సర్వులకు తెలిసినది అగును.

**యది భౌమ శనీ కేంద్రే విధు దృష్టో వృశ్చికేఽ థ శుక్రం స్యాత్ ।**
**తద్ద్రేక్కాణ్యేఽథ తదా నిర్భ్రాంతం జాతదోషై షా ॥ 75**

శ్లోకం 75 : కుజ శనులు కేంద్రము నందుండగా చంద్రునిచే వీక్షింప బడుచుండి చంద్రునియొక్క ద్రేక్కాణములో శుక్రుడు వుండినచో అమ్మాయి వ్యభిచార నేరస్థురాలు అవుతుంది.

**వివరణ :** ఈ శ్లోకములు ఏవిధమైన వివరణ అవసరములేని సులభ రీతిలో గలవు. 72,73 శ్లోకములకు చెందు వివరణలో మేము చెప్పిన విధంగా వధువు యొక్కగానీ వరునియొక్కగానీ శీలము గురించి స్పష్టమైన తీర్పుయివ్వరాదు. పాశ్చాత్యదేశాలలో పెండ్లికి ముందు శీలానికి అనుసంధించు పవిత్రత త్వరగా కనుమరుగవుతున్నప్పుడు వధువుగానీ లేక వరుడైనా సరే పెద్దగా తొందరపడుట లేదు (పట్టించుకోవటంలేదు) కానీ పాశ్చాత్య దేశాలలో కూడా ఇంకా కొన్ని కుటుంబాలు అలాంటి విషయాలలో సాంప్రదాయ బద్ధమైన ఆలోచనలను ఇంకా అనుసరిస్తూ కన్యాత్వము గల వధువులకే ప్రాధాన్యత యిస్తున్నాయి.

**ఏషాకిల ప్రసూతా సితే ఘటేఙ్ఞేహరై చనో సుతా ।**
**అనయో రవి వృష గతయోః సూతా నారీ పరిఙ్ఞేయా॥ 76**

శ్లోకం 76 : శుక్రుడు కుంభమునందు, బుధుడు సింహమునందు వున్నచో ఆ స్త్రీ యింకా ప్రసవించి వుండదు. బుధ శుక్రులు వృశ్చికము నందు మరియు వృషభము నందు వున్నచో ప్రసవము జరిగిపోయి వుండును.

**వివరణ :** బుధుడు మరియు శుక్రుడు ఒకరికి ఒకరు ఏడవ యింటిలో (180 డిగ్రీల సుమారు దూరంలో) పై సమ్మేళనలకు వుండవలసి వచ్చును. ఇది అసాధ్యమైనది. అందువలన పైన చెప్పిన నాలుగు రాశులలో బుధ, శుక్రులిద్దరూ కలసి వుండుటను

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పరిగణించవలసి వుంది.

**భోమ బుధ శుక్ర చంద్రా ద్విశరీరే చాప వర్జితే చేత్స్యు॥**
**అగ్రేఽ స్తి తత్ప్రసూతి శ్చాపే నాగ్రేవ పృష్టతః సుతా॥ 77**

శ్లోకం 77 : కుజ, బుధ, శుక్ర చంద్రులు ద్విస్వభావ రాశులలో (ధనస్సు కాకుండా) వున్నచో ఆ స్త్రీ త్వరగా ప్రసవించును.

**క్రూరశ్చే చ్చర రాశౌ పరతుః సూతా స్థిరే తు నిజపత్యుః॥**
**మిశ్రేతు మిశ్రమూహ్యం జాతక సందేహ వృచ్ఛాయాం॥ 78**

శ్లోకం 78 : చర రాశులలో పాపులు వున్నచో గర్భము తండ్రి కాని మరియొక వ్యక్తి వలన కల్గును. పాపులు స్థిరరావులలో వున్నచో బిడ్డ(తన) తండ్రి కల్గును. మిశ్రమ ప్రభావము వున్నచో తండ్రి (ఎవరు అన్నది) విషయము ప్రశ్నార్థక మగును.

**వివరణ :** "గర్భము ధర్మబద్ధముగా కల్గినదా లేక అధర్మబద్ధమైనదా? అనగా భర్త వలననే కలిగిందా లేక ప్రేమికుని వలనగానీ లేక పై వ్యక్తి వలన గానీ కలిగిందా?" అను ప్రశ్న వేయబడింది. అప్పుడు మనం పైన యివ్వబడిన మూడు శ్లోకముల ఆధారముగా ధర్మబద్ధమో కాదో జోస్యము చెప్పాలి. ఇక్కడ కూడా దంపతుల (వైవాహక)జీవితం పై వ్యతిరిక్తమైన ప్రతిఘాతము కలిగేటట్లుగా ఏవిధమైన (జోస్యము) తీర్పు చెప్పకుండా వుండుటకు పాఠకులు హెచ్చరికచేయబడుతున్నాను.

MOHANPUBLICATIONS.COM

లగ్నాధిపతిగానీ (లేక చంద్రుడుగానీ) పదకొండవ యింటి అధిపతితో అనుకూల దృష్టికలిగివుంటే గర్భము నందు వున్న శిశువు ధర్మబద్ధమైనది అగును. అది ప్రతికూలపు దృష్టి అయి పైగా శనివలనగానీ కుజుని వలన గానీ ఇంకా బాధింపడితే బిడ్డ అధర్మ బద్ధమైనది అగును. అయిదవయింటి అధిపతికి చెందు దృష్టులు కూడా కిటుకు చెపుతాయని చెప్పవచ్చును.

| | | | |
|---|---|---|---|
| | | లగ్నం | |
| | | | రవి శుక్ర |
| | | | |
| శని | గురు | | |

ఈ గ్రంథకర్తకు గర్భము యొక్క ధర్మబద్ధ తికి సంబంధించి వేయబడిన ప్రశ్నకు సంబం ధించిన చక్రము పైన ఈయబడింది. లగ్నాధి పతి పదకొండవ యింటి అధిపతులగు శుక్రుడు మరియు గురుడు పరస్పర కోణము లలో పాపులచే బాధింపబడకుండా గలరు. ఇది ధర్మబద్ధమైనదని (తీర్పు) చెప్పబడినది.

**గుర్విణ్యేషా పత్యుః పరపురుషాద్దేతి లగ్నసుత ప్యోః॥**
**శుభయుతి దృగ్భ్యాం స్వపతేః శని భౌమ దృశాఽన్యతో గుర్వీ॥ 79**

శ్లోకం 79 : "ఈ స్త్రీ యొక్క గర్భము ఆమె భర్తవలన కలిగినదా లేక మరియొక వ్యక్తివలన కలిగినదా?" అను ప్రశ్నకు ఈ విధముగా సమా ధానము ఈయవలెను. లగ్నాధిపతి, అయిదవయింటి అధిపతి శుభులతోకలసిగానీ లేదా వీక్షింపబడిగాని యున్నచో గర్భము ఆమెభర్తవలన కలిగినది. శని,కుజులచే వీక్షింపబడినచో మరియొక వ్యక్తి వలన కలిగిన దని చెప్పవలెను.

**కులటా సతీయ మథవా లగ్నపతిశ్చంద్రమాశ్చబౌయేన ।**
**ఏకాంశే ముథశిల కృత్థదైవ భవనే భజత్యన్యమ్ ॥ 80**



శ్లోకం 80 : "ఈ స్త్రీ సాధ్వీమణా? లేక కులటా?" అను ప్రశ్నకు సమాధానము. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ కుజునితో ఒక్క భాగ దూరముతో యుతి చెందినచో ఆమె తన స్వంత యింటినందే వ్యభిచరించిన దని చెప్పవలెను.

**యదివిజ గృహగో బౌమస్తదాఽ న్యదేశం క్రయాతి జారకృతే ।**
**రవిణేతి ముథశిలే సత్యుప భుక్తా సాతు రాజపురుషేణ ॥ 81**

శ్లోకం 81 : కుజుడు తన స్వక్షేత్రమందున్నచో ఆమె వేరొకరి యింటి నందు వ్యభిచరించినదని చెప్పవలెను. రవి కుజునితో ముథషిల కల్గి యున్నచో ఆమె సాంగత్యము ఉన్నత వ్యక్తితో నుండును.

**సౌమ్యేన లేఖకవణిక్ నిజభే శుక్రేణ యోషయేవ స్త్రీ ।**
**ఏతైర్యోగైరసతీ విపరీతే సుచరితేతి విజ్ఞేయమ్ ॥ 82**

శ్లోకం 82 : కుజుడు బుధునితో ముథషిల కల్గియున్నచో ఆమె విటుడు ఒకవ్యాపారి లేక రచయిత అగును. కుజుడు శుక్రునితో ముథషిల కల్గియున్నచో ఆమె స్వలింగ సంపర్క నేరము చేయును. వ్యతిరేక సమ్మేళన ములు యున్నచో ఆమె శీలము స్వచ్ఛమైనది అగును.

**లగ్నపతి నా థ శశినా ముసరిఫే భూసుతే భవేజ్జారః॥**
**యుక్తః పుర్గురు దృశా పుత్రభయా ద్రవి దృశాచ రాజభయాత్॥ 83**
**సిత దృష్ట్యా పరనారీ భయాత్సిత జ్ఞైకరాశిగత దృష్ట్యా ।**
**జారస్య స్థవిరత్వాల్లజ్జితాత్పతి జారం సా ॥ 84**

శ్లోకం 83-84 : పైన తెల్పిన సమ్మేళనములలో కుజుడు లగ్నాధిపతితో గానీ లేక చంద్రునితోగానీ మూసరిఫ యోగము కల్గియున్నచో ఆమె ప్రియుడు ఆమె ఇష్టతకు తగినట్టుగా నుండును. కుజుడు గురునిచే గానీ, రవిచేగానీ లేక శుక్రునిచేగానీ వీక్షింపబడినచో ఆమె క్రమముగా తన కుమారుని భయము వలనగానీ లేక చట్టము భయము వలనగానీ లేక ఇతర స్త్రీ భయముగానీ అదుపులో నుంచబడును. కుజుని ఉధ శుక్రులిద్దరూ కలిసి వీక్షించినచో ఆమె ప్రియుడు ముసలివాడు అను అపవాదుకు భయ పడును.

**వివరణ :** లైంగిక పరమైన నీతి నియమాలకు సంబంధించినంత వరకు సాధారణంగా కుజగ్రహము సంబంధము కలిగి వుంటుంది. శీలంకి సంబంధించిన ప్రశ్నలకు నిశ్చయమైనట్లుగా (రూఢిగా) సమాధానము చెప్పరాదు. ఎందుకంటే సమ్మేళనములను అంచనా వేయటంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాద భరితమైన ప్రతిఘాతము కల్గుట జరుగ వచ్చును.

80 నుండి 84 శ్లోకములు స్త్రీ శీలవతియూ లేక పరపురుష సంబంధాలు కలిగియున్నదా అనునది అంచనా వేయుటకు ఉద్దేశింపబడి నవి. 79వ శ్లోకం గర్భధారణ న్యాయబద్ధమైనదా లేక పరపురుష సాంగ త్యము వలన కలిగినదా అనువిషయమును అంచనావేయుటకు సమ్మేళనము నిస్తుంది.

ఈ క్రింద వివరింపబడిన సమ్మేళనములున్నచో స్త్రీ వ్యభిచరించును.

1. లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ కుజునితో 1భాగ దూరములో యుతిని కల్గియుండుట.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



2. కుజుడు తన స్వక్షేత్రమునందు బుధునితో ముధషిల కల్గియుండుట. ప్రియుడు, రచయిత, పత్రికా వ్యాసంగము కలవాడు, నవలా రచయిత, వ్యాపారస్థుడు అగును.

3. కుజుడు తన స్వక్షేత్రము నందు రవితో ముధషిల కల్గియుండుట ప్రియుడు ఉన్నతశ్రేణి (రాజకీయ) వ్యక్తి అగును.

4. కుజుడు తన స్వక్షేత్రము నందు శుక్రునితో ముధషిల కల్గియుండుట స్వలింగ సంపర్కమునకు అన్వయింపబడును.

5. కుజుడు తన స్వక్షేత్రములో చంద్రునితోగానీ లగ్నాధిపతితోగానీ ముసరిప కల్గియుండుట, ఆమెకు నచ్చిన వ్యక్తి ప్రియుడు అగును.

6. కుజుడు తన స్వక్షేత్రమందు రవిచే వీక్షింపబడుట, ఆమె ప్రేమ కలాప సాహసకృత్యములు ఆమె కుమారుని భయము వలన నియంత్రింప బడతాయి.

7. కుజుడు తన స్వక్షేత్రమందు గురునిచే వీక్షింపబడుట ఆమె వ్యభిచారమునకు లాగబడుట ఆమె చట్టమునకు భయపడుతుంది.

8. కుజుడు తన స్వక్షేత్రమందు శుక్రునిచే వీక్షింపబడుట, ఇతర స్త్రీలు వేయు అపనిందలకు భయపడుతుంది.

9. కుజుడు తన స్వక్షేత్రము నందుండగా స్వక్షేత్రములోగల బుధ శుక్రుడు వీక్షింపబడుట, ఆమె విటుడు ముసలి వ్యక్తి అని ఆమె గుట్టు రట్టు అవుతుంది.

వివిధ సమ్మేళనములు సరిగ్గా అంచనా వేయబడి ఒక నిర్ణయానికి వచ్చేముందు సమతూకం వెయ్యాలి. లైంగిక అవినీతి పాశ్చాత్య దేశాల యొక్క విషపూరితమైన ప్రవృత్తిగా భావిస్తే ఈ విషయంలో సనాతన విలువ లను వదలుకోవడమే కాకుండా సంఘ సంస్కర్తల అభినివేశానికి ఏ మాత్రమూ ప్రాముఖ్యత ఈయబడలేదు. సీత, సావిత్రి లాంటి పతివ్రతా స్త్రీలను ఆదర్శవంతముగా తీసుకునే భారత (హైందవ) స్త్రీలను చాలావరకు ఖచ్చితమైన శీలవంతులుగా పరిగణించాలి.

## ఎనిమిదవ ఇంటి (భావ) ప్రశ్నలు

**నృప సంగ్రామ ప్రశ్నే విలగ్న లగ్నేశ సంస్థితా త్ఖేటాత్ ।**
**శశి మూసరిఫాత్ ప్రష్ట్వా స్సప్తప సంస్థేందు ముధశిలాచ్ఛతృః॥ 85**

శ్లోకం 85 : యుద్ధమునకు సంబంధించిన ప్రశ్నకు ఈవిధముగా జవాబు యివ్వాలి. లగ్నమునందున్న గ్రహముకానీ, లేక లగ్నాధిపతి వున్న రాశి నందుండెడు గ్రహము కానీ చంద్రునితో మూసరిఫ కల్గివున్నచో పృచ్ఛకుడైన రాజు జయించును. చంద్రుడు ఏడవ యింటి నందుండెడి గ్రహముతో గాని లేక ఏడవ యింటి అధిపతి వున్నరాశి నందుడెడు గ్రహముతో గాని ముధషిల కల్గి యున్నచో శత్రువు (రాజు) జయించును.

**అధవా శని కుజ జీవాః శీఘ్రేభ్యో బలయుతా ఉపరిచరాః॥**
**బుధసిత చంద్రాస్తేభ్యాశ్చ దుర్బలాధశ్చరాశ్చ సంచింత్యాః॥ 86**

శ్లోకం 86 : ఉన్నతశ్రేణి గ్రహములు బలముగా వుండి అల్పశ్రేణి గ్రహములకు ముందు భాగంలో వుండినా; లేక అల్పశ్రేణి గ్రహములు బలహీనముగా వుండి ఉన్నతశ్రేణి గ్రహముల వెనుక భాగములో వుండినా పృచ్ఛకునికి విజయం కలుగుతుంది.

**వివరణ :** ఉన్నతశ్రేణి (బహిర్గ్రహములు, సుపీరియల్ గ్రహములు లేక మందగ్రహములు) గ్రహములుగా కుజ, గురు, శని గ్రహములు పరి గణింపబడతాయి.



అల్పశ్రేణి (అంతర్గ్రహములు, ఇన్‌ఫీరియర్ గ్రహములు లేక శీఘ్ర గ్రహములుగా బుధ, శుక్ర గ్రహములే చలామణి అవుతున్నా జ్యోతిష సంబంధరీత్యా చంద్రుడు కూడా అల్పశ్రేణి గ్రహమే అగును. 86వ శ్లోకమునకు 1. బలమైన కుజ, గురు, శని గ్రహములు ఎలా వుంచబడాలంటే అవి చంద్ర, బుధ, శుక్రులకు ముందు భాగంలో కల రాశులలో వుండాలి. 2. బలహీనమైన చంద్ర బుధ, శుక్రులు ఉన్నతశ్రేణి గ్రహాలకు వెనకభాగంలో వుండాలి.

**లగ్న పతావస్త పతేః షట్ త్రి దశాయ ముధశిలే ద్వయోః స్నేహః।**
**వర్గ ద్వయా మధ్యేఽనధః పతితః సోఽన్యేన వధ్యః స్యాత్ ॥ 87**

శ్లోకం 87 : లగ్నాధిపతి ఏడవ యింటి అధిపతితో 3/6/10/11 ఇండ్లలో ముధషిల కలిగి యున్నచో యుద్ధము చేయుచున్న రాజులు పరస్ప రము రాజీపడి యుద్ధము విరమించెదరు. లగ్నాధిపతి లగ్నమునకు, సప్తమ మునకు మధ్యవున్నచో పృచ్ఛకుడైన రాజు యుద్ధభూమిలో మరణించుట.

**వర్గద్వయాధి పానాం మూసరిఫేఽ స్తంగతేన రనదైరర్థ్యం ।**
**లగ్నస్వామిని మందే కంబూలే ఉపరిగే జయఃప్రష్టః॥ 88**

శ్లోకం 88 : లగ్నాధిపతి, ఏడవయింటి అధిపతులు మైపరిఫ కల్గి యుండగా వారిలో ఒకరు అస్తంగత్వము చెంది వున్నచో యుద్ధము చాలా కాలము వరకు కొనసాగును. లగ్నాధిపతి మంద గ్రహము(శని) అగుచూ; చంద్రునితో కంబూల యోగము కల్గియుండి ఒక శీఘ్ర గ్రహమునకు ముందు భాగములో వున్నచో పృచ్ఛకుడు విజయమును పొందును.

**వివరణ :** శ్లోకము నందలి రెండవభాగమును ఈవిధముగా కూడా అనువదించవచ్చును. "లగ్నాధిపతి శనితో కంబూల యోగము కల్గి యున్నచో"

**ఏవం గుణేతు తస్మిన్వి ప్రవినస్తేఽ స్తపతి నీ చస్థే ।**
**కేంద్రేఽ స్తేవా స్తపతౌ ప్రస్తుర్నానిః ప్రవక్తవ్యా॥ 89**

శ్లోకం 89 : లగ్నాధిపతి (88వ శ్లోకము నందు మాదిరిగా) అస్తంగత్వ మును చెందియుండి, లేక ఏడవ యింటి అధిపతియొక్క నీచరాశి యందుండి లేక ఏడవ యింటి అధిపతికి కేంద్రస్థానములలో వుండి, లేక ఏడవ యింటి నందున్నచో పృచ్ఛకునకు (ప్రశ్న వేసిన రాజునకు) ప్రమా దము కానీ మరణము గానీ కల్గును.

**వివరణ :** మూసరిఫ యోగము కలుగజేసిన లగ్నాధిపతి అస్తంగత్వం చెంది ఏడవ యింటి అధిపతికి చెందు నీచరాశి నందుండినా లేక ఏడవ ఇంటి అధిపతికి కేంద్రము నందుండినా ప్రశ్నవేసిన (పృచ్ఛకుడు) రాజు అపజయము పాలగును. అసలు శ్లోకము ప్రకారము "ఏడవ యింటి అధిపతి నీచలో నుండవలెను." అని యుండగా వ్యాఖ్యాత శ్లోకము నందలి ఈ భాగమును "ఏడవ యింటి అధిపతి నీచచెందురాశి యందు లగ్నాధిపతి యుండగా" అని అనువదించెను. పృచ్ఛకునకు అపజయము, శత్రురాజుకు విజయము అన్నది ఫలితము కాబట్టి ఏడవ యింటి అధిపతి బలము కల్గి యుండగా లగ్నాధిపతి బలహీనుడు కావలెను.

**లగ్నాదఘః శుభే సతి ఉపరిచ మందే శుభః సహాయఃస్యాత్ ।**
**లగ్నపతౌ రుద్రస్థే రంధ్రపతి ముధశిలే మృతిః ప్రష్టుః॥ 90**

శ్లోకం 90 : లగ్నమునకు వెనుకభాగమందు శుభులు వుండగా, లగ్నమునకు ముందు భాగములో మంద గ్రహములు వుండినచో ప్రశ్న వేసిన రాజు వున్నత శ్రేణికి చెందినవ్యక్తి యొక్క సహాయము పొందును. లగ్నాధిపతి ఎనిమిదవ ఇంటి నందుండగా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఎనిమిదవ యింటి అధిపతితో ముధషిల యోగముకల్గి యున్నచో పృచ్ఛకుడు యుద్ధభూమిలో మరణిం చును.

**సప్తేశే ధన సంస్థే ధనేశ కృత ముధశిలే రిపోర్నాశః।**
**లగ్నేశ దశమ పత్యో ర్ముధశిలతః పృచ్ఛకస్య జయవీర్యే ॥ 91**

శ్లోకం 91 : ఏడవ యింటి అధిపతి రెండవ యింటి నందుండగా రెండవ యింటి అధిపతితో ముధషిల యోగము కల్గియున్నచో శత్రురాజు తుడిచివేయబడును (ఓడిపోవును) లగ్నాధిపతి పదవ యింటి అధిపతితో ముధషిల కల్గివున్నచో పృచ్ఛకునకు విజయము కల్గును.

**తుర్యాస్తప యోరేవం శత్రోర్యోగే జయోజ్ఞేయః।**
**ఉభయ వర్గేఽపి కేంద్రే తత్పతికృత ముధశిలే బలంజ్ఞేయమ్॥ 92**

శ్లోకం 92 : నాల్గవ యింటి అధిపతి, ఏడవ యింటి అధిపతుల కలయిక శత్రురాజునకు విజయము సూచించును. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతులు కేంద్రముల యందు వుండగా పరస్పరము ఇధషాలను కలిగి యున్నచో ఆరెండు అధిపతులలో బలమైన గ్రహము సూచించు వ్యక్తికి విజయమును జోస్యము చెప్పవలెను.

**చరరాశౌ సబలత్వం జిత్వా ప్రాంతే వినాశస్తు ।**
**లగ్నపతా దంత్యస్థే ప్రష్టా నశ్యతి పరోఽస్తపే షష్ఠే ॥ 93**

శ్లోకం 93 : 92వ శ్లోకమునందు సూచింపబడిన బలమైన అధిపతి చరరాశియందున్నచో అట్టి అధిపతి సూచించు వ్యక్తికి మొదట్లో జయము పొంది చివరకు ఘోరపరాజయము పొందును. లగ్నాధిపతి 12వ యింటి నందున్నచో పృచ్ఛకుని సైన్యము నష్టములను పొందును. ఏడవ ఇంటి అధిపతి ఆరవ యింటి నందున్నచో శత్రురాజుయొక్క సైన్యము నష్టములను పొందును.

**స్వపతౌలగ్నే ప్రష్టుస్తురేఽశేస్తే రిపోః మహాయ బలమ్ ।**
**యన్ముధశిలౌ రవీందూ తస్య బలం ముసరిఫే హానిః॥ 94**

శ్లోకం 94 : పదవ యింటి అధిపతి లగ్నమునందుండిననూ, లేక నాల్గవ యింటి అధిపతి ఏడవ యింటి నందున్ననూ పృచ్ఛకునియొక్కగానీ లేక శత్రురాజుయొక్కగానీ సైన్యములు సహాయము పొందును. రవితోగానీ లేక చంద్రునితోగాని మధషిల చెందు గ్రహమునననుసరించి (సూచించు) చేయబడిన సహాయము వుండును. ఈ సందర్భములో మూసరిఫ యోగము కల్గినచో హాని మాత్రమే కలుగును.

**వివరణ :** ఏవిధమైన వివరణ అవసరము లేనంత స్పష్టముగా శ్లోక పాదములు వున్నాయి. ఇద్దరు అధిపతులలో (లగ్న, ఏడవ ఇంటి అధి పతులు) బలముగా వున్న గ్రహము సూచించు రాజునకు విజయము కల్గును. లగ్నాధిపతి పృచ్ఛకుని సూచింపగా ఏడవ యింటి అధిపతి శత్రు రాజును సూచించును.

ఏడవ యిల్లు "వ్యతిరిక్తత"ను సూచించును. కావున అది యుద్ధము, ఇద్దరికి చెందు వివాదములయొక్క జయాపజయములను సూచించును. నీలకంఠుడు ఈ సంఘటనలను ఎనిమిదవ యింటికి ఎందుకు వర్తింప జేసెనో స్పష్టపడుటలేదు. ఎనిమిదవ యిల్లు విధ్వంసతను సూచించును. కాబట్టి బహుశా ఆ యుద్ధ విషయములు మొదలైనవి ఎనిమిదవ యింటికి అన్వయించటం ఎక్కువ సబబుగా వుంటుందని అతడు భావించి వుండ వచ్చును.



## తొమ్మిదవ ఇంటి ప్రశ్నలు

**మమ గమనం భవితా కిం నకేతి లగ్నేశ్వరీ న వా కేంద్రే ।**
**నవమేశ ముధశిలే సతి నవమేశే వా భవేద్గమనమ్ ॥ 95**

శ్లోకం 95 : "నేను ప్రయాణం చేబదతానా?" అను ప్రశ్న వేయబడితే సమాధానం ఈవిధంగా ఈయవలెను. లగ్నాధిపతి ఒక కేంద్రము నందుం డగా తొమ్మిదవ యింటి అధిపతితో ముధషిలను కల్గియుండినా లేక తొమ్మిదవ ఇంటి అధిపతి ఒక కేంద్రము నందుండగా లగ్నాధిపతితో ముధషిల కలిగియుండినా పృచ్ఛకుడు ప్రయాణము చేపట్టును.

**వివరణ :** ఈ క్రింద తెలియజేయబడిన రెండు సమ్మేళనములలో ఏ ఒక్కటి వున్ననూ ఆశించిన ప్రయాణము చేపట్టబడును.

1. లగ్నాధిపతి కేంద్రము నందుండగా తొమ్మిదవ యింటి అధిపతితో ముధషిలను కల్గియుండుట.

2. తొమ్మిదవ యింటి అధిపతి కేంద్రము నందుండగా లగ్నాధిపతితో ముధషిలను కల్గియుండుట.

తొమ్మిదవ యిల్లు సాధారణంగా దూర ప్రాంతమునకు చెందు ప్రయాణ ములను, తీర్థయాత్రలను సూచించును. లగ్నము తొమ్మిదవ యిండ్ల అధిపతుల పరస్పర సానుకూల స్థితి వీటిని సూచించును.

**లగ్నస్థే నవమపతౌ లగ్నాధిప ముధశిలే చ సంచారాత్ ।**
**రహితో యాతి పునర్నానవమ దృశా వర్జితే యోగే ॥ 96**

శ్లోకం 96 : తొమ్మిదవ యింటి అధిపతి లగ్నము నందుండి, లగ్నాధి పతితో ముధషిలను కలిగివుంటే ప్రయాణము కలుగదు. పైన సమ్మేళన ములో కోణగత దృష్టి లేనిచో ప్రయాణము కలుగదు.

**వివరణ :** ఎప్పుడైతే తొమ్మిదవ యింటి అధిపతి లగ్నములో నుండగా లగ్నాధిపతితో ముధషిల కలిగి యుండునో అప్పుడు ప్రయాణము కలుగదు. కోణగతమైన దృష్టి వున్నచో పృచ్ఛకుడు ప్రయాణము చేపట్టుట జరుగును. ఉదాహరణకు లగ్నము ధనస్సు అగుచుండగా తొమ్మిదవ యింటి అధిపతి అగు రవి లగ్నములో 2 డిగ్రీల (భాగల)లో వుండగా, లగ్నాధిపతియైన గురుడు సింహములో 9 డిగ్రీలలో వున్నాడనుకొందాం. అప్పుడు ముధషిల వున్నది, కోణగత దృష్టికూడా వుంటుంది. ఫలితంగా ఒక ప్రయాణం చేపట్టటం జరుగుతుంది.

**లగ్నపతౌ కేంద్రస్థే సహజ గ్రహ ముధశిలేచ విక్రూరే ।**
**గమనం స్యాదస్మిన్వా కేంద్రే క్రూరేచ నాస్తి గతః॥ 97**

శ్లోకం 97 : లగ్నాధిపతి ఒక కేంద్రము నందుండగా మూడవ యింటిలో వున్న గ్రహముతో ముధషిలను కలిగియుండి పాపులయొక్క దృష్టులులేనిచో ప్రయాణము కల్గును. కేంద్రముల యందు పాపులున్నచో ప్రయాణము కలుగదు.

**అస్తే క్రూరేపిచ యత్నార్యే నిర్యాతి కిఘ్న మత యేవ ।**
**ఆకాశాస్థే పాపే రాజకులా జ్జేష్టతో నిజాద్వాకఽపి ॥ 98**

శ్లోకం 98 : ఏడవ యింటిలో పాపులు వుండుట ప్రయాణము యొక్క పని (ధ్యేయము) నెరవేరకపోవుట సూచించును. పదవ యింటినందు పాపులుండుట

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రభుత్వముచేగానీ పెద్దలచేగానీ ప్రయాణ ధ్యేయము నెరవేరక పోవుట సూచించును.

**నవమేశే ముథశిలగే లగ్నాధీశేన పాపరిపు దృష్టే ।**
**గమనేఽవ స్వాతః స్వాత్పుష్టం కష్టం క్షయోఽర్థస్య ॥ 99**

శ్లోకం 99 : లగ్నాధిపతికి, తొమ్మిదవ యింటి అధిపతికి మధ్య ముథషిల కల్గుచుండగా పాపులచే (వారు) చూచబడినచో పృచ్ఛకునకు శారీరపు ఇబ్బందులు, ధననష్టము ప్రయాణము నందు కల్గును.

**లగ్నేశే నవమేశే ముథశిల కృతి రంధ్ర సప్తమే కష్టమ్ ।**
**ఉదయే యస్మి న్యాయాద్వినిః సృతిః స్యాత్సు ఖకరః పంథాః॥ 100**

శ్లోకం 100 : లగ్నాధిపతికి, తొమ్మిదవ యింటి అధిపతికి మధ్య కల్గిన ముథషిల యోగము ఏడు మరియు ఎనిమిది యిండ్లకు సంబంధించినదైనచో ప్రయాణమందు వ్యాధివచ్చును. ఇట్టి యోగము లగ్నమునందు జరిగినచో పృచ్ఛకునకు సదుపాయకరమగు ప్రయాణము కల్గును.

**లగ్నాన్మార్గానుభవో వ్యోమ్నః కార్యేస్మర్గాతి స్థానమ్ ।**
**భూమేః కార్యం పరిణతి రేవం లగ్నే శరీర ముఖమ్ ॥ 101**

శ్లోకం 101 : ప్రయాణము సదుపాయకరముగా నుండుగా లేదా అను విషయము లగ్నమునుబట్టి, ధ్యేయమును పదవ యింటిని బట్టి, దర్శించబోవు స్థలపురీతిని ఏడవ యింటిననుసరించి, ప్రయాణము వలన కలుగబోవు ఫలమును నాల్గవ యింటిననుసరించి జోస్యము చెప్పవలెను. లగ్నము ననుసరించి శరీర సౌఖ్యమును కూడా గ్రహించవచ్చును.

**వివరణ :** ఒకటవ యిల్లు, అయిదవ యిండ్ల అధిపతుల మధ్య ముథషిల లగ్నమునందు కల్గినా కూడా ప్రయాణము సౌఖ్యవంతముగా జరుగునని, పదవ యింటినందయితే ధ్యేయము నెరవేరునని, ఏడవ యింటి నందయితే గమ్యము క్షేమంగా చేరునని నాల్గవ యింటిలోనయితే ప్రయా ణము యొక్క ధ్యేయము నెరవేరునని కూడా ఒక వివరణ ఉన్నది.

కానీ వ్యాఖ్యాత 101వ శ్లోకము నందుదహరించిన ఇండ్ల నుండి వాటికి అన్వయింపబడిన సంఘటనలను పరిశీలించవలెనని మాత్రమే చెప్పుచున్నాడు. (లగ్నరాశి వసత్ మార్గో సుఖదుఃఖాను భవే చింత్యమ్)

**దశమే శుభేచ సిద్ధిః కార్యస్యాస్తే ప్రయాతియుత్ స్థానే ।**
**తత్ర శుభంచ చతుర్థే పరిణామః సుందరః కార్యే ॥ 102**

శ్లోకం 102 : పదవ యింటినందు శుభులు వుంటే జయము, ఏడవ యింటినందు అయితే దర్శించబోవు స్థలములో కల్గు మంచి, నాల్గవ యింటిలో (శుభులు వుండినచో) సాఫల్యత వలన కల్గు పూర్తి సంతృప్తి సూచింపబడును.

**లగ్నేశం శశిమం వాయః క్రూరస్తుదతి తత్ర మనుజరే।**
**మనుజత్రి రాశికే వా తదా భయం ద్విపదతో గంతుః॥ 103**
**జలరాశౌ వారిభయం చతుష్పదర్కే తథా శ్వాదేః।**
**ఘట చాపే దృమ కంటక భయం హరౌ వ్యాఘ్ర సింహదేః॥ 104**

శ్లోకం 103, 104 : రాశి చక్రములో లగ్నాధిపతి లేక చంద్రుడు నరరాశులందు గానీ, లేక చతుష్పాద రాశులందుగానీ, లేక జలరాశులందు గానీ(పాపులచే) బలహీనపడినచో ప్రయాణమునందు యిబ్బంది క్రమముగా నరులచేత, నాలుగు పాదములుగల



జంతువులచేత, జలవాసము చేయు జంతువులచేత కల్గును. అట్టిది ధనురాశి, కుంభరాశుల యందుండినచో మొక్కలు, చెట్లవలన సింహరాశినందైన సింహ జాతికి చెందు మృగముల చేత కల్గును.

**వివరణ :** ప్రయాణము యొక్క ధ్యేయము నెరవేరుటకు 102వ శ్లోకమునందు సమ్మేళనములు ఈయబడినవి.

ప్రయాణీకులు (పూర్వంరోజుల్లో) దొంగలవలన, బందిపోటుల వలన, కదలికలేని నీటి మడుగుల వలన, క్రూర జంతువుల వలన, మొదలైన వానిచే ప్రమాదపు గండములను ఎదుర్కొనేవారు. ఈ రకమైన యిబ్బందుల ప్రవృత్తిని 103వ శ్లోకము వివరిస్తుంది.

లగ్నాధిపతిగానీ, లేక చంద్రుడుగానీ (పాపులచే) బలహీనపడవలెను. ఆ బలహీనపడుట మనుజ లేక ద్విపాద రాశులయందు జరిగితే ప్రయాణీ కులు, బందిపోటులు లేక సంఘ వ్యతిరేక శక్తుల దాడుల నుండి యిబ్బం దులు ఎదుర్కొనును. మిధునము, కన్య, తులారాశులు ద్విపాద రాశులు. ఇట్టి రాశులుగానీ, జలరాశులైనచో అనగా కర్కాటకము, వృశ్చికము, మీన రాశులైతే పెద్ద చేపలు, తాబేళ్ళు, మొసళ్ళు మొదలైన వాటివలన లేక సముద్రపు దొంగలవలన యిబ్బందులుకల్గును. చతుష్పాద రాశులైన మేషము, వృషభములందయితే పశువులు, గుఱ్ఱములు, గొఱ్ఱెలు వంటి నాలుగు కాళ్ళ జంతువుల వలన కుంభ, ధనూరాశుల వలన అయితే మొక్కలు లేక చెట్లవలన, సింహరాశినందైన క్రూరజంతువుల వలన కల్గును.

ఈనాడు కూడా ప్రమాదములు, బందిపోటు తనములువంటి వాటి వలన ప్రయాణం హెచ్చుగానే ప్రమాదభరితంగా ఉంటున్నది. అందువలన ఈ సమ్మేళనములను ఈ కాల పరిస్థితులకు అనుగుణమైన వాటిగా అన్వ యించుకోవాలి. విధేయత గల మా అనుభవరీత్యా మేం సూచింపదలచినది ఏమిటంటే రాశులకుగల జల అగ్ని, భూ మొదలగు తత్వములను ఈ సూత్రములను వర్తింప చేసేటప్పుడు పరిగణించాలి. ఆ విధంగా మిధున రాశిలో కుజునితోగల లగ్నాధిపతి విమాన ప్రయాణంలో కలుగబోవు ప్రమాదమును సూచించును. లగ్నాధిపతివున్న రాశి మేషరాశి అవుతూ అక్కడ కుజుడు వున్నట్లయితే వాహనానికి నిప్పు అంటుకునే ప్రమాదం కల్గుట మొదలైనవి. ఈ ప్రశ్న శాస్త్ర విభాగములో నూతనాంశములను కనుగొనుటకు (రీసెర్చ్ చేయుటకు) ఎంతో అవకాశం వుంది.

**నగర ప్రవేశతోఽస్మాత్ ఫల మస్తి న వా ప్రవేశలగ్న మిహ ।**
**తస్మిన్ ధనపే వక్రేనో హరణం కార్య సిద్ధి ర్వా ॥ 105**

శ్లోకం 105 : "నగరానికి గానీ లేదా (ఏదైనా) స్థలంకి గానీ నేను చేయబోవు ప్రయాణం లాభదాయకముగా వుండునా?" అన్న ప్రశ్న వేయ బడితే సమాధానం రెండవ యింటి అధిపతి వక్రించి లగ్నములో వుంటే పృచ్ఛకుడు నగర పర్యటనలో ఆశించిన ఫలితము నెరవేరదు.

**అతిచరితే బహుదివసం హరణంనో కార్యసిద్ధి రీష దపి ।**
**నవమ తృతీయ గతేఽస్మిన్ కార్య కృత్వోఽఽశు నిజపురం యాతి॥ 106**

శ్లోకం 106 : రెండవ యింటి అధిపతిక శీఘ్రగమనము కల్గితే అతను హెచ్చుకాలము నివాసము ఉండడు. పైగా ఎక్కువ ఫలవంతము కూడా కాదు. రెండవ యింటి అధిపతి తొమ్మిదవ యింటినందుగానీ లేక మూడవ యింటినందుగానీ వుండినచో పృచ్ఛకుడు తన పనిని త్వరగా ముగించుకొని తన స్వస్థలానికి వెళ్ళును.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



**లగ్నే కర్మణ్యయే ధనపయుతే శోభనం జ్ఞేయమ్ ।**
**సక్రూర సప్తమస్థే పతి విధూనాం ఝుకటకం చతుర్థస్థే॥** 107

శ్లోకం 107 : రెండవ యింటి అధిపతి 7/10/11 యిండ్లలోనున్నచో పర్యటన ధ్యేయము సున్నితముగా నెరవేరుట సూచించును. రెండవ యింటి అధిపతి ఏడవ యింటినందుగానీ లేక నాల్గవ యింటినందుగానీ (పాపులచే సంబంధముచే) బలహీను డైనచో ప్రయాణము సానుకూలత కాకపోవుటకు కారణము మార్గమధ్యములో అనేక చిక్కులు, తగవులు కల్గుట అగును.

**వివరణ :** జనపద స్థలములకై ఉద్దేశింపబడిన ప్రయాణములయొక్క సాఫల్యతగానీ విఫలతగానీ తెలిసికొనుటకు ఉద్దేశింపబడిన ప్రముఖమైన విషయము రెండవ యింటి ఆధిపత్యము. రెండవ యింటి అధిపతియొక్క స్థితి ప్రయాణము యొక్క జయాపజయ ములను సూచించును.

వివిధ సమ్మేళనములను మేళవించగా మనము ఈ విధముగా చెప్ప వచ్చును. రెండవ యింటి అధిపతి లగ్నము నందున్నచో సాధారణముగా ప్రయాణ ఉద్దేశ్యముయొక్క సాఫల్యత సూచించును. పదవయింటియందు న్నచో పృచ్ఛకుడు ప్రయాణమునందు జయము పొందును. ఏడవయింటి నందు ఒక శుభుడువున్నచో అతడు గమ్యము నందు విజయము పొందును. నాల్గవ యింటినందున్నచో ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత అతడు విజయము పొందును. ఈ అన్ని సందర్భాలలోను లగ్నాధిపతి మరియు రెండవ యింటి అధిపతి (పాపులచే) బలహీనపడరాదు.

తొమ్మిదవ యింటి అధిపతి చరరాశిలో నుండుట శీఘ్రమైన ప్రయా ణము మరియు ఇంటికి తిరిగివచ్చుట సూచించును. స్థిరలో వుండుట హెచ్చుకాల ప్రయాణమును సూచించును. ద్విస్వభావరాశిలో వుండుట మార్గమునందు మార్పుదల, ఇతర స్థలముల సందర్శన మొదలగునవి సూచించును. ఆరు, ఎనిమిదవ యిండ్ల అధిపతులయొక్క పాపత్వముచే రెండవ యింటి అధిపతికి వచ్చిన బలహీనత గుర్తించుట ద్వారా పృచ్ఛకుడు అనారోగ్యము పాలగునా? లేక ప్రమాదములకు లోనగునా అన్నది కూడా మనము ఊహించవచ్చును. నాల్గవ యింటి స్థితినిబట్టి తుది ఫలితము ఆధారపడి వుండును.

## పదవ ఇంటి ప్రశ్నలు

**రాజ్యాప్తి ప్రశ్నలగ్నే లగ్నేశే శశిని వా నభః పతి నా ।**
**కృత ముథశిలేం౽ బద్దృశా రాజ్యం రూపక్రమాద్భవతి ॥** 108

శ్లోకం 108 : లగ్నాధిపతిగానీ లేక చంద్రుడుగానీ లేక లగ్నము నందుండి పదవ యింటి అధిపతితో ముథశిల కల్గియుండి, పదవ యిల్లు అనుకూల దృష్టులు కల్గివున్నచో పృచ్ఛకుడు తాను వారసుడైన రాజ్యమును వారసత్వంగానే పొందును.

**వివరణ :** ఈ శ్లోకముయొక్క ప్రత్యక్ష తాత్పర్యము రాజ్య వారసత్వము నకు చెందు ప్రశ్నకు సమాధానమని తెలిసినప్పటికీ,ఈ సమ్మేళనము వృత్తి, ఉద్యోగము వ్యాపారము మొదలగు అన్ని విషయములకున్నూ అన్వయింప చేయవచ్చును. లగ్నాధిపతిగానీ, లేక చంద్రుడుగానీ తప్పనిసరిగా లగ్నము నందుండి పదవ యింటి అధిపతితో ముథషిల యోగమును కల్గియుండగా పదవ యింటికి శుభుని వీక్షణము కలుగవలెను. పృచ్ఛకుడు ఉద్యోగమును పొందును. ఆస్తిని వారసత్వముగా పొందును, బిరుదులు పొందును లేక



వృత్తిలో బాగుగా రాణించును.

**అన్యోన్య భవన గమనాత్ క్రూరా భావే౽థ చింతిత ప్రాప్తిః।**
**లగ్నస్థే వా౽న్యేన చ సౌమ్యే నాంబరస్య ముథశిలే౽ ప్యేవమ్ ॥**
**పాపర్థితే తు మందే నికటీ భూయోత్తర త్యథో రాజ్యమ్ ॥** 109

శ్లోకం 109 : లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులు, పాపుల సంబంధము కలుగకుండా యుండగా, పరస్పరము పరివర్తనము చెందినచో ఏవిధమైన శ్రమలేకుండా (రాజ్య) లబ్ధిపొందును. పదవ యింటి అధిపతి లగ్నమునందుండి ఒక శుభునితో ముథషిలను కల్గియున్నచో కూడా యిటు వంటి ఫలితమే (రాజ్యలబ్ధి) కలుగ్గను. పై సమ్మేళనముతో మందగ్రహము (పాపులచే) బలహీనపడినచో పృచ్ఛకునకు విజయము లభించు అవకాశము లేదు.

**వివరణ :** 109వ శ్లోకము ప్రకారము ఉద్యోగ ప్రాప్తిగానీ, ఉద్యోగ అభివృద్ధిగానీ ఈ క్రింద తెలియజేయబడిన సందర్భములలో కల్గును.

1. లగ్నాధిపతి పదవ యింటిలో నుండగా పదవ యింటి అధిపతి లగ్నము నందుండవలెను. ఇరువురూ (పాపులచే) బలహీనపడరాదు.

2. పదవ యింటి అధిపతి ఒక శుభునితో ముథషిల కల్గియుండ వలెను. రెండవ సమ్మేళనములో పాపుల దృష్టిగానీ పాపుల కలయికగానీ మంద గ్రహమునకు కల్గుచుండగా అట్టి గ్రహముతో ముథషిల కల్గినచో ఫలితము అనుకూలము కానిది అగును.

MOHANPUBLICATIONS.COM

ఉదాహరణకు కుజుడు పదవ యింటి అధిపతి అవుచుండగా బుధునితో ముథషిల కల్గియుండుట జరిగినదనుకొందాము. ఇందులో కుజుడు మందగ్రహము. రవి, శని, రాహువుల (లలో ఎవరితోనైనా)తో కలిసియున్నచో యోగమువలన కలుగు శుభఫలము నిరర్థకమై పృచ్ఛకునకు అభివృద్ధిగానీ, ఉద్యోగ పొడిగింపుగానీ, ఏవిధమైన సంపాదనగానీ కలుగదు.

**భూవిస్థే క్రూర దృశాత్పప వాదః శుభ దృశా కీర్తిః।**
**మందగ్రహే బలవతి క్రూర వియుంక్తే యదాశశీ విబలః॥** 110
**మందే బలేన భ్రమణాత్ రాజ్యప్రాప్తి ర్భవేత్ ప్రష్టుః।**
**లగ్నాధిపతౌ స్వగృహే లాభే రాజ్యస్య తుంగగే భౌమే ॥** 111

శ్లోకం 110-111 : మందగ్రహము నాల్గవ యింటిలో బలవత్తర ముగా నుండగా అనుకూలముకాని ముథషిల (90డిగ్రీలదృష్టి) కల్గియున్నచో పృచ్ఛకుని పరువునకు అపాయము (చెడ్డపేరు) కలుగును. అదే అనుకూల మైన ముథషిల (120డిగ్రీలు) పాపుల సంబంధము లేకుండా కల్గినచో అతనికి కీర్తి కలుగును. చంద్రుడు బలహీనముగా నుండగా మందగ్రహము బలము కోల్పోవకుండా వున్నచో పృచ్ఛకుడు అనేక స్థలములను సందర్శిం చిన అనంతరము రాజ్యము పొందును. లగ్నాధిపతి లగ్నములో వుండగా కుజుడు ఉచ్చలో వున్నచో ఆస్తి పొందగల్గును.

**వివరణ :** ఒక పండితునివద్ద నేను సంపాదించిన వ్రాతప్రతిలో వివరణ కూడా వుంది. నాల్గవ యిల్లు పాపులచే చూడబడితే అది కీర్తి ప్రతిష్టలకు భంగము కల్గించును. శుభులచే చూడబడితే పృచ్ఛకునకు పేరు (కీర్తి) వచ్చును. కానీ తాజక సిద్ధాంత వ్యాఖ్యాతలు ఈవిధమైన వివరణను సమ్మతించలేదు. మందగ్రహము బలముగా నాల్గవ యింటి నందుండగా మరియొక గ్రహము 1-7-10లలో వుండగా అట్టి రెండవ గ్రహముతో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మందగ్రహము ముథషిల కల్గియున్నచో ప్రతికూల ఫలితములు కల్గును. అటువంటి నాల్గవ యింటినందున్న గ్రహము 8,11 యిండ్లయందున్న గ్రహముతో ముథషీల కల్గి యున్నచో అనుకూల ఫలములు కల్గును.

**లగ్నాంబరాధిపౌ యది కంబూలౌ కేంద్ర గేందు ముథశిలతః।**
**ఉత్తమ రాజ్యా వ్యాప్తిః సర్వస్థే చేందుతో ర్విపులా ॥ 112**

శ్లోకం112 : లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులచే కంబూల యోగము కల్గుచుండగా, పదవయిల్లు ముథషిలను ఒక కేంద్రమునందు గల చంద్రునితో కల్గియున్నచో పృచ్ఛకుడు మంచిరాజ్యమును పొందును. చంద్రుడు తన స్వక్షేత్రము నందున్నచో పృచ్ఛకుడు పెద్దఅయిన (విస్తరింప బడియున్న) రాజ్యమును పొందును.

**వివరణ :** లగ్నాధిపతి ఎప్పుడైతే కారకునితో (ఇక్కడ కారకుడు పదవ యింటి అధిపతి అగుచున్నాడు) ముథషిలను కల్గియుండగా ఏకకాలంలో చంద్రుడుపై ఇద్దరి అధిపతులలో ఒకనితో ముథషిలను కల్గియుండినచో కంబూల యోగము కల్గును.

| | | | |
|---|---|---|---|
| చంద్ర 12 | | | లగ్నం |
| | | | బుధ 10 |
| | | | |
| | | | గురు 14 |

ఇక్కడ యివ్వబడిన ప్రశ్న చక్రమునందు బుధుడు లగ్నాధిపతి అగుచున్నాడు. కారకుడు (పదవ యింటి అధిపతి) గురుడు అగుచున్నాడు. బుధ, గురులు ముథషిల (60డిగ్రీలు) కల్గి యున్నారు. లగ్నము నుండి చంద్రుడు కేంద్ర ములో నుండగా యిద్దరు అధిపతులతో ముథషిలను కల్గియుండగా వారికి కంబూల యోగము కల్గుచున్నది. పృచ్ఛ కుడు (పై ప్రశ్న చక్రము ననుసరించి) తప్పని సరిగా (నీలకంఠుని సిద్ధాంతరీత్యా) రాజ్యము పొందును. ఆధునిక కాలరీత్యా పృచ్ఛకుడు ఉద్యోగము, ఉద్యోగాభివృద్ధి మొదలగు కంబూల యోగము కారణంగా పొందగల్గును.

## అభిప్రాయము (ఉద్దేశ్యము) నెరవేరుట

**యాత్రర్వే లగ్నేశస్తత్పతి రశుభే గృహే తదా కార్యమ్ ।**
**సస్యాదస్తే కష్టాద్ధశ మదృశా కటకతా కార్యే ॥ 113**

శ్లోకం 113 : లగ్నాధిపతి వున్న రాశ్యాధిపతి అనుకూలముకాని ఇండ్లలో వున్నచో విజయముగానీ, అభిప్రాయము (ఉద్దేశ్యము) నెరవేరుట గానీ జరుగదు. లగ్నాధిపతి అస్తంగత్వము చెందియున్నచో అంతులేని కష్టములు ఎదుర్కొనవలసి వచ్చును. 90 డిగ్రీల దృష్టి కల్గియున్నచో తగవులు, పోరాటములు జరుగును.

**వివరణ :** కార్యసిద్ధి లేక జయమును ఈ శ్లోకము వివరించును. సాధారణంగా జయాపజయాలకు సంబంధించు ప్రశ్నలకు జవాబు యిచ్చు టకు ఈ శ్లోకము అన్వయింపజేయవచ్చును.

ఆరు, ఎనిమిది, పన్నెండు ఇండ్లు అనుకూలము కాని యిండ్లు (దుస్థాన ములు)గా పరిగణింపబడుచున్నవి. సంబంధిత గ్రహము (అనగా లగ్నాధి పతి వున్న రాశ్యాధిపతి) 6,8,12లలో వుండగా ఇంకొక గ్రహముతో కేంద్ర దృష్టి (90 డిగ్రీలదృష్టి) ఈ సందర్భముగా గ్రహము 6/8/12 ఇండ్లనుండి పదవ యింటి నందుండవలెను. జయము కలుగదు. దీనికి బదులుగా అపార్థములు, తగవులు కల్గును.



ప్రక్కన యివ్వడిన ప్రశ్న చక్రమునందు లగ్నాధిపతి మీనమునందు గలదు. మీనరాశి అధిపతియగు గురుడు లగ్నము నుండి పన్నెండవ ఇంటి నందు గలదు. గురుడు నుండి చంద్రుడు పదవయింటినందుండుటచే 90 డిగ్రీల దృష్టి కలుగజేయుచున్నాడు. పృచ్ఛకుడు మంచి ఉద్యోగ అన్వేష ణకై వెంటనే చేయుటకై వెళ్ళబోవు ఒక భేటీ (ఇంటర్వ్యూ) యొక్క జయాప జయాలకు సంబంధించిన ప్రశ్న యిది. సమాధానము "అపజయము"గా చెప్పబడినది. ఆ విధముగానే ఆ వ్యక్తి ఉద్యోగమును పొందలేకపోవుట జరిగినది.

| | | | |
|---|---|---|---|
| రాహు11 శని28 శుక్ర7 | | | చంద్ర 29-53 |
| | తే.31-1-1969 గం 1150ని॥లకు ఉదయం I.S.T. బెంగుళూరులో | | |
| బుధ14 రవి 20 | | | |
| | | లగ్నం11 కుజ26 | గురు14 కేతు 11 |

**రాజ్యప్రాప్తౌ సత్యాం యది చేచ్ఛతి కోఽపి పరిణతించ తదా ।**
**లగ్నం శరీర కార్యమ్ గృహ కర్మాస్తం నభశ్చ రాజ్యార్థమ్ ॥ 114**
**లాభో మిత్ర స్వార్థే చతుర్థకం కర్మణోఽవసిత మేచ ।**
**ద్రవ్యం ధనాయ సహజం భృత్యేభ్యో రిపు కృతేశ్చవైరిభ్యః॥ 115**
**ఏతైః శుభైః శుభం స్యాదశుభే వామం చ సర్వకార్యాణామ్ ।**
**విత్త స్వామిని భౌమే నీచస్థే పార దారికే వ్యయకృత్ ॥ 116**

శ్లోకం 114-116 : "నేను రాజ్యమును పొందు అవకాశము ఏవిధ ముగానైనా వున్నదా?" అనునది ప్రశ్న. లగ్నము శారీరక శ్రమ (కృషి)ని సూచించును. ఏడవ యిల్లు యింటివద్ద చేయు ప్రయత్నములను సూచిం చును. పదవ యిల్లు స్నేహితుల నుండి కల్గు సహాయమును సూచించును. రెండవ యిల్లు ధనరీత్యా సహాయము, మూడవ యిల్లు సేవకుల వలన కలుగు సాయమును, ఆరవ యిల్లు శత్రువులయొక్క మనసు (ఆలోచన)లను సూచించును. పైన తెల్పిన యిండ్లయందు శుభులు వుండుటగానీ లేదా శుభులు ఆ యిండ్లను చూచుటగానీ జరిగినచో ఆయా యిండ్లు సూచించు కారకత్వముల వలన శుభఫలితములు కల్గును. ఆయా భావములకు పాపుల సంబంధము కల్గినచో వ్యతిరేక ఫలితములు కల్గును. రెండవ యింటి అధిపతి కుజుడు అగుచుండగా అట్టి కుజుడు నీచ యందున్నచో ఇతరుల యొక్క భార్యల నిమిత్తము డబ్బు ఖర్చుపెట్టబడును.

**వివరణ :** పూర్వకాలంలో రాజ్యం పొందటం అంటే అనేక రీతులుగా సహాయము, వ్యతిరిక్తత పొందటం, అనగా తమ స్వయంగా చేసుకొను ఏర్పాట్లు, రాజ్యమును పొందుట కొరకు కల్గు లాభనష్టములు, స్నేహితుల సహాయము, ఆర్థికముగా లబ్ధి, తనవద్ద ఉద్యోగముచేయువారి వలన కల్గు సహాయము, పృచ్ఛకుని కోరికను భంగపరచుటకై శత్రువు చేయు ప్రయత్న ములు మొదలగునవి. ఆయా భావములందు శుభులున్నచో (వీక్షణకల్గి ననూ) ఆయా భావముల శుభఫలములు కల్గుట, పాపుల సంబంధమైనచో ఆయా భావముల అశుభఫలములు కల్గును.

ముఖ్యమైన ఉద్యోగములను పొందుట, ఉద్యోగాభివృద్ధి మొదలగు విషయములకు సంబంధించు ప్రశ్నలకు సమాధానం యిచ్చుట కోసం కూడా పైన తెల్పిన సమ్మేళనములును ఉపయోగించుకొనవచ్చును. అప్పుడు కృషి వివిధ పద్ధతులద్వారా చేయవలసి వుంటుంది. 116వ శ్లోకములో రెండవ పాదములో రెండవ అధిపతియైన కుజుడు నీచలో వున్నచో ఇతరుల భార్యలకై వెచ్చించు ధనమును గురించి చెప్పబడింది. బహుశా యిది పృచ్ఛకుడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తాను రాజ్యము సంపాదించుటకొరకు చేయు ప్రయత్నములలో సహాయము చేయుటకై ఇతరుల భార్యలకు లంచము యిచ్చుట కావచ్చును.

**జీవే ధర్మాయ రిపౌ గురు పూజాయై సితే విలాసాయ ।**
**వాణిజ్యాయ జ్ఞే పునరిందౌ ముథశిలని చాన్యథాఽన్యార్థమ్॥ 117**

శ్లోకం 117 : రెండవ యింటి అధిపతి గురుడగుచూ తొమ్మిదవ యింటిలో వున్నచో గురవులకు సహాయము చేయుటకు ధనము వినియో గింపబడును. రెండవ యింటి అధిపతి శుక్రుడు అగుచూ పదకొండవ యింటిలో వున్నచో కామ సంబంధ సుఖములకై ధనము వెచ్చింపబడును. రెండవ యింటి అధిపతి బుధుడు అగుచూ ఆరవ యింటినందున్నచో వ్యాపారము కొరకు ధనము ఖర్చు చేయబడును. చంద్రునకు ఇథషాల కల్గినచో ఔదార్యముతో కూడుకున్న ఖర్చు అగును.

**లగ్నపతౌ పతితస్థే విబలే రాజ్యత్యయస్తు కంబూలే ।**
**కౌ అపి గుణః స్యాత్ పాపాక్రాంతైర శుభం చ్యు తౌభవతి॥ 118**

శ్లోకం 118 : లగ్నాధిపతికి పాపుల సంబంధముకల్గి బలహీనముగా నున్నచో రాజ్యము విధ్వంసమగును. కంబూల యోగముకల్గి, యోగమును కలిగించుచున్న గ్రహమునకు పాపుల సంబంధము కల్గినచో పృచ్ఛకుడు అధికారము నుండి పడిపోవును. (పతనమగును)

MOHANPUBLICATIONS.COM

**నరపతి సచివ స్నేహప్రశ్నే కంబూల లగ్న సప్తమయోః।**
**ముథశిల యోః శుభదృష్ట్యా శుభతే రాజ్యేమిథః స్నేహః॥ 119**

శ్లోకం 119 : లగ్నమునకు, ఏడవ యింటికి కంబూల యోగము కల్గి రెండు యిండ్లలో శుభులు ఇథషాల కల్గియున్నచో రాజునకు, మంత్రికి మధ్య సఖ్యత (స్నేహము) నెలకొని వుండును.

**వివరణ :** ఈ శ్లోకము ప్రకారము లగ్నము ప్రభువును, రాజు, ప్రెసిడెంటు లేక రాష్ట్రాధిపతి, సూచించును. ఏడవ యిల్లు మంత్రిని సూచిం చును. రాజుగార్కి, మంత్రికి మధ్య పరస్పర అవగాహన, సఖ్యత వుంటుందా అనే ప్రశ్న వేయబడితే సమాధానము లగ్నము, ఏడవ యిల్లునకు కంబూల యోగము కల్గి, ఈ యిండ్లలో శుభులు ముథషిల కల్గియున్నచో వారిద్దరకూ సఖ్యత కల్గి వుండునని చెప్పవలెను. నా ఉద్దేశ్యంలో పైన తెల్పిన కంబూల ముథషిల యోగములు ఇండ్లకు కాకుండా ఆ యిండ్ల అధిపతులకు కలుగ వలెను. లగ్నములో ఎప్పుడైనా ఒకగ్రహము ముథషిల కల్గివుంటే అప్పుడు ఏడవ యింటితో కూడా తప్పకుండా అదే గ్రహము ముథషిలను కలిగి వుండవలసి వుంటుంది.

| | | | |
|---|---|---|---|
| | కుజ 22 | | |
| చంద్ర 21 | | | |
| | | | |
| | | లగ్నం శుక్ర18 | |

ఉదాహరణకు ప్రక్కచక్రమును తీసు కొందాం. లగ్నం(రాజు) తుల అగుచుండగా లగ్నాధిపతి యగు శుక్రుడు తులలో 18 భాగ లలో కలడు. ఏడవయింటి అధిపతి (మంత్రి) అగు కుజుడు ఏడవ యిల్లు అగుమేషము నందు 22 భాగలలో కలడు. చంద్రుడు కుంభరాశిలో 21 భాగలలో గలడు. లగ్నాధిపతి, ఏడవ యింటి అధిపతుల మధ్య ఇథషాల గలదు. చంద్రుడు యిద్దరు అధిపతులతో ఇథషాల కల్గియుండుటచే



కంబూల యోగము కల్గినది. కాబట్టి సమాధానము "రాజు, మంత్రుల నడుమ సఖ్యత ఉండును" అగును.

**రాజ్యం చరం వా లగ్న పగ గనే శయోః సహయోః।**
**యద్యేకో మందః స్యాత్కేంద్రే తత్ స్థిత మతో న్యధావాచ్యమ్ ॥ 120**
**యదివాస వామ మార్గే భూమ్ వా ప్రచ్యుతి ర్భవేత్ పూర్వమ్ ।**
**కంబూలే సతి లభతే శీఘ్రం త్వథ ముసరిఫేన పునః॥ 121**

శ్లోకం 120-121 : "రాజ్యమును శాశ్వతముగా రాజు కలిగి వుండునా?" అను ప్రశ్నకు సమాధానము. లగ్నాధిపతి, పదవ యింటి అధిపతులలో మంద గ్రహము కేంద్రము నందున్నచో శాశ్వతముగ పాలించును. లేకపోయినచో అధికారము తాత్కా లికమగును.

మందగ్రహము వక్రించి నాల్గవ యింటినందుండగా, కంబూల యోగము కల్గినచో రాజు అధీనము నుండి రాజ్యము కొంత కాలము స్వాధీనత తప్పిపోగా తిరిగి త్వరగా రాజు దానిని పొందును. మూసరిఫ యోగము కల్గినచో రాజ్యము తిరిగి పొందుట అసంభవము అగును.

**వివరణ :** రాజు శాశ్వతముగా రాజ్యాధిపత్యముకల్గి వుండవలెనన్న 120వ శ్లోకము ప్రకారము లగ్నాధిపతులలో మందగ్రహము కేంద్రము నందుండవలెను. ఈ శ్లోకములో చెప్పిన మందగ్రహము వక్రించి నాలుగవ యింటి నందుండగా కంబూల యోగము కల్గినచో 121 శ్లోకము ప్రకారము రాజుచేతినుండి రాజ్యము స్వల్పకాలము తప్పిపోయి (అన్యాధీనమై) తిరిగి త్వరలోనే రాజు రాజ్యమును పొందును. అక్కడ మూసరిఫ యోగము కల్గి వుంటే రాజు రాజ్యమును శాశ్వతముగా కోల్పోవును.

## పదకొండవ యింటి ప్రశ్నలు

**నృపతే గౌరవ లాభాశాది మమ స్యాన్న వేతిచ ప్రశ్నే ।**
**ఆయేశ లగ్నపత్యోః స్నేహ దృశా ముథశిలే దృతం భవతి॥ 122**

శ్లోకం 122 : "నన్నురాజుసన్మానించునా?" అను ప్రశ్నకు సమా ధానము. లగ్నాధి పతి, పదకొండవ ఇంటి అధిపతి ఇరువురూ స్నేహపరమైన ముథషిలను కల్గియున్నచో పృచ్ఛకుడు సన్మానింపబడును.

**రిపు దృష్ట్యా బహుదివసైః కేంద్రే చాయేశ చంద్ర కంబూలే ।**
**వాచ్యా పూర్ణోవాశా చరస్థిర ద్విస్వభావగే స్వనామ ఫలమ్ ॥ 123**

శ్లోకం 123 : దృష్టి స్నేహపరమైనది కానిచో సన్మానము ఆలస్య మగును. పదకొం డవ యింటి అధిపతి చంద్రునితో కేంద్రమునందు కంబూల యోగమును కల్గియున్నచో సన్మానము త్వరగా జరుగును. రాశి యొక్క ప్రవృత్తిననుసరించి ఫలితము వుండును. చరస్థిర ద్విస్వభావములలో దేనికి కంబూల యోగము చెందునన్న దానిపై ఫలితము ఆధారపడి వుండును.

**వివరణ :** 122,123 శ్లోకముల యందు నిజానికి రాజసన్మానం గురించి చెప్పబడినా "ఆశించిన గమ్యం అందుకుంటావా?" ఇతరుల స్నేహం పొందటం మొదలగు ప్రశ్నలకు జోస్యము చెప్పటానికి కూడా ఈ శ్లోకములను ఉపయోగించవచ్చును.

రెండు గ్రహములు పరస్పరము యతి, 120 భాగల దూరము, 180 భాగల దూరము, 60 భాగల దూరము, 90 భాగల దూరంలోనున్నప్పుడు ఇథషాల, ముథషిల


మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



యోగములు కలుగును. (నాల్గవ అధ్యాయములో యోగములు వివరణ ఈయబడింది) 180 భాగలు, 90 భాగలు, యుతి (సున్నాభాగలు) దూరములో వ్యతిరేక దృష్టులుగాను 120 భాగల (60 భాగలుకూడా) దృష్టి అనుకూల దృష్టిగానూ పరిగనింపబడును. మంద గ్రహము వెనుకభాగములో శీఘ్రగ్రహము వుండుట అను దానిని సంబంధము కల్గించు దృష్టి (ఎప్లైయింగ్ ఎస్‌పెక్ట్) అందురు. అటువంటి దృష్టి కల్గినపుడు ప్రవృత్తిననుసరించి ఫలితము భవిష్యత్తు అనుకూలముగా వుండునో, వుండదో తెలియును. 122వ శ్లోకము ప్రకారము పృచ్ఛకుడు రాజుచే సన్మానము పొందవలెనన్నచో పదకొండవ యింటి అధిపతి, లగ్నాధి పతి పరస్పరము కోణగత దృష్టి (120 భాగల దూరము) కల్గియుండవలెను. దృష్టి అనుకూలమైనది కానిచో సన్మానము జాప్యమగును.

పదకొండవ యింటి అధిపతి కేంద్రములో గల చంద్రునితో కంబూల యోగము కల్గియున్నచో సన్మానము జరుగును లేదా ఆశించిన ధ్యేయము నెరవేరును. లేదా ఆశించిన స్నేహము పొందగల్గును. లేదా కోరిన వస్తువు దొరుకును. అట్టిది చరరాశి అయితే జరిగిన సన్మానము పొందిన స్నేహము తాత్కాలికమగును. అట్టిది స్థిరరాశి అయినచో ఫలితము సంతోషకరమైనది స్థిరమైనదిఅగును. ద్విస్వభావరాశి అయినచో సన్మానము యొక్క సమయము గానీ ప్రవృత్తిగానీ సందిగ్ధమైనది అగును.




ఇచ్చిన ఉదాహరణలో లగ్నాధిపతి యైన శని వృషభరాశిలో 14 భాగలయందు గలడు. పదకొండవ యింటి అధిపతియగు కుజుడు కన్యారాశిలో 12 భాగలలో కలడు. వీరిద్దరి నడుమ అనుకూలమైన ముథషిల వర్తిల్లినది. కానీ చంద్రుడు పదకొండవ యింటి అధిపతి యగు కుజునితో ఇథశాల కల్గి యున్నాడు. చంద్రుడు చరరాశినందు గలడు. అందు వలన పొందిన సన్మానము స్థిరమైనది కానేరదు.

కొంతమంది వ్యాఖ్యాతల ఉద్దేశ్యము ప్రకారము చంద్రునికి కాకుండా పదకొండవ ఇంటి అధిపతికే చర, స్థిర, ద్విస్వభావ రాశులు వర్తిల్లుతాయి.

దీని ప్రకారం పదకొండవ యింటి అధిపతియగు కుజుడు పై ఉదాహరణలో ద్విస్వభావ రాశియగు కన్యారాశి యందుగలడు. ఫలితము సందిగ్ధతను సూచించును. రెండవ పర్యాయము చెప్పిన వివరణ హెచ్చుగా నకారణమైనదని మా అభిప్రాయము.


పైన తెల్పిన సమ్మేళనములను మేము ఈవిధంగా విభజించాలని ఆశిస్తున్నాము.

1. చంద్రునికి, పదకొండవ యింటి అధిపతికి మధ్య కంబూల యోగము వుండవలెను.
2. నాల్గవ యింటి అధిపతి కేంద్రములో నుండవలెను.
3. రాశియొక్క ప్రవృత్తి (చర / స్థిర / ద్విస్వభావ) పరిశీలించవలెను.

ఈ క్రింది ఉదాహరణపైన తెల్పిన మూడు అంశములను స్పష్ట పరచును.

1. పదకొండవ ఇంటి అధిపతి అయిన గురునితో చంద్రునికి కంబూల యోగము కలదు.






2. రవి కేంద్రములో గలడు.
3. గురుడు స్థిర రాశిలో గలడు. కావున ఈ రాశియొక్క లక్షణముల ననుసరించి ఫలితములు వుండును.

లగ్నాధిపతికి, కారకునికి మధ్య ఇథషాల కల్గు చుండగా ఈ ఇద్దరిలో ఒకనితో చంద్రునికి ఇథషాల కల్గినప్పుడు మాత్రమే కంబూల యోగము కల్గుట గమనించవచ్చును.

**మందే క్రూరప హతే భూత్వాఽఽ శాఽఽశు ప్రణాశ ముపయాతి ।**
**క్రూరాయుక్తే చ శుభయజ్యధి కారవశేన లబ్ధ్వాశా॥ 124**

శ్లోకం 124 : మంద గ్రహమునకు పాపుల సంబంధము కల్గితే పృచ్ఛకుని ఆశ త్వరగా నెరవేరును కాని నిజానికి అతను నిరాశ చెందును. అటువంటి గ్రహము (మందగ్రహము) నకు పాపుల సంబంధము కలుగ నిచో గౌరవమును పొందుట అను ఆశ రూఢి చేయబడుతుంది.

**వివరణ :** లగ్నాధిపతి, కారకుడు అను రెండు గ్రహములలో తక్కువ వేగము కల్గిన గ్రహమును 124 శ్లోకమునందలి సమ్మేళనమును వర్తింప జేయుటకు పరిగణించవలెను.

**మిత్రేణ సహ ప్రీతిర్భవితా లగ్నేశ్వరాయ పత్యోశ్చ ।**
**ప్రియ దృష్ట్యా ముథశిలతః ప్రీతార్వా న్యోఽన్య గృహయానాత్ ॥125**

శ్లోకం 125 : లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతులు పరస్ప రము స్నేహపరమగు ముథషిలను కలిగివుంటే పృచ్ఛకునకు అతనికి మధ్య నిజమైన స్నేహము వుండును.

**కేంద్రే స్థితయో రసయోర్మైత్రీ కిల పూర్వ జాతైవ ।**
**ఫణ ఫరగతౌ పురస్తాదాపో క్లిమతో మహాప్రీతిః॥ 126**

శ్లోకం 126 : లగ్నాధిపతి, పదకొండవ ఇంటి అధిపతి పరస్పరము కేంద్రములలో వుంటే స్నేహము కల్గుతుంది. పణపరములలో వుంటే అన్యో న్యత కలుగుతుంది. ఆపోక్లీమములలోవుంటే గాఢస్నేహం ఏర్పడుతుంది.

**వివరణ :** లగ్నము ప్రశ్నయువానిని, పదకొండవ యింటి అధిపతి స్నేహితులను సూచించును. "ప్రశ్నకు సంబంధించు ఫలానా వ్యక్తి నాతో స్నేహంగా వుంటాడా?" అనే పృచ్ఛకుని ప్రశ్నకు సమాధానం లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతి అనుకూలమైన ముథషిలను కలిగివుంటే, అనగా ఒకరి నుంచి ఒకరు 3/5/8/11 లలో వుంటే అట్టి వ్యక్తి ప్రశ్నవేయు వానితో సన్నిహిత మైత్రికలిగి వుంటాడనీ, పృచ్ఛకుని యింటికి వస్తూ వుంటాడని చెప్పవలెను. ఉదాహరణకి ఈ యిద్దరు అధిపతులలో ఒకరు (చంద్రుడు) కర్కాటకము పది భాగలయందుండగా, రెండవ గ్రహము (శుక్రుడు) వృషభం 15 భాగలలో వున్నప్పుడు స్నేహపరమైన ముథషిల కల్గి వారిద్దరూ ఒకరి యింటికి ఒకరు వస్తూ పోతూ బాగా స్నేహంగా వుండటం జరుగుతుంది. అట్టి అధిపతులు పరస్పరం కేంద్రాలలో వున్నా ఇలాంటి ఫలితాలే కలుగుతాయి. ఆపోక్లీమములలో వుంటే ఇంకా గాఢమైన స్నేహం వుంటుంది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఈ పుస్తకం సులభంగా అర్థం అవటం కోసం పాఠకులు నేను వ్రాసిన "వార్షఫల్" పుస్తకంలో వివరించబడిన ఇథషాల యోగములు అను అధ్యాయము జాగ్రత్తగా చదవటం మంచిది.

**గుప్తం కార్యమిదం మే సిద్ధ్యతి లగ్నేశ్వరేఽథ చంద్రమసి ।**
**శుభముథశిల గే కేంద్రే తన్నికటే వ్యాఽథ సిద్ధిః స్యాత్ ॥ 127**

శ్లోకం 127 : లగ్నాధిపతి, చంద్రుడు అనుకూలమైన ముథషిల కేంద్రమునందుగానీ లేక పణఫరము నందుగానీ కలిగివుంటే ప్రశ్న వేసిన వాని ఉద్దేశ్యం నెరవేరుతుంది.

**వివరణ :** ప్రశ్న వేసేవాని మనస్సులో రహస్యమైన ఉద్దేశ్యంగానీ, ఒక పథకంగానీ వుండి ప్రశ్న "నా పథకంలో నేను విజయం పొందుతానా లేదా అనివేస్తే సమాధానం 127 శ్లోకం అనుసరించి చెప్పవలసి వుంది. ముథషిల, ఆపోక్లీమము (3,9,12 యిండ్లు) నకు సంబంధించితే ఆ ఆలోచన గానీ పథకంగానీ ఫలవంతం అవదు.

మేం యిదివరకు చెప్పినట్లే 122 నుండి 127 శ్లోకములలో వున్న సమ్మేళనములను వస్తువులను తిరిగి పొందుట; ఆశించిన గుర్తింపు లేక గౌరవమునుగానీ స్నేహమునుగానీ పొందుట వంటి వాటికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానము చెప్పుటకు ఉపయోగించ వచ్చును.

మా అనుభవములో లగ్నాధిపతి పదకొండవ యింటిలో వుండటం, లేదా పదకొండవ యింటి అధిపతి లగ్నంలో వుండటం, పదకొండవ యింటి అధిపతి చంద్రులకు అనుకూలమైన పరస్పర దృష్టులు కల్గటం, పదకొండవ యింటి అధిపతి ఒక కేంద్రములో వుండటం లేదా పణపర ములో కంబూలయోగము కల్గివుండటం వంటివి అన్నీ జయం సూచిస్తాయి. పైన చెప్పిన విధంగా పదకొండవ యింటి అధిపతి చరరాశిలో అనుకూల మైన స్థితి చెందివుంటే ఆశించడం, ఆశాభంగం చెందటం జరుగుతుంది. స్థిరరాశిలో అయితే పూర్తిగా విజయం కలుగుతుంది. ద్విస్వభావ రాశి అయితే అంత ఎక్కువగా (మంచి) ఆశించరాదు.

లగ్నాధిపతి, పదకొండవ యింటి అధిపతి పరస్పరం అనుకూల దృష్టులు కలిగివుంటే పృచ్ఛకుడు మంచిగాఢ స్నేహం కలిగి వుంటాడు. పన్నెండవ యింటి అధిపతి 11వ యింటిలో వుండటం జరిగినా లేక పదకొండవ యింటి అధిపతితో అనుకూలము కాని దృష్టి కలిగివుంటే స్నేహితుని రూపంలో ఒక రహస్య శత్రువుని సూచిస్తుంది.

## పన్నెండవ యిల్లు (భావం) ప్రశ్నలు

**రిపు విగ్రహ పృచ్ఛాయాం బలవతి షష్టే రిపుః సబలః।**
**ద్వాదశ పే శుభదృష్టే బలవతి వాచ్యం బలం ప్రష్టుః॥ 128**

శ్లోకం128 : విరోధులతో గొడవలు వచ్చే సందర్భాలలో ఆరవ యింటి అధిపతి బలంగా వుంటే శత్రువు బలమైనవాడిగా భావించాలి. పన్నెండవ యింటి అధిపతి బలవంతుడైతే పృచ్ఛకుడు బలమైనవాడుగా భావించాలి.

**రిపు విగ్రహ పృచ్ఛాయాం నామోచ్చారే రిపోర్బలి న్యస్తే ।**
**గుప్తే చ ద్వాదశపే బలవతి వాచ్యం బలం ప్రష్టు ॥ 129**

శ్లోకం 129 : శత్రువుతో యుద్ధమునకు సంబంధించిన ప్రశ్న అయితే ఏడవ యింటి అధిపతి బలముగా వుంటే శత్రువు శక్తిమంతుడని చెప్పాలి. పన్నెండవ యింటి అధిపతి బలముగా వుంటే ప్రశ్న ఎవరి గురించి వేయబడిందో ఆ వ్యక్తి బలవంతుడని భావించాలి.



**వివరణ :** ప్రశ్న శాస్త్రంలో ఆరవ యిల్లుని రహస్య శత్రువులుగా భావించాలి. ఏడవ యిల్లుని బాహ్యముగా కన్పించే శత్రువులుగా భావించాలి. ఎన్నికలలో ప్రత్యర్థులు; పురజనుల సంబంధ వ్యాజ్యములలో వాది లేక ప్రతివాదిగానూ, నేర సంబంధ వ్యాజ్యము లలో ఫిర్యాది మొదలైనవి. లగ్నం ఎప్పుడూ పృచ్ఛకుడిని సూచిస్తుంది. ఏడవ యింటి అధిపతికి పాపుల సంబంధం కలిగితే అది ప్రత్యర్థిపై చెడు ప్రభావం సూచిస్తుంది. ఆరవయింటి అధిపతికి పాపుల సంబంధం కలిగితే రహస్య శత్రువు (ముఖ్యంగా బంధువులు) బాధపడడం జరుగుతుంది. లగ్నాధిపతి మంచి స్థానంలో బలంగా వుంటే ప్రశ్న వేసినవాడు (పృచ్ఛకుడు) విజయం పొందటం జరుగుతుంది.

**శుభయుత దృష్టే సద్వయ మశుభే క్షణయోగతో వ్యయమనర్థాత్।**
**ఏవం భావే స్వఖిలే ఘూహ్యా సద సత్ఫలం సుధియా॥ 130**

శ్లోకం 130 : పన్నెండవ యిల్లు శుభులతో కూడుకొని (శుభులచే) వీక్షింపబడితే ప్రశ్నవేయు వ్యక్తి తగు విషయములకై ధనము ఖర్చుచేయును. లేనిచో దుర్వ్యయము జరుగును. ఈ విధంగా ప్రతిభావం పరిశీలించాలి.

**వివరణ :** చివరి మదింపుగా ఏభావం ఆ భావాధిపతి బలంగా వుండి, శుభులతో కలిసిగానీ, చూడబడిగానీ వుండునో ఆ భావంయొక్క శుభ ఫలితాలు అభివృద్ధి చెందుతాయి. భాషం, ఆ భావాధిపతులకు పాపుల సంబంధం కల్గితే ఆ భావం సూచించు ఫలితాలు బాధింపబడతాయి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.